
www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పెద్దపల్లి
బుధవారం ▪ 30-8-2017



20

రైతుల అరెస్టుపై రచ్చ

- కాంగ్రెస్, టీఆర్ఎస్ ఎమ్మెల్యేల మధ్య వాగ్వాదం
- రైతు సమన్వయ కమిటీలో రాజకీయ జోక్యంపై చర్చ
- వాడివేడిగా జడ్పీ సర్వసభ్య సమావేశం

- కరీంనగర్ టౌన్



మధ్య పేజీల్లో

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఈటల

గడువు పొడిగించరూ..

- ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ దరఖాస్తులకు నేడే చివరి తేదీ
- ఈనెల మొదటివారంలో దరఖాస్తు చేసుకోవాలని ప్రకటన
- 16వ తేదీ వరకు ఓపెన్‌కాని వెబ్‌సైట్
- 30 శాతం కూడా దరఖాస్తు చేసుకోని విద్యార్థులు



ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌నకు ఈనెల 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం గడువు విధించింది. 16వ తేదీ వరకు కూడా ఈ-పాస్ వెబ్‌సైట్ ఓపెన్ కాలేదు. ఇప్పటి వరకు 30 శాతం మంది కూడా దరఖాస్తు చేసుకోక పోవడంతో గడువు పెంచాలని విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. గడువు పెంచే విషయమై మంగళవారం నాటికి కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వక పోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

◆ ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి

6

క్రీడలతో మానసిక ఉల్లాసం

- జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి

◆ కలెక్టరేట్

20



మాట్లాడుతున్న కలెక్టర్

ముంచుకొస్తున్న ముప్పు...

- ఎల్లంపల్లి ప్రాజెక్టుకు చేరుకుంటున్న వరద
- కుక్కలగూడూరుకు తాకిన బ్యాక్ వాటర్
- నిలిచిపోయిన రాకపోకలు
- భయాందోళనలో గ్రామస్థులు...

- పాలకుర్తి

3లో



శ్రీపాద ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌తో మునిగిన కుక్కలగూడూరు బుగ్గ ఒర్రె వంతెన

ఎట్టకేలకు కుదిరిన ఒప్పందం

- భూనిర్వాసితులతో చీఫ్‌విప్ కొప్పుల చర్చ
- మంత్రి హరీశ్‌రావు దృష్టికి పరిహారం సమస్య
- సానుకూలంగా స్పందించిన మంత్రి
- ఎకరాకు రూ.11లక్షలు చెల్లింపునకు ఆదేశాలు జారీ

- ధర్మారం

6



భూనిర్వాసితులతో మాట్లాడుతున్న కొప్పుల ఈశ్వర్

అలరించిన జానపద కళోత్సవం

- పెద్దపల్లి కల్చరల్

20



దీపాలతో ప్రదర్శన ఇస్తున్న ఒగ్గు మల్లయ్య బృందం

ఎస్‌జీఎఫ్ జాతీయ

క్రీడల నిర్వహణకు కృషి

● జిల్లా జట్లకు క్రీడా కిట్లు

● 'ఆంధ్రజ్యోతి'తోఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి నర్సయ్య



ఇంటర్వ్యూ

కరీంనగర్ స్పోర్ట్స్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ క్రీడలను జిల్లాకు కేటాయిస్తే పోటీలను ఘనంగా నిర్వహిం చేందుకు సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి నర్సయ్య అన్నారు. ఆయన ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలను తెలిపారు.

ఆంధ్రజ్యోతి: నూతన కార్యదర్శిగా మీ అనుభవం?

నర్సయ్య: జిల్లాల పునర్విభజన తర్వాత మొదటిసారి కరీంనగర్ జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శిగా నియామకం చాలా సంతోషాన్నిస్తోంది. జిల్లాను క్రీడారంగంలో ముందంజలో నిలిపేందుకు కృషి చేస్తాను.

ఆంధ్రజ్యోతి: జిల్లా, జోనల్ స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడల వివరాలు తెలపండి..?

నర్సయ్య: ఇప్పటికే మండల స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నాము. త్వరలో జిల్లాస్థాయి పోటీల షెడ్యూల్‌ను విడుదలచేసి క్రీడలను నిర్వహించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం. తర్వాత మిగతా జిల్లాల ఎస్‌జీఎఫ్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి జోనల్‌స్థాయి పోటీలను నిర్వహిస్తాం.

ఆంధ్రజ్యోతి: జిల్లాకు ఏవైనా రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలు అలాట్ అయ్యాయా?

నర్సయ్య: జిల్లాకు రెజ్లింగ్ రాష్ట్ర స్థాయి పోటీలు అలాట్ అయ్యాయి. ఈ పోటీలను ఘనంగా నిర్వహించనున్నాం. ఎస్‌జీ ఎఫ్‌ఐ జాతీయ పోటీలను అలాట్ చేస్తే తప్పకుండా నిర్వహిస్తాం.

ఆంధ్రజ్యోతి: రాష్ట్ర పోటీలకు వెళ్లే జిల్లా జట్ల పరిస్థితి ఏమిటి?

నర్సయ్య: రాష్ట్ర పోటీలకు జిల్లా స్థాయి పోటీల్లో నిర్వహించనున్నాం. రాష్ట్ర పోటీల్లో జిల్లాకు మంచి ఫలితాలు వస్తాయని ఆశిస్తున్నాం. మంచి నైపుణ్యం ఉన్న క్రీడాకారులను ఎంపిక చేస్తాం. జిల్లా జట్లకు క్రీడా దుస్తులను, కిట్లను అందించనున్నాం.

ఆంధ్రజ్యోతి: ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శిగా మీ కార్యాచరణ ఏమిటి?

నర్సయ్య: ఎస్‌జీఎఫ్ కార్యదర్శిగా మొదట జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలను సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నాను. భవిష్యత్‌లో అందరి సహకారంతో జాతీయ స్థాయి పోటీలను నిర్వహించాలనుకుంటున్నాను. ఎస్‌జీఎఫ్ క్రీడలకు శాశ్వతంగా ఒక కార్యాలయం, ఒక క్లర్క్‌తో ఉంచేందుకు అధికారులతో చర్చిస్తున్నాం.

ఖేల్

యోగాపై పట్టు...

విజయానికి మెట్టు

● రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో జిల్లా క్రీడాకారుల ప్రతిభ



కరీంనగర్ స్పోర్ట్స్: వివిధ క్రీడాంశాల సాధనలో యోగా ఒక భాగమైతే.. క్రీడాకారుల విజయానికి తిరుగే ఉండదు. క్రీడాకారులకు శారీరక ధృడత్వంతోపాటు మానసిక నిశ్చలతను, ధృడ సంకల్పాన్ని, ఏకాగ్రతను, పట్టుదల, శ్రమించేతత్వం, క్రీడా నైపుణ్యతలను యోగా శిక్షణ మెరుగుపర్చి విజయానికి ఒక మెట్టులాగా పనిచేస్తుంది. ఒలంపిక్స్‌లో అపజయాన్ని చవిచూసిన అనేక మంది యోగా మార్గాన్ని అవలంభించి విజయం సాధించటం మనం చూస్తున్నదే... కొన్ని సంవత్సరాల నుంచి ప్రాంతీయ క్రీడా పాఠశాల కరీంనగర్‌లో వివిధ క్రీడలను నేర్చుకొంటున్న వారికి వారివారి క్రీడాంశాలతో పాటు యోగా శిక్షణ తప్పనిసరి, రెజ్లింగ్, బాస్కెట్‌బాల్, స్విమ్మింగ్, అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్స్, జూడో, వాటర్ స్పోర్ట్స్, విద్యార్థులు వారి క్రీడలతోపాటు యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం చేయడం వల్ల మెరుగైన ఫలితాలు పొందుతున్నారు. ప్రత్యేకంగా యోగాలో ఇప్పటివరకు ప్రాంతీయ క్రీడా పాఠశాల విద్యార్థులు రాష్ట్ర, జాతీయస్థాయిల్లో పాల్గొని పతకాలు సాధించారు. యోగాలో 18 గోల్డ్, 11 సిల్వర్, 9 బ్రాంజ్, సాధించి తమకు, తిరుగులేదని నిరూపిస్తున్నారు.



జాతీయ స్థాయిలో పతకం సాధిస్తా...

● వి అమిత



నేను గత రెండు సంవత్సరాల నుంచి యోగా చేస్తున్నాను. గత సంవత్సరం ఆదిలాబాద్ జిల్లా బాసరలో జరిగిన రాష్ట్రస్థాయి యోగా అసోసియేషన్ పోటీల్లో పాల్గొన్నాను. ఈ సారి జాతీయ స్థాయిలో యోగా పోటీల్లో పతకాలు సాధించుటకు నిరంతరం సాధన చేస్తున్నాను. యోగాతో పాటు ఇతర క్రీడల్లోను పాల్గొంటున్నాను.

యోగావల్ల జ్ఞాపకశక్తి మెరుగవుతుంది..

● ఆర్ సాయి అనిత



యోగాసనం వల్ల రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ పతకాలు సాధించడమే కాకుండా తమకు జ్ఞాపశక్తి పెరుగుతంది. తద్వారా చదివినవి గుర్తుంటున్నది. రోజంతా చురుకుగా ఉంటున్నాను. అటు చదువు క్రమశిక్షణ, పతకాలు సాధించేందుకు యోగా మాకు ఎంతో ఉపయోగపడుతుంది.

జాతీయస్థాయిలో గోల్డ్ మెడలే నా లక్ష్యం...

● వసంత



గత సంవత్సరం ఢిల్లీలో జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ యోగా పోటీల్లో పాల్గొన్నాను. విశేష ప్రతిభ కనబరిచాను. కానీ మెడల్ సాధించలేకపోయాను. ఈసారి ఎక్కువ సాధనచేసి యోగా పోటీల్లో జాతీయస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించాలని ప్రతిరోజు క్రమం తప్పక సాధన చేస్తున్నాను. జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించాలన్నదే నా లక్ష్యం.

క్రీడా పాఠశాలకు మంచి పేరు తేవాలన్నదే లక్ష్యం...

● జి గౌతమి



యోగా చేయడం వల్ల రాష్ట్ర, జాతీయ స్థాయి యోగా పోటీల్లో పతకాలు సాధించాను. అలాగే యోగాతో చిన్న చిన్న వ్యాధులు అస్తమా, దగ్గు, జలుబు, నరాల బలహీనత వంటివి, శ్వాస సంబంధిత, చిన్న పిల్లలకు వచ్చే వ్యాధులు కూడా నయమవుతున్నాయి. యోగాలో అనేక పతకాలు సాధించి క్రీడా పాఠశాలకు మంచి పేరు తేవాలన్నదే నా లక్షయం. అందుకే నిత్య శిక్షణలో పాల్గొంటున్నాను.

క్రీడాకారులకు యోగా ఒక వరంలాంటిది...

● వి కిష్టయ్య, యోగా కోచ్, తెలంగాణ క్రీడా పాఠశాల కరీంనగర్



యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం కాదు కేవలం మనస్సుకు సంబంధించిన వ్యాయామం కాదు, మనస్సు శరీరం రెండూ కలిసి కట్టుగా సమైక్యంగా పని చేసి క్రీడాకారుడు విజయం కైవసం చేసుకోడానికి ఉపయోగపడుతుంది. దేహానికి సంబంధించిన వ్యాయామ పద్ధతులు ఎన్ని ఉన్నా మనస్సును నియమించే పద్ధతి లేకేంటే గందరగోళ పరిస్థితులు ఏర్పడతాయి. యోగా సాధన వల్ల క్రీడాకారులకు ఉద్రేకమును, కోపాన్ని, భయాన్ని, క్షణికావేశాన్ని అదుపులో ఉంచుకోవడమే కాకుండా పరిస్థితులకు అనుకూలంగా మంచి ఉద్రేకాన్ని ప్రదర్శించగల శక్తి యోగాద్వారా వస్తుంది.

ఇల్లందకుంట ఆలయ సమాచారం

ఇల్లందకుంట: అపర భద్రాదిగా పేరుగాంచిన శ్రీసీతా రామచంద్రస్వామి దేవాలయంలో భక్తులతో కిటకిటలాడుతుంది. భక్తుల సౌకర్యార్థం పాలకవర్గం వివిధ రకాలైన ఆర్జిత సేవలను అందుబాటులో ఉంచింది. వచ్చే శ్రావణ మాసాన్ని దృష్టిలో ఉంచుకొని భక్తులు పెద్దఎత్తున తరలి వస్తారని భావించిన పాలకవర్గం ఏర్పాట్లు చేస్తుంది.

ఉదయం 3:45 గంటలకు మంగళ వాయిద్యాలు

4:30 గంటలకు సుప్రభాతం

5 గంటలకు పూజ కార్యక్రమాలు

6 గంటల నుంచి 7గంటల వరకు ఆరాధన

7 గంటల నుంచి 11:50 గంటల వరకు స్వామివారి దర్శనం, తీర్థ ప్రసాద వితరణ, అర్చన, ఆర్జిత సేవలు జరుపబడును.

మధ్యాహ్నం 12 గంటలకు ద్వార బంధనం, రాజభోగం, ఆరగింపు

● 12గంటల నుంచి 6గంటల వరకు స్వామివారి సర్వదర్శనం



సాయంత్రం: 6 నుంచి 7:30 గంటల వరకు స్వామి వారి లఘు దర్శనం

రాత్రి 10 గంటలకు ద్వార బంధనం

పాఠశాలల్లో ఆరోగ్య వ్యాయామ విద్యను ప్రవేశపెట్టాలి

● కె సమ్మయ్య, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం సభ్యులు

కరీంనగర్ స్పోర్ట్స్: వ్యాయామ విద్యలో భాగమైన ఆరోగ్య వ్యాయామ విద్యను రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో ప్రవేశపెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి. పాఠశాల స్థాయిలో ఈ విద్య తప్పనిసరి. విద్యార్థులకు ఆరోగ్యంపై శ్రద్ధ, వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తప్పక తెలియజేయాలి. వ్యాయామ ఉపాధ్యాయుల ఒరియంటేషన్ కోర్సులో పీఈటీలకు ఈ విద్యపై శిక్షణ ఇచ్చారు. ఇప్పటి వరకు ఎలాంటి సిలబస్‌ను రూపొందించలేదు. సిలబస్‌తో ఈ విద్యపై పీఈటీలకు అవగాహన కల్పించి వారు విద్యార్థులకు బోధించేలా కృషి చేయాలి. నూతన ఉద్యోగుల పాలిట శాపంలా మారిన సీపీఎస్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేసి పురాతన పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టాలి. పాఠశాలస్థాయిలో విద్యార్థులకు అన్ని క్రీడాంశాల్లో శిక్షణనిచ్చేందుకు అవసరమైన క్రీడా సామగ్రిని ప్రభుత్వం పాఠశాలలకు అందించాలి. పాఠశాలలకు అవసరమైన క్రీడా నిధులను పాఠశాలలకు నేరుగా అందించాలి. దీంతో విద్యార్థులక వసరమైన పద్ధతిలో నిధులను ఖర్చు చేసే అవకాశం వ్యాయామ ఉపాధ్యాయులకు కలుగుతుంది.



ఉద్యోగి వాయిస్

మథర్ థెరిస్సాలో విద్యార్థులకు ఇంటర్వ్యూ స్కిల్స్‌పై అవగాహన

పెద్దపల్లి రూరల్ : మండలంలోని రంగంపల్లి మథర్‌థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఇంటర్వ్యూపై విద్యార్థులకు అవగాహన సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా టాస్క్ ట్రైయినర్ రామకృష్ణ పాల్గొని విద్యార్థులకు ఇంటర్వ్యూలో ఎదురయ్యే సమస్యలను వివరించారు. విద్యార్థులు ఇంటర్వ్యూలో ఎదుర్కొనే విధానం, రెజ్యూమ్ ప్రిపరేషన్, మెళకువలు తదితర అంశాలపై విద్యార్థులతో మాట్లాడించారు.ప్లేస్‌మెంట్ అధికారి వెంకటేశ్వర్లు, ఏఓ నరేష్, వివిధ శాఖల విభాగాధిపతులు సదానందం, ఉపేందర్, రవీందర్, వాహేద్ పాల్గొన్నారు.

హోరాహోరీగా సాగుతున్న ఎస్జీఎఫ్ క్రీడలు

జగిత్యాల అర్బన్ : జగిత్యాలలో మంగళవారం అండర్-19 ఎస్‌జీఎఫ్ జూనియర్ కళాశాల కబడ్డీ ఎంపిక పోటీలు హోరాహోరీగా కొనసాగాయి. జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల నుంచి 450 మంది క్రీడాకారులు పాల్గొని ప్రతిభను కనబరిచారు. బాలుర విభా గంలో సెమిఫైనల్‌కు మేడిపల్లి రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, గొల్లపల్లి కళాశాలలు, మంథని జూనియర్ కళాశాల, పెద్దపల్లి ట్రినిటీ కళాశాలలు అర్హత పొందాయి.

ముంచుకొస్తున్న ముప్పు..

● ఎల్లంపల్లి ప్రాజెక్టుకు చేరుకొంటున్న వరద
● కుక్కలగూడూరుకు తాకిన బ్యాక్ వాటర్


కుక్కలగూడూరు చుట్టూ చేరిన ఎల్లంపల్లి ప్రాజెక్టు బ్యాక్‌వాటర్

పాలకుర్తి : పాలకుర్తి మండలం కుక్కలగూడూరు గ్రామాన్ని మళ్లీ ఎల్లంపల్లి ప్రాజెక్టు బ్యాక్ వాటర్ తాకింది. వర్షాలతో పాటు ఎగువ ప్రాంతాల నుంచి నీరు వదలడంతో ప్రాజెక్టు నిండుతున్నది. దీని మూలంగా ప్రాజెక్టులోని బ్యాక్ వాటర్ కుక్కలగూడూరు గ్రామానికి చేరింది. ఉదయం నీటి ప్రవాహం పెరిగి సాయంత్రానికి బ్యాక్ వాటర్ గ్రామ సరిహద్దులకు చేరింది. దీంతో ధర్మారం - పొట్యాలకు వెళ్లే రోడ్డు పూర్తిగా మునిగిపోయింది. రోడ్డుపై నీటి ప్రవాహం పెరగడంతో ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాలు ద్విచక్ర వాహనాలు పూర్తిగా నిలిచిపోయాయి. గత ఏడాది ఎల్లంపల్లి ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌తో దాదాపు 40రోజుల పాటు గ్రామ నీటి నిర్బంధంలో ఉండిపోయింది. పూర్తిగా గ్రామ అంచుల వరకు ప్రాజెక్టు నీరు వచ్చి చేరింది. గత ఏడాది పరిస్థితి మళ్లీ నేడు కనిపిస్తున్నది. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు నీటి ప్రవాహం పెరిగి ప్రాజెక్టు ఇప్పుడిప్పుడే నిండుతున్న దశలో బ్యాక్ వాటర్ మళ్లీ కుక్కలగూడూరు గ్రామానికి శాపంగా మారింది. దీంతో గ్రామస్థులు గత ఏడాది అనుభవించిన కష్టాలు మళ్లీ పొంచి ఉన్నాయనే భయాందోళనలో ఉన్నారు. ప్రాజెక్టు బ్యాక్ వాటర్ మూలంగా ఉపాధి కోల్పోవడమే కాకుండా గీత కార్మికులు కల్లుగీత పనులకు కూడా వెళ్లకుండా గత ఏడాది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మళ్లీ అదే పరిస్థితి గ్రామానికి దాపురించిందనే భయాందోళనలో గ్రామస్థులున్నారు. అంతేకాకుండా బ్యాక్ వాటర్ మూలంగా పాములు, విషకీటకాలు గ్రామంలోకి వచ్చే ప్రమాదం ఉందని, వ్యాధులు కూడా పొంచి ఉన్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎల్లంపల్లి ప్రాజెక్టు పునాది రాయి పడినప్పటి నుంచి గ్రామాన్నీ ముంపు గ్రామంగా ప్రకటించాలని గ్రామస్థులు చేస్తున్న విజ్ఞప్తులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఎల్లంపల్లి ప్రాజెక్టు కింద కేవలం 117 ఇళ్లు మాత్రమే ముంపునకు గురవుతాయని ప్రకటించింది. 117 ఇళ్లతో పాటు 350ఎకరాల భూమిని సేకరించింది. కానీ వాస్తవ పరిస్థితులు భిన్నంగా మారాయి. గ్రామ పొలిమేర వరకు ఎల్లంపల్లి బ్యాక్‌వాటర్ వచ్చి పంటపొలాలను ముంచెత్తింది. గ్రామంలో 700లకుపైగా ఇళ్లు ఉండగా ప్రాజెక్టు ప్రభావితం కింద కేవలం 117 ఇళ్లను తీసుకున్నది. అయితే వాస్తవ పరిస్థితికి వచ్చేసరికి గ్రామ చుట్టూ నీరు చేరింది.

దీనికి తోడు గ్రామం చుట్టూ వాగులు, ఒర్రెలు, గ్రామం పక్కనే బండలవాగు ప్రాజెక్టు ఉండడం, భారీ వర్షాలు కురిసిన సమయంలో బండలవాగు ప్రాజెక్టు నిండితే ఆ నీరు కూడా వాగులు, ఒర్రెలు గుండానే బయటకు వస్తాయి. దీంతో ఎల్లంపల్లి ప్రాజెక్టులోని నీరు వెళ్లలేక గ్రామం మొత్తాన్ని ముంచివేసే పరిస్థితి లేకపోలేదు. గ్రామాన్నీ పూర్తిస్థాయిలో ముంపు గ్రామంగా ప్రకటించి ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద పరిహారం చెల్లించాలని గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు అనేక సార్లు అధికారులకు విజ్ఞప్తులు చేశారు. అంతేకాక ఆందోళనలకు దిగిన సందర్భాలలో కలెక్టర్, ఆర్‌డీఓలు గ్రామాన్ని సందర్శించి ఏదో ఒక మాట చెప్పి చేతులు దులుపుకున్నారే కానీ గ్రామస్థుల విన్నపాన్ని పట్టించుకోలేదు. గ్రామాన్ని పూర్తి స్థాయిలో ముంపు గ్రామంగా ప్రకటించేందుకు అనేక సార్లు కమిటీలు వేసినా ఉపయోగం లేకుండా పోయింది.

గత ఏడాది ఇచ్చిన హామీలు..

ఎల్లంపల్లి బ్యాక్ వాటర్‌తో గత ఏడాది కుక్కలగూడూరు బుగ్గ ఒర్రె వంతెన మునిగిపోవడంతో ఆర్‌టీసీ చైర్మన్, ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ, జడ్పీటీసీ కందుల సంధ్యారాణి గ్రామంలో పరిశీలన జరిపారు. తాళ్లబ్రిడ్జి నుంచి ఎస్‌సీ కాలనీ వరకు బైపాస్‌రోడ్డు నిర్మాణం, తాగునీటి కోసం రెండు కొత్త బావుల నిర్మాణం, పూర్తిస్థాయిలో గ్రామాన్ని ఎత్తివేసేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని హామీ ఇచ్చారు. దీనికి తోడు అప్పటి జిల్లా కలెక్టర్, ఆర్‌డీఓ కూడా గ్రామాన్ని సందర్శించి గ్రామస్థులకు న్యాయం జరిగేలా ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తామని ప్రకటించారు. కానీ ఏడాదిగా ఈ హామీల్లో ఒకటి కూడా నెరవేరక పోవడంతో మళ్లీ గ్రామానికి బ్యాక్ వాటర్ భయం పట్టుకున్నది.

ముంపు గ్రామంగా ప్రకటించాలి

- బొంకూరి శంకరయ్య, సర్పంచ్, కుక్కలగూడూరు



కుక్కలగూడూరు గ్రామాన్ని ఇప్పటికైనా ముంపు గ్రామంగా ప్రకటించాలి. గత ఏడాది ఊరు చుట్టూ శ్రీపాద బ్యాక్ వాటర్ చేరుకుని చాలా ఇబ్బందులు పడ్డాం. ఈ ఏడాది కూడా ప్రాజెక్టు నిండుతుండడంతో గ్రామానికి నీరు చేరింది. ప్రభుత్వం ప్రజల ఇబ్బందులను గుర్తించి వెంటనే ముంపు గ్రామంగా ప్రకటించి గ్రామస్థులకు పునరావాసం కల్పించాలి.

నెల రోజులు నరకం చూశాం

- రేవెల్లి కాంతయ్య, కుక్కలగూడూరు



ఎల్లంపల్లి ప్రాజెక్టు రివర్స్ వాటర్‌తో గత ఏడాది గ్రామస్థులం నరకం చూశాం. గ్రామం చుట్టూ నీటితో కనీసం బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొన్నది. తాగునీరు లేవు, ఉపాధి లేక ఇబ్బందులు పడాల్సి వచ్చింది. గత ఏడాది క్రితం ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామీలు ఒక్కడి కూడా అమలు కాలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ముంపు గ్రామంగా ప్రకటించాలి.



విద్యార్థులు క్రీడలకు సమయం కేటాయించాలి

కలెక్టరేట్ : విద్యార్థులు ప్రతి రోజు క్రీడలపై కొంత సమయం కేటాయిస్తే మానసిక ఉల్లాసంతోపాటు శరీరం ఆరోగ్యంగా ఉంటుందని జిల్లా యువజన, క్రీడాధికారి రాజవీరు అన్నారు. మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక ఐటీఐ మైదానంలో వివిధ క్రీడలను నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన వారికి కలెక్టరేట్ సమావేశ మందిరంలో బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజు క్రీడలపై కొంత సమయం గడపాలని, ఆ సమయం వల్ల మిగిలిన రోజంతా ఉల్లాసంగా గడస్తుందన్నారు. మన ఏకాగ్రతశక్తి పెరుగుతుందన్నారు. దీనివల్ల మనం శారీరకంగా, మానసికంగా ఎదుగుతామని తెలిపారు. అనంతరం జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రాజన్న మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. వారికి నచ్చిన క్రీడల్లో తల్లితండ్రులు, పిల్లలను ప్రోత్సహించాలన్నారు. చాలా మంది కీర్తి ప్రతిష్టలు సాధించారన్నారు. జిల్లా కోపరేటివ్ అధికారి చంద్రప్రకాష్‌రెడ్డి, సహాయ పౌరసంబంధాల అధికారి శ్రీధర్, క్రీడాకారులు, పీఈటీలు పాల్గొన్నారు.

సాక్షర భారత్ కో ఆర్డినేటర్ల నిరసన

అంతర్గాం: ఉమ్మడి రామగుండం మండలంలో వయోజన విద్య సాక్షర భారత్ సెంటర్లలో పని చేస్తున్న మండల, గ్రామ స్థాయి కో ఆర్డినేటర్లు మంగళవారం మండల పరిషత్ కార్యాలయంముందు వారి డిమాండ్ల సాధన కోసం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కో ఆర్డినేటర్ మోసం కరుణ ఆధ్వర్యంలో డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీపీ ఆడెపు రాజేశం, ఎంపీడీఓ ఆకుల సంజీవరావుకు అందజేశారు.

సిల్వర్ జూబ్లీ వేడుకల పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న న్యాయవాదులు

లక్ష్మీనగర్: అఖిల భారత అధివక్త పరిషత్ సిల్వర్ జూబ్లీ వేడుకల పోస్టర్లను మంగళవారం గోదావరిఖని జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు ఆవరణలో న్యాయవాదులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయవాది బల్మూరి అమరేందర్‌రావు మాట్లాడుతూ సెప్టెంబర్ 10న తెలంగాణ న్యాయవాది పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ వేడుకలకు ఆర్‌ఎస్‌ఎస్ సర్‌సంగచాలక్ మోహన్ భగవత్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ వేడుకలకు తెలంగాణ న్యాయవాదులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. న్యాయవాదుల్లో దేశభక్తి, జాతీయభావం పెంపొందించేందుకు అఖిల భారత అధివక్త పరిషత్‌ను ప్రారంభించారని, అప్పటి నుంచి అధివక్త పరిషత్ న్యాయవాదులకు శిక్షణతో పాటు పలు కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు కొత్తకాపు సుధాకర్‌రెడ్డి, పూర్ణిమ, సంజయ్‌కుమార్, గోపాల్‌రెడ్డి, శంతన్‌కుమార్, కుడిది వెంకటేష్, మెండె మల్లేష్, శ్రీపతికుమార్, కుమార్, గడమల్ల శ్రీనివాస్, గూళ్ల రమేష్, గుజ్జేటి సత్యనారాయణ, ముప్కె రవి, భారతి పాల్గొన్నారు.

విశ్వకర్మ జనసేన జిల్లా అధ్యక్షుడిగా రాజమౌళి

కళ్యాణ్‌నగర్: తెలంగాణ విశ్వకర్మ జనసేన జిల్లా అధ్యక్షునిగా రామగుండం పట్టణానికి చెందిన బైరాగి రాజమౌళిని నియమించినట్టు వ్యవస్థాపక అధ్యక్షుడు తిప్పారపు ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వకర్మల అభివృద్ధికి, చైతన్యానికి పాటు పడాలని సూచించారు.

అనాథ పిల్లలకు దుప్పట్లు పంపిణీ



పిల్లలు దుప్పట్లు అందజేస్తున్న సీఐ వెంకటేశ్వర్లు

లక్ష్మీనగర్: సినీనటుడు అక్కినేని నాగార్జున జన్మదినం సందర్భంగా మంగళవారం గోదావరిఖని అమ్మపరివార్ ఆశ్రమంలో జరిగిన కార్యక్రమానికి వన్‌టౌన్ సీఐ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై కేక్‌కట్ చేసి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా నాగార్జున యువసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండేటి శంకర్ మొక్కలు నాటారు. అనంతరం తెలంగాణ యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్యామ్‌కుమార్, కార్పొరేషన్ ఉపాధ్యక్షుడు పంజా అశోక్ చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, రవీందర్‌రావు, శ్రీనివాస్, ఆసీఫ్, ప్రశాంత్, మొగిలి, మహేందర్ పాల్గొన్నారు.

'మాదాసు'ను పరామర్శించిన 'సోమారపు' 'కొప్పుల'

లక్ష్మీనగర్: ఇటీవలే పితృవియోగం చెందిన సీనియర్ జర్నలిస్టు మాదాసు రామమూర్తిని పలువురు ప్రజా ప్రతినిధులు సోమ, మంగళవారాల్లో పరామర్శించారు. ఆర్‌టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ, ప్రభుత్వచీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్, విప్ నల్లాల ఓదెలు పరామర్శించారు. అలాగే మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ పరామర్శించి రామమూర్తి తండ్రి బాణయ్య చిత్రపటానికి నివాళులర్పించారు.

గణపతి మండపాల వద్ద ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న కార్పొరేటర్ బక్కి రాజకుమారి దంపతులు



కాలనీ విద్యానగర్ అన్నదానానికి హాజరైన భక్తులు

కోల్‌సిటీటౌన్: గణపతి నవరాత్రి ఉత్సవాలు గోదావరిఖనిలో వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం గణపతి మండపాల వద్ద ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సింగరేణి ఏరియా ఆసుపత్రి వినాయక మండపంలో ఆర్‌జీ-1 జీఎం విజయపాల్‌రెడ్డి ప్రత్యేకపూజలు చేశారు. కార్యక్రమంలో జీఎం(సేఫ్టీ) రవిసుధాకర్, డీవైజీఎం హన్మంతరావు, రాజేశ్వర్, ఏసీఎంఏ మంథా శ్రీనివాస్, డాక్టర్ రమేష్ బాబు, సంక్షేమాధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు. స్థానిక 21వ డివిజన్ మారుతినగర్‌లోని వినాయక మండపంలో మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ పూజలు చేశారు. కార్యక్రమంలో గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీ నిర్వాహకులు డీ సాంబమూర్తి, కనకయ్య, కొండ రాజేష్, మహేష్ కాలనీవాసులు పాల్గొన్నారు. రమేష్‌నగర్‌లో మంగళవారం మహాబలి యూత్ వినాయక మండపం వద్ద కాంగ్రెస్ నాయకులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ బక్కి రాజకుమారికిషన్, కాంగ్రెస్ అధ్యక్షుడు కాల్వ లింగస్వామి, ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బొంతల రాజేష్ హాజరయ్యారు. యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్య దర్శి పీక అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైసీసీ అధ్యక్షులు ముస్తాఫా, నాయకులు మద్దెల విజయ్, నరేష్, మేకల క్రాంతి, రాకేష్, పీకే శివ, రాయమల్లు, కొండ రవి, భరత్, పుష్ప, పుణ్యవతి పాల్గొన్నారు.

అంతర్గాంలో...

అంతర్గాం: రామగుండం ఏ కాలనీలో బాల గణేష్ మిత్రమండలి ఆధ్వర్యంలో మంగళవారం గణేష్ మండపం వద్ద అన్నదానం నిర్వహించారు. పెద్దపేట గ్రామంలో యూత్ ఆధ్వర్యంలో గణేష్ మండపం వద్ద అన్నదానం నిర్వహించారు.

కాలనీలో...

యైటింక్లయిన్‌కాలనీ: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగవారం కాలనీలోని పలు వినాయక మండపాల నిర్వాహకులు అన్నదానం చేశారు. డిప్యూటీ మేయర్ సాగంటి శంకర్, ని ర్వాహకులు రాంరెడ్డి, రాములు, రమేష్, వెంకటయ్య, రవీందర్‌రెడ్డి, శంకరయ్య, అవి నాష్‌లు పాల్గొన్నారు.

నిమజ్జనం స్థలం పరిశీలన



పరిశీలిస్తున్న తహసీల్దార్, సీఐ

అంతర్గాం: గణపతి నిమజ్జన ఏర్పాట్లను మంగళవారం అంతర్గాం తహసీల్దార్ హన్మంతరావు, రామగుండం సీఐ వాసుదేవరావు, ఎస్‌ఐ ప్రమోద్‌రెడ్డి గోలివాడ, అంతర్గాం సమ్మక్క సారల్మ జాతర గోదావరి నది ప్రాంతాన్ని పరిశీలించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టులో నీటి నిల్వాలు పెరగడం, దిగువ గోదావరిన నీటి ప్రవా హం క్రమంగా పెరగడంపై చర్చించారు.

గణపతి విగ్రహాల నిమజ్జనం కోసం తరలివచ్చే వాహనాలకు ఇ బ్బందులు లేకుండా చూడాలని, గోదావరినది ప్రాంతంలో ఫ్లడ్‌లైట్లతోపాటు గజ ఈతగాళ్ల టీమ్‌లను ఏ ర్పాటుకు నిర్ణయించారు. అంతర్గాం సర్పంచ్ తమ్మనవేని పద్మకొమురయ్యకు బాధ్యతలను అప్పగించారు.

రోడ్డుపై నాట్లు వేసి వినూత్న నిరసన



రహదారిపై వరినాట్లు వేస్తున్న మహిళలు

కోల్‌సిటీటౌన్: వర్షం పడితే రహదారి బురదగా మారి ఇబ్బందులు పడుతున్నా ప్రజా ప్రతినిధులు పట్టించుకోక పోవడంపై ప్రజలు నిరసనకు దిగారు. బురదగా మారిన రహదారి పై వరినాట్లు వేశారు. కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రామగుండం కార్పొరేషన్‌లోని 29వ డివిజన్‌లో కనీస సౌకార్యలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రజలు రహ దారిపై వరినాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. డివిజన్‌లో కనీస సౌకర్యాలు కల్పించడంలో, సమస్యలు పరిష్కరించడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. పైవింక్లయిన్ నుంచి జవహర్‌నగర్‌కు వెళ్లే రహదారి వర్షాలకు బురద గామారి ఇబ్బందులు పడు తున్నా బాగు చేయడం లేదన్నారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మద్దెల దినేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డివిజన్ ప్రజలు కన్నూరి దామోదర్, వెంకటేష్, దొంత కవిత, లక్ష్మి, రవి, నాగరాజు, విమల, ధర్మలక్ష్మి పాల్గొన్నారు.

నవరాత్రోత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి : ఎస్‌ఐ



సమావేశంలో మట్లాడుతున్న ఎస్‌ఐ చంద్రకుమార్

జ్యోతినగర్ : ఎన్టీపీసీ ఏరియాలో ప్రశాంతంగా వినాయక నవరాత్రోత్సవాలు పూర్తి చేసేందుకు మండపాల కమిటీ సభ్యులు కృషి చేయాలని ఎన్టీపీసీ ఎస్‌ఐ పి.చంద్రకుమార్ కోరారు. మంగళవారం టీవీ గార్డెన్‌లో జరిగిన శాంతి కమిటీ సమావేశంలో వివిధ మత పెద్దలు, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ ప్రసంగిస్తూ నియమ, నిబంధనలకు లోబడి మండపాల నిర్వాహకులు పని చేయాలని, శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు, నిమజ్జనాన్ని పూర్తి చేసేందుకు పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రదానంగా నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా భక్తులు సంయమనంతో వ్యవహరించాలని కోరారు. ఎ మతము వారైన పరమత సహనంతో ఉండాలని, ఇతర మతస్తుల విశ్వాసాలను గౌరవించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నంద్యాల విజయంపై టీడీపీ హర్షం

కోల్‌సిటీటౌన్: ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించడంపై టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు మీసాల కృష్ణ, నాయకులు పులి మహేష్, రవి, తెలుగు యువత అధ్యక్షులు మేకల తిరుపతి హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబు చేస్తున్న అభివృద్ధి పనులే నంద్యాలలో భారీ మెజార్టీతో విజయం సాధించడానికి నిదర్శనమన్నారు. రానున్న కాలంలో తెలంగాణ రాష్ట్రంలో కూడా టీడీపీ బలోపేతం కానుందని, రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

రౌడీషీటర్ల బైండోవర్

పాలకుర్తి: పాలకుర్తి మండలం బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన తొమ్మిది మంది రౌడీషీటర్లను బసంత్‌నగర్ పోలీసులు మంగళవారం పాలకుర్తి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. బైండోవర్ చేసిన వారిలో చల్లూరి భాస్కర్, షేర్ల తిరుపతి, తుంగ సంజీవ్, పొన్నం సతీష్, సూర రవి, గాలిపెల్లి తిరుపతి, ఒడ్డేపల్లి మహేష్, సుందిళ్ల శేఖర్, సురేష్ ఉన్నట్టు పోలీసులు తెలిపారు.

సినిమా గైడ్

రాజేష్	అర్జున్‌రెడ్డి
ఊర్వశి	జయజానకినాయక
శ్రీనివాస	నేనే రాజు నేనే మంత్రి
న్యూఅశోక	ఫిదా

రెవెన్యూ ఉద్యోగుల పోస్టర్ ఆవిష్కరణ

రామగిరి: సీపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తు మంగళవారం రెవెన్యూ ఉద్యోగులు పోస్టర్‌ను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉద్యోగులు సెప్టెంబర్ 1వ తేదీన సాముహిక సెలవు దినంగా ప్రకటించుకున్నారు. కార్యక్రమంలో మంజుల, నూకల శంకర్, చంద్రారెడ్డి, సదయ్య, కర్ణకర్‌లు పాల్గొన్నారు.



మదర్‌థెరిస్సా ఆదర్శంగా వైద్యులు పనిచేయాలి

ప్రభుత్వాసుపత్రిలో అందుబాటులో పలు ఆపరేషన్ల సేవలు : ఎమ్మెల్యే పుట్ట మధు

మంథని: మానవ సేవకు మారుపేరుగా నిల్చిన మదర్‌థెరిస్సాను ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ ఆసుపత్రిలోని డాక్టర్లు పని చేయాలని ఎమ్మెల్యే పుట్ట మధు కోరారు. స్థానిక ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో ఆసుపత్రి అభివృద్ధి పై డాక్టర్లతో ఎమ్మెల్యే పుట్ట మధు మంగళవారం సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది, పేషెంట్లకు ఎదురవుతున్న అసౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న ఆసుపత్రి అభివృద్ధి నిధుల నుంచి ఆసుపత్రికి అవసరం ఉన్న పలు పనులు చేసుకోవటానికి నిధులు ఖర్చు చేయాలని, మిగితా నిధులు ప్రభుత్వ పరంగా మంజూరు చేయించడానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా మధు విలేకరులతో మాట్లాడుతూ.. ఆసుపత్రిలోని సీమాంక్ సెంటర్‌కు స్కానింగ్ మిషన్, డిజిటల్ ఎక్స్‌రే మిషన్ల ఏర్పాటు, రూ. 10 కోట్లతో నూతన భవనం నిర్మించడానికి ప్రభుత్వ పరంగా కృషి చేస్తున్నామన్నారు. ఆసుపత్రిలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న డాక్టర్లతో పలు ఆపరేషన్లు అందించడానికి ఏర్పాట్లు చేశామన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులపై డాక్టర్లు ప్రేమగా వ్యవహరిస్తే సగం వ్యాధి ముందే నయమయ్యే అవకాశం ఉందన్నారు. ప్రైవేట్ వైద్యం, విద్యా రంగాలతో పేద కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులు, విద్యా సంస్థలపై ప్రజల్లో నమ్మకం పెంచుకొని వాటి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. డాక్టర్లు సమయపాలన పాటించాలని కోరారు. పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా డాక్టర్ల కోసం 10 కుర్చీలను విరాళంగా అందిస్తామన్నారు. అనంతరం వార్డులోని రోగులను కలిసి వైద్యసేవలు, సౌకర్యాల గురించి అడిగి తెలుసున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పుట్ట శైలజ, ఎంపీపీ ఏగోళపు కమలశంకర్‌గౌడ్, టీఆర్ఎస్ నేతలు ఎక్కేటి అనంతరెడ్డి, కొండ శంకర్, తగరం శంకర్‌లాల్, ఆకుల కిరణ్, వేల్పుల గట్టయ్య, ఆసుపత్రి ఇంచార్జి శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్లు పాల్గొన్నారు.


ప్రభుత్వ ఆసుపత్రిలో రోగిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే మధు

సాక్షరభారత్ కోఆర్డినేటర్ల సమస్యలను పరిష్కరించాలి


వినతి పత్రం అందజేస్తున్న సాక్షర భారత్ కోఆర్డినేటర్లు

కమాన్‌పూర్ : సాక్షర భారత్ మండల, గ్రామ కోఆర్డినేటర్ల సమస్యలను పరిష్కరించాలని మంగళవారం కోఆర్డినేటర్లు ఎంపీడీవో రాజుకు వినతిపత్రం అందజేశారు. ఏడు సంవత్సరాలుగా తక్కువ వేతనాలతో పనిచేస్తున్నామన్నారు. మండల, గ్రామ సమన్వయ కర్తలను రెగ్యులర్ చేసి కార్మిక చట్టాలను చేయాలని, ప్రమాద బీమా కల్పించాలని, ఎఫ్‌టిఏ పెంచాలని గ్రామ, మండల నిర్వహణ ఖర్చులు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్ రావుల సరస్వతి, స్వప్న, శైలజ, వినోద, పద్మ, జ్యోతి, జోష్న, లక్ష్మి, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

సాక్షరభారత్ సిబ్బంది సమ్మె

మంథని: డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మండలంలోని సాక్షరభారత్ సిబ్బంది మంగళవారం నుంచి సమ్మెకు దిగారు. ఎంపీడీవో, తహసీల్దార్లకు వినతి పత్రం అందజేసినట్లు సంఘం అధ్యక్షుడు కౌటం రాజశేఖర్, ఎంసీవో పాగె జగన్, ఉపాధ్యక్షులు బూడిద రవీందర్, ప్రధాన కార్యదర్శి పాసికంటి పరమేశ్వరీలు తెలిపారు.

ఏబీసీడీ వర్గీకరణకు రాజ్యాంగ సవరణ చేయాలి

మంథని: ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ కోసం రాజ్యాంగాన్ని సవరణ చేయాల్సిన బాధ్యత బీజేపీదేనని ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంథని సామ్యేల్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు పార్లమెంట్ ద్వారా చట్ట భద్రత కల్పించే విషయంలో రాజ్యాంగంలోని ఆర్టికల్ 341ని బీజేపీ సవరించాలన్నారు. కార్యక్రమంలో మంథని చందు, గాడెపు బానేష్, నంబయ్య, వెంకటయ్య, సాంబయ్య, లింగయ్యలు పాల్గొన్నారు.

మట్టిని తరలిస్తున్న వాహనాలు సీజ్

కమాన్‌పూర్ : గుండారంలోని సర్వేనెం 256లోగల ప్రభుత్వ భూమి నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్న వాహనాలను సీజ్ చేసినట్లు తహసీల్దార్ రాజమణి తెలిపారు. అధికారులకు అందిన సమాచారం మేరకు మంగళవారం మట్టి తరలిస్తుండగా ట్రాక్టరు, ఎక్స్‌కావేటర్‌తోపాటు అనుమతి లేకుండా బోరుబావి వేస్తున్న బోర్‌లారీని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలించినట్లు తహసీల్దార్ తెలిపారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

మంథనిరూరల్: కన్నాల గ్రామంలో మంగళవారం విద్యుదాఘాతంతో పొయిల దుర్గమ్మకు చెందిన గేదె మృతి చెందింది. గ్రామంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు చెందిన వైర్ తగలడంతో అక్కడిక్కడే మృతి చెందింది. గేదె విలువ సుమారు రూ.40 వేల వరకు ఉంటుందని గ్రామస్థులు తెలిపారు. బాదితురాలికి న్యాయం చేయాలని మాజీ ఉప సర్పంచ్ గుడిసె గట్టయ్య కోరారు.

రత్నాపూర్‌లో మొక్కల పంపిణీ

రామగిరి: మండలంలోని రత్నాపూర్‌లో సింగరేణి ఆధ్వర్యంలో మంగళవారం మొక్కలను పంపిణీ చేశారు. సుమారు 3వందల మొక్కలు, రెండు వందల ఉసిరి మొక్కలను పర్సనల్ మేనేజర్ శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బోగేలింగయ్య, వార్డు సభ్యులు వెంకటేశ్, ఓసీపీ-2 మేనేజర్ రాజేశేఖర్, ఎన్విరాల్‌మెంట్ అధికారి ప్రభాకర్, పర్సనల్ మేనేజర్ ధన్‌పాల్ శ్రీనివాస్, పాల్గొన్నారు.

రేపటితో ఫసల్ బీమాకు గడువు పూర్తి

మంథని: ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో వరి పంటకు బీమా గడువు ఈనెల 31తో పూర్తవుతుందని ఏఈవో కుథాడి శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. వరి పంటకు ఎకరాలకు 29 వేలు బీమా సౌకర్యం కోసం రూ. 580 రైతు చెల్లించాల్సి ఉంటుందన్నారు.

గణేష్ మండపాల వద్ద అన్నదానం

రామగిరి: సెంటినరీకాలనీలోని తెలంగాణ సెంటర్‌లో వాణిజ్య, వ్యాపార సంస్థల యజమానులు ఏర్పాటు చేసిన వినాయక మండపంలో మంగళవారం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఐ శంకర్‌యాదవ్ హాజరయ్యారు. కార్యక్రమంలో వ్యాపారులు ఆకుల నారాయణ, సంపత్‌రెడ్డి, రాజు, సుజీత్ పాల్గొన్నారు.

మంథనిలో

మంథని: దొంతులవాడలోని నాయీబ్రాహ్మణ వినాయక మండపం వద్ద చంద్రుపట్ల అనసూర్యమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని టీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రుపట్ల సునీల్‌రెడ్డి పాల్గొన్నారు. మంగళవారం వినాయకుడి వద్ద ప్రత్యేక పూజలు చేసిన అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ముస్కే ఈశ్వరమ్మ, రహీం, బెల్లం నాగరాజు, రమేష్ పాల్గొన్నారు.

బాపూజీనగర్‌లో

కమాన్‌పూర్ : బాపూజీనగర్‌లో వినాయకుడి మండపం వద్ద మంగళవారం అనసూర్యమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు చందుపట్ల సునిల్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ కొట్టెభూమయ్య, దండె కనకరత్నం, కొయ్యడ సతీష్, మేకల మారుతి, అడ్వాల వెంకటేష్, చాట్ల గట్టయ్య ఉన్నారు.


అన్నదానం చేస్తున్న సునీల్‌రెడ్డి

అంగన్‌వాడి కేంద్రాల్లో టీకాలు



ముత్తారం: మండలంలోని కేశనపల్లి, పోతారం, హరిపురం, తెనుగుపల్లి, మైదంబండ, లక్కారం, కాజిపల్లి, సర్వారం, ఆదివారంపేట, లద్నాపూర్ గ్రామాల్లోని అంగన్‌వాడి కేంద్రాల్లో 9నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సు ఉన్న చిన్నారులకు డిప్యూటీ డీఎంహెచ్‌వో యశోద ఆధ్వర్యంలో తట్టు, రుబెల్ల టీకాలు వేశారు. కార్యక్రమంలో హెచ్‌ఈ తిరుపతిరెడ్డి, హెచ్‌వో నాగెంద్ర, నాగలక్ష్మీ, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

పాఠశాలల సముదాయ సమావేశం

ముత్తారం: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాలల సముదాయం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు హాజరయ్యారు. పాఠశాలల్లో అమలు చేస్తున్న అభ్యాసన అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి పైన సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మేరీ, రిసోర్స్‌పర్సన్ రవిందర్‌రెడ్డి, గిరిదర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మోటార్‌ను పరిశీలించిన ఏఈ

ముత్తారం: మండలంలోని అడవిశ్రీరాంపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో కొద్ది రోజులుగా సమస్యగా ఉన్న తాగునీటి విద్యుత్ మోటార్‌ను ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మాధురి మంగళవారం పరిశీలించారు. గ్రామ పంచాయతీ సిబ్బంది పర్యవేక్షణ లేకపోవడం వల్ల విద్యుత్ మోటార్, పైప్‌లైన్‌లు చెడిపోతున్నాయని తెలిపారు.

ఇంటర్వ్యూ



ఆన్‌లైన్‌లో పహాణీలను పొందుపరుస్తున్నాం

సుధాకర్, తహసీల్దార్, మంథని

ఆన్‌లైన్ పహాణీ ప్రక్రియ ఏవిధంగా కొనసాగుతోంది..?

కలెక్టర్ ఆదేశాల మేరకు నెల రోజుల నుంచి ఆన్‌లైన్‌లో పహాణీల నమోదు చేయడం జరుగుతోంది. రికార్డులను పరిశీలించి అసవరమైతే భూమి వద్దకు వెళ్ళి విచారణ నిర్వహించిన అనంతరమే ఆన్‌లైన్ నమోదు చేయడం జరుగుతోంది.

కల్యాణ లక్ష్మి పథకం ఏ విధంగా కొనసాగుతోంది..?

రెండు నెలల్లో 103 దరఖాస్తులు వచ్చాయి. విచారణ చేపట్టిన అనంతరం 95 దరఖాస్తులను నిధుల మంజూరుకు పంపించడం జరిగింది. వివాహం అనంతరం రిజిష్టర్ చేసుకుంటే ఇబ్బందులు ఉండవు.

విరాసత్‌కు ఆన్‌లైన్ ఎంత సమయం పడుతోంది..?

మండలంలో 2500 మంది పట్టదారు పాసుపుస్తకం కల్గి ఉన్న వారు మృతి చెందారు. పూర్తి ఆధారాలతో దరఖాస్తు చేసుకున్న 1100 మందికి విరాసత్ చేయడం జరిగింది.

- మంథని రూరల్

బాల్కసుమన్‌పై పొన్నం వ్యాఖ్యలు అభ్యంతరకరం

• మేయర్ కొంకటిలక్ష్మీనారాయణ

యైటింక్లయిన్‌కాలనీ: ఎంపీ బాల్కసుమన్‌పై కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరమైనవని రామగుండం మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక టీబీజీకేఎస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో డిప్యూటీ మేయర్ సాగంటి శంకర్‌తో కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో కరీంనగర్ ఎంపీగా పొన్నం ఏంచేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. మెడికల్ కాలేజీ కోసం ఎంపీ ఎన్‌టీపీసీ, సింగరేణిలతో సమావేశమై చర్చిం చిన విషయాన్ని పొన్నం తెలుసుకోవాలన్నారు. రామగుండానికి పోలీస్ కమిషనరేట్ తెచ్చినందుకు బాల్కసుమన్ రాజీనామా చేయాలా అని ప్రశ్నించారు. ఉద్యమకారుడి గా పెద్దపల్లి నుండి పోటీచేసి అఖండ మెజార్టీతో గెలిచిన సుమన్ రామగుండం ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి


మాట్లాడుతున్న మేయర్ లక్ష్మీనారాయణ

చేశారని మేయర్ తెలిపారు. కాళేశ్వరం, సుందిల్ల, మేటిగడ్డ పనులు వేగవంతం చేయడంలో బాల్కసుమన్ పాత్ర ఎంతో ఉన్నదన్నారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని కాంగ్రెస్ కోర్టు కేసులతో అడ్డుకోవడమే గాక ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకుంటున్నట్టు మేయర్ పేర్కొన్నారు. సింగరేణిలో వీ ఆర్ఎస్ సాధనకు బాల్క సుమన్ సీఎంని కలిసి వీఆర్ఎస్ ఇవ్వాల్సిన అవసరాన్ని తెలియజెప్పి ఒప్పించాడని, కోర్టు కేసు కారణంగా వీఆర్ఎస్ నిలిచిపోయిందన్నారు. రామగుండాన్ని పారిశ్రామిక కారిడార్‌గా అభివృద్ధి చేయడానికి బాల్కసుమన్ కృషిచేస్తున్నాడని, త్వరలోనే పారిశ్రామిక కారిడార్‌గా ప్రకటించనున్నట్టు లక్ష్మీనారాయణ తెలిపారు.

టీఆర్ఎస్ పాలనలో ఎత్తిచూపడానికి ఎటువంటి అంశం దొరకకనే మెడికల్ కాలేజీ అంశాన్ని పొన్నం ప్రభాకర్ రాజకీయం చేస్తున్నాడని, సుమన్‌పై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని, క్షమాపణలు చెప్పాలని కొంకటి డిమాండ్ చేశారు. ఈవిలేకరుల సమావేశంలో కార్పొరేటర్లు స్టాలిన్‌గౌడ్, వనంశివానందం, కో ఆప్షన్ సభ్యుడు చెరుకు బుచ్చిరెడ్డి, ఫ్లోర్‌లీడర్ మారుతి, కార్పొరేషన్ అధ్యక్షుడు దీటి బాలరాజులు పాల్గొన్నారు.

ఎన్టీపీసీలో స్వచ్ఛ భారత్..

• ప్లాంటు పరిసరాలను శుభ్రం చేసిన సిబ్బంది


స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న సిబ్బంది

జ్యోతినగర్ : రామగుండం ఎన్టీపీసీ ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. న్యూ ఇండియా మంథన్ భాగంగా ఎన్టీపీసీ ప్రాజెక్టు, ఏడీఎం పరిసరాలను అధికారులు, సీఐఎస్ఎఫ్ జవానులు శుభ్రం చేశారు. రెండు గంటలపాటు శ్రమదానం చేసి చెత్తాచెదారాన్ని తొలగించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, ఉద్యోగులు, సీఐఎస్ఎఫ్ జవానులు పాల్గొన్నారు.

7న జిల్లా ఆవిర్భావ సదస్సు

లక్ష్మీనగర్: గోదావరిఖని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో సెప్టెంబర్ 7న జిల్లా ఆవిర్భావసదస్సు నిర్వహిస్తున్నట్టు తెలంగాణ సామాజిక, ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా కో కన్వీనర్ వేల్పుల కుమారస్వామి తెలిపారు.

మంగళవారం 'ఖని' ప్రధాన చౌరస్తాలోని శ్రామిక భవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమరస్వామి మాట్లాడుతూ ఈ సదస్సుకు ప్రజా యుద్ధనౌక గద్దర్, విమలక్క, తమ్మినేని వీరభద్రం తదితర ప్రధాన నాయకులు హాజరుకానున్నట్టు వెల్లడించారు. సమావేశంలో నాయకులు సీహెచ్ అబ్బన్న, రాజమల్లు, కే రమాదేవి, రాజు, శ్రావణ్, అభిలాష్, దస్తగిరి, రాము, రవీందర్ పాల్గొన్నారు.

ఆర్జీ-2 గనులపై స్వచ్ఛపక్వాడ

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ-2 పరిధిలోని ఓసీపీ-3, 7ఎల్ఈపీల్లో మంగళవారం స్వచ్ఛపక్వాడలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్మికులు కృషిభవన్ ఆవరణను శుభ్రం చేశారు. మొక్కలను నాటారు. అనంతరం కార్మికులతో స్వచ్ఛపక్వాడ ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో జీఎం విజయబాబు, పీఓ రమేష్, ఎస్ఓటూ జీఎం రవీందర్, మేనేజర్ వెంకటయ్య, పీఈ దుర్గాప్రసాద్, అడిషనల్ మేనేజర్ రాముడు తో పాటు కార్మికులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ సెక్యూరిటీ అధికారి జానకిరామారావు, సేఫ్టీ అధికారి రాజేందర్‌రెడ్డి, పర్సనల్ అధికారి వంశీతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

కబడ్డీలో గెలుపొందిన యూనివర్సల్ స్కూల్ జట్టు

పాలకుర్తి: ధ్యాన్‌చంద్ జయంతి వేడుకల సందర్భంగా మంగళవారం పెద్దపల్లి ఐటీఐ మైదానంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో బసంత్‌నగర్‌కు చెందిన యూనివర్సల్ స్కూల్‌జట్టు విజయం సాధించింది. ట్రినిటీ జట్టుపై 16-19తేడాతో బంగారు పతకం సాధించింది. గెలుపొందిన జట్టుకు అధికారులు బహుమతి అందజేశారు. కాగా పాఠశాల జట్టు విజయం సాధించడ పట్ల కరస్పాండెంట్ ఇస్మాయిల్, హెచ్ఎం అఫ్జల్, ఉపాధ్యాయులు అభినందించారు.

మరుగుదొడ్ల పరిశీలన

కోల్‌సిటీ: పాలకుర్తి మండలం ఎల్లుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నిర్మించుకున్న వ్యక్తిగత మరుగుదొడ్లను మంగళవారం స్పెషల్ ఆఫీసర్, ఆర్ఐ శ్రీనివాస్ తనిఖీ చేశారు. ఎనిమిది మరుగుదొడ్లు తప్ప మిగతావన్నీ పూర్తికావడం, నిర్మాణంలో ఉండడాన్ని గుర్తించారు. మిగతా వారు నిర్మించుకోకుంటే ప్రభుత్వం నుంచి వచ్చే రేషన్, ఇతర పథకాలను రద్దు చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లె శ్రీనివాస్, వీఆర్ఓ మల్లేశం, పంచాయతీ కార్యదర్శి జయరాజ్, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, వీఆర్ఏ శ్రీనివాస్, కారోబార్ కొమురయ్య పాల్గొన్నారు.

కృష్ణానగర్‌లో చోరీ

జ్యోతినగర్: ఎన్‌టీపీసీ కృష్ణనగర్‌లోని రాజేందర్ ఇంట్లో మంగళవారం చోరీ జరిగింది. ప్రైవేట్ చిట్‌ఫండ్‌లో పని చేసే రాజేందర్ ఉద్యోగానికి వెళ్లి మధ్యాహ్నం ఇంటికి వచ్చే సరికి ఇంట్లోని రెండు తులాల బంగారు చెవికమ్మలు దొంగిలించినట్టు గుర్తించాడు. రాజేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ చంద్రకుమార్ తెలిపారు.

ఇంటర్వ్యూ



30వేలకు పైగా కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం

-బీ రాములు, రామగుండం ఈఎస్ఐ బ్రాంచ్ మేనేజర్

ప్ర: మొత్తం రామగుండం బ్రాంచ్ పరిధిలో ఉన్న కార్మికులు ఎంత మంది?

జ: 30వేలకుపైగా కార్మికులు ఈఎస్ఐ సౌకర్యం పొందుతున్నారు.

ప్ర: రామగుండం ఈఎస్ బ్రాంచ్ పరిధి ఎక్కడి వరకు?

జ: పెద్దపల్లి, కరీంనగర్, జగిత్యాల, మంచిర్యాల జిల్లాల పరిధిలోని అన్ని పట్టణ, పరిశ్రమల వాడలు రామగుండం పరిధిలోకి వస్తాయి.

ప్ర: ఎన్ని డిస్పెన్సరీలు ఉన్నాయి?

జ: రామగుండం బసంత్‌నగర్, మంచిర్యాలలో మూడు పని చేస్తున్నాయి.

ప్ర: ఈఎస్ఐలో కార్మికులకు ప్రయోజనం చేకూర్చే పథకాలు ఉన్నాయా?

జ: పంచదీప్ పథకం ఉంది. అర్హులైన బీమాదారులందరికి రెండుగుర్తింపు కార్డులు ఇవ్వబడుతాయి. కార్డులతో దేశంలోని ఈఎస్ఐ ఆసుపత్రులలో ఎక్కడైనా వైద్య సేవలు పొందవచ్చు. ఎక్కడైనా నగదు హిత లాభాలు పొందవచ్చు.

- అంతర్గాం

టీబీజీకేఎస్ ద్వారానే హక్కుల సాధన

యైటింక్లయిన్‌కాలనీ: టీబీజీకేఎస్ ద్వారానే కార్మికుల హక్కుల సాధన సాధ్యమని యూనియన్ ఆర్జీ-2 ఉపాధ్యక్షుడు ఐలిశ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం ఏరియా వర్క్‌షాప్‌లో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.

గతంలో ఉన్న గుర్తింపు సంఘాల కన్నా టీబీజీకేఎస్ సమర్థవంతమైన పాత్ర పోషించినట్టు తెలిపారు. ఇచ్చిన హామీలే కాకుండా యూనిఫాం, మ్యా చింగ్ గ్రాంట్ వంటి విలువైన హక్కులు సాధించామని ఐలి తెలిపారు. 9వేల మందికిపైగా అంతర్గత ప్రమోషన్లు, తెలంగాణ ఇంక్రిమెంట్, లాభాల వాటా 16నుండి 23శాతానికి పెంచిన ఘనత టీబీజీకేఎస్‌దేనన్నారు. డిపెండెంట్లను ఒకేదఫా విధుల్లోకి తీసుకోవడం, 2వేల కొత్త నియా మకాలు టీబీజీకేఎస్ కృషిఫలితంగా వచ్చినవేనన్నారు. జాతీయ సంఘాలు ఎన్నో హక్కులను పోగొట్టాయన్నారు. జాతీయ సంఘాల విమర్శలను తిప్పికొడుతూ వారి వైఖరి ని కార్మికులకు తెలియవరచాలని, మరోసారి టీబీజీకేఎస్ గెలుపొందేలా కార్యకర్తలు కృషిచేయాల్సిన అవసరం ఉన్నదని ఐలిశ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రభాకర్‌రెడ్డి, మల్లేశ్వరరావు, అగస్టిన్, సురేందర్, రాజమౌళి, భూమాచారి, విజయసారథి, నర్సింహారెడ్డి, నర్సయ్య, మహేందర్‌లు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో న్యాయవాదుల నిరసన

కళ్యాణ్‌నగర్: తెలంగాణబార్ కౌన్సిల్ అడ్‌హక్ కమిటీ పిలుపు మేరకు గోదావరిఖని న్యాయవాదులు మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. 2012కు ముందు నమోదైనకేసులను రోజువారీగా విచారణ జరిపి పరిష్కరించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేయడాన్ని నిరసిస్తూ గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. అనంతరం కోర్టు ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్‌అసోసియేషన్ అధ్యక్షులు మేడ చక్రపాణి మాట్లాడుతూ హై కోర్టు కింది కోర్టులకు రోజువారీగాపాత కేసులను విచారించాలని ఆదేశాలు జారీ చేసిందని, అయితే రోజు వారీ కేసుల విచారణ అసాధ్యమని, కక్షిదారులతో పాటు న్యాయవాదులకు ఇబ్బందులు ఏర్పడుతాయన్నారు. న్యాయవాదులకు కొంత సమయం కేటాయించి కేసులు నడిపించాలన్నారు. జడ్జిమెంట్లు ఎక్కువ సంఖ్యలో కాకుండా నాణ్యతవరంగా ఉండాలన్నారు. ఈ విషయంపై సుప్రీం కోర్టు, హై కోర్టు ప్రధాన న్యాయమూర్తులకు, ప్రధాన మంత్రికి, రాష్ట్ర ముఖ్యమంత్రి, కేంద్ర, రాష్ట్ర న్యాయశాఖ మంత్రులకు, లా కమిషన్‌కు లేఖలు పంపనున్నట్టు తెలిపారు. అదే విధంగా సెప్టెంబర్ 1న కూడా కోర్టు విధుల బహిష్కరణ నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. ఈ నిరసనలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సంజయ్‌కుమార్, సభ్యులు శ్రీపతికుమార్, నూనె సత్యనారాయణ, గూళ్ల రమేష్, నుచ్చు శ్రీనివాస్, పంగ శంకర్, ముప్పు రవి, అర్జున్‌కుమార్, ఉమర్, శోభ, కొప్పుల నరేష్, సీనియర్ న్యాయవాదులు అమరేందర్‌రావు, సుధాకర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, పూర్ణశ్రీనివాస్, మెండె మల్లేష్, పూర్ణిమ, శంతన్‌కుమార్, మైనర్‌బాబు, ప్రదీప్‌కుమార్, కొనన శ్రీనివాస్, అరుణ్‌కుమార్, సిరిమల్లె అవినాష్, భారతి, దుండె మల్లేష్ పాల్గొన్నారు.


కోర్టు ఎదుట నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

టిప్పర్ డ్రైవర్ అరెస్టు

పాలకుర్తి: పాలకుర్తి మండలం కొత్తపల్లి గ్రామం వద్ద సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదానికి కారణమైన టిప్పర్ డ్రైవర్ కమాన్‌పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన డ్రైవర్ తంగళ్లపల్లి సంపత్‌పై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్టు బసంత్‌నగర్ పోలీసులు తెలిపారు. కొత్తపల్లి వద్ద ముందు వెళుతున్న బైక్‌ను టిప్పర్ (ఏపీ 26 యుఐ 1172)తో ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఇతనేని కుమార్ అనే విద్యార్థి మృతి చెందగా, గోలాడ లింగయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. కుమార్ తల్లి స్వరూప ఇచ్చిన ఫిర్యాదు మేరకు బసంత్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని డ్రైవర్‌ను అరెస్టు చేశారు. కాగా ప్రమాదానికి కారణమైన టిప్పర్ యాజమాన్యం నవయుగ లారీ ట్రాన్స్‌పోర్టుతో మంగళవారం గ్రామస్థులు చర్చలు జరిపారు. మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి రూ.2.5లక్షల నష్టపరిహారం చెల్లించేందుకు ఒప్పందం చేసుకున్నారు.

హరితహారానికి అపూర్వ స్పందన

ధర్మారం : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూడో విడత హరితహారం కార్యక్రమానికి అపూర్వ స్పందన లభిస్తుందని ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ అన్నారు. అన్ని వర్గాల ప్రజలు, అధికారులు తమకు కేటాయించిన టార్గెట్ ప్రకారం హరితహారంలో మొక్కలు నాటారని పేర్కొన్నారు. మంగళవారం ధర్మారం వ్యవసాయ మార్కెట్ యార్డులో హరితహారం కార్యక్రమంలో ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటిన మొక్కలను సంరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. జగిత్యాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ కరారి చంద్రశేఖర్‌రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు కొత్త నర్సింహం, ముల్కాల గంగారాం, బాసునాయక్, ఎంపీపీ పాక మల్లీశ్వరి పాల్గొన్నారు.

హరితవనం రాష్ట్రంగా చేయడమే లక్ష్యం

కాల్వశ్రీరాంపూర్ : హరితవనం రాష్ట్రంగా తెలంగాణను చేయడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారని ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం మండలంలోని పెద్దంపేట్ గ్రామపరిధిలోని రాయపాట ప్రభుత్వ పాఠశాల, పెద్దగుట్టపై హరితహారంలో భాగంగా మొక్కలను నాటారు. అనంతరం ఈద శంకర్‌రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి ఈ రాష్ట్రంలో మొక్కలు నాటాలని దృఢ సంకల్పంతో గ్రామగ్రామాన మొక్కలు పెట్టడం జరుగుతుందన్నారు. ఈ రాష్ట్రంలో 18.8 శాతం ప్లాంటేషన్ మాత్రమే ఉండగా దీనిని 33 శాతం పెంచేందుకు చెట్లను పెంచడం జరుగుతుందన్నారు. పర్యావరణ రక్షణతో పాటు వర్షాలు పడాలంటే చెట్లు ఎంతో అవసరమన్నారు. అందులోభాగంగా 1996లో తాను కాల్వశ్రీరాంపూర్ ఎంపీపీగా ఉన్నప్పుడు రహదారుల వెంట చెట్లు పెట్టడం జరిగిందన్నారు. 50 సంవత్సరాల చెట్లు 55 లక్షల ప్రాణ వాయువు ఇస్తుందన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలన్నారు. ఐడీసీ ఆధ్వర్యంలో పెద్దగుట్ట సమీపంలో రిజర్వాయర్ ఏర్పాటు చేయబోతున్న సందర్భంగా ఈ గుట్టపై త్వరలో గెస్ట్‌హౌజ్ కట్టే ఆలోచనలో ఉన్నామన్నారు. ఈ పెద్దగుట్ట ప్రాంతంలో సుమారు 173 ఎకరాల ప్రభుత్వ స్థలముందన్నారు. ఈ ప్రాంతంలో రైతు వికాస కేంద్ర ఏర్పాటు చేస్తామన్నారు.


మొక్కలు నాటుతున్న ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, ఎంపీపీ తదితరులు

● విద్యుత్ అధికారులపై ఆగ్రహం

రాయపేట గ్రామానికి చెందిన రైతులు ఈద శంకర్‌రెడ్డికి విద్యుత్ సమస్యలపై మొరపెట్టుకున్నారు. ఈ గ్రామంలో నాలుగు ట్రాన్స్‌ఫార్మర్లు ఉండగా అవి అస్తవ్యస్తంగా ఉన్నాయని, ఈ ట్రాన్స్‌ఫార్మర్ల వలన ప్రాణాపాయం కలిగే అవకాశముందని విద్యుత్ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని రైతులు గోడు వెళ్లబోసుకున్నారు. స్పందించిన శంకర్‌రెడ్డి అధికారులకు ఫోన్ చేసి విద్యుత్ సమస్యలపై ఎందుకు స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రాన్స్‌ఫార్మర్లు సరిచేయాలని చెప్పగా సిబ్బందిని పంపించి విద్యుత్ సమస్యలను తొలగిస్తానని ఏఈ హామీ ఇచ్చినట్లు శంకర్‌రెడ్డి రైతులకు తెలిపారు. ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్, సర్పంచులు దాసరి స్వామి, మాదాసి సతీష్, ఎంపీటీసీ పొట్యాల మొండయ్య, తహసీల్దార్ రాంమోహన్, ఎంపీడీఓ సురేష్, ఏపీఓ మంజుల, మాజీ సర్పంచ్ తులా మనోహర్‌రావు, బైరం రమేష్, బండ మల్లారెడ్డి, వెంకటచారి, జావీద్, పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం


వినాయక మండపం వద్ద అన్నదానంలో పాల్గొన్న ఎమ్మెల్యే

సుల్తానాబాద్ : రైతుల సంక్షేమమే ధ్యేయంగా టీఆర్‌ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం పలు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతే రాజు అన్న సూత్రంతో పని చేస్తుందన్నారు. వారి సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. హరితహారాన్ని యజ్ఞంలా చేపట్టి వాతావరణ కాలుష్యాన్ని అరికట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. కాలువల మరమ్మతులకు కోట్ల నిధులు వెచ్చించి రైతులకు ఉపయోగపడేలా కాలువల ఇరువైపు గట్లను సమానం చేస్తూ రోడ్లలాగా మారుస్తున్నామన్నారు. ఆధునీకరణ మరమ్మతులు త్వరలో చేపట్టనున్నామన్నారు. రైతులకు పూర్తిస్థాయి రుణమాఫీతోపాటు రైతులకు పెట్టుబడికి ఎకరానికి నాలుగు వేలు వారి ఖాతాల్లో నేరుగా జమ చేస్తామన్నారు. ఆ దిశగా భూముల సర్వే చేస్తున్నామని తెలిపారు. ఆయన వెంట పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. పట్టణంలోని గాంధీనగర్‌లో ప్రతిష్ఠించిన వినాయకుని మండపం వద్ద ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు సన్మానించారు.

గణనాథులకు ప్రత్యేక పూజలు


పూజలో పాల్గొన్న విజయరమణారావు

జూలపల్లి : మండల కేంద్రంతోపాటు అనుబంధ గ్రామమైన కుర్మపల్లిలోని గణేష్ మండపాల్లో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కుర్మపల్లిలోని గణేష్ మండపంలో మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం ఆయన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. సర్పంచ్ కొంజర్ల వెంకటయ్య, లోక జలపతిరెడ్డి, ఇరుమల్ల రాయమల్లు, కొమ్మ పోచాలు, మేర శ్రీనివాస్, బండి స్వామి, ఎంపీటీసీ కసుకుంట్ల అంజయ్య, మల్లారపు హన్మంతు, మధు, శంకరయ్య, సూర్యనందం, కమల, శైలజ, శ్రీలత, పద్మ, శైలజ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

ఓదెలలో..

ఓదెల : మండలంలోని నాంసానిపల్లిలో గణనాథుని వద్ద మంగళవారం కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్థులందరికీ సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

ధర్మారం : మండలంలోని చామనపల్లికి చెందిన పలువురు టీఆర్‌ఎస్ కార్యకర్తలు మంగళవారం జడ్పీ మాజీ చైర్మన్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. బూస రాజుల శ్రీనివాస్, సనాన నర్సయ్య, పాలమాకుల రాజేందర్‌రెడ్డి, సుందరగిరి స్వామి, కళ్లాడపు లచ్చయ్య, ఐతరవేని చంద్రయ్య, సాయి, శ్రీకాంత్, నర్సింగం కాంగ్రెస్‌లో చేరినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ తెలిపారు.

ధర్మారంలో 2కే రన్

ధర్మారం : జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఎదుట గల రాష్ట్ర రహదారిపై విద్యార్థులు, యువకులు 2కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తహసీల్దార్ కెవై ప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం విజేతలైన మోడల్ స్కూల్ విద్యార్థి రాజేశ్వరీ(ప్రథమ), జడ్పీ హైస్కూల్ విద్యార్థులు శ్రావ్య, సంధ్యంకు (ద్వితీయ, తృతీయ) బహుమతులు ప్రదానం చేశారు. కాగా బాలుర విభాగంలో విజేతలుగా నిలిచిన సామవేద జూనియర్ కళాశాలకు చెందిన అనిల్, శ్రావణ్‌కుమార్‌కు బహుమతులు అందజేశారు.

12 మంది బైండోవర్

ఓదెల : మండలంలోని పలు గ్రామాలకు చెందిన పాత నేరస్తులు 12 మందిని మంగళవారం తహసీల్దార్ శ్రీనివాసరావు ఎదుట హాజరు పరిచినట్లు పొత్కపల్లి ఎస్‌ఐ ఓంకార్ తెలిపారు. ఓదెల, కొమిర, కొలనూర్, జీలకుంట, నాంసానిపల్లి తదితర గ్రామాలకు చెందిన పాత నేరస్తులను తహసీల్దార్ ఎదుట హాజరు పరచామన్నారు. వీరి ప్రవర్తన తీరు పరిశీలించి తహసీల్దార్ పంపించారని ఎస్‌ఐ పేర్కొన్నారు.

క్రీడాకారులను ఆదర్శంగా తీసుకోవాలి

ఎలిగేడు : విద్యార్థులు అత్యుత్తమ క్రీడాకారులను ఆదర్శంగా తీసుకొని క్రీడల్లో రాణించాలని లక్ష్మి ఫౌండేషన్ అధ్యక్షుడు, సామాజిక కార్యకర్త మడ్లపల్లి రాము అన్నారు. ర్యాకల్‌దేవుపల్లి పాఠశాలలో మంగళవారం జాతీయ తెలుగుభాషా, జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా క్యారంబోర్డు, చెస్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఉపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్, భీమయ్య, శ్రీనివాస్, ఎస్‌ఎంసీ చైర్మన్ నరేష్, క్రిష్టారెడ్డి, వెంకటేష్, తంగళ్లపల్లి సతీష్ పాల్గొన్నారు.

మొక్కుబడిగా మండల సర్వసభ్య సమావేశం

ధర్మారం : ధర్మారం మండల సర్వసభ్య సమావేశం మంగళవారం మొక్కుబడి సాగింది. మంగళవారం మధ్యాహ్నం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ పాక మల్లీశ్వరీ అధ్యక్షతన మండల సభ జరిగింది. ఈ సమావేశానికి అధికారులు సగం మంది హాజరు కాలేదు. ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సభకు అధికారుల గైర్హాజరుపై సభ్యులు మండిపడ్డారు. ప్రతిసారి జరిగే సమావేశానికి డివిజన్ స్థాయి అధికారులు హాజరు కావాలని తీర్మానం చేసినా ఎందుకు స్పందించడం లేదని వారు ప్రశ్నించారు. వేసవి కాలంలో కొత్తపల్లి లో బావులను అద్దెకు తీసుకుని ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేస్తే ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాలేదని ఆ గ్రామ సర్పంచ్ రాజునాయక్ మండల సభ దృష్టికి తీసుకువచ్చారు. అంచనా వ్యయాలను తయారు చేసి ప్రభుత్వానికి నివేదికను అందించినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ ప్రవళిక సమాధానం చెప్పారు. వ్యవసాయ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉంటు వరి, మొక్కజొన్న పంటలపై అవగాహన కల్పించాలని పత్తిపాక సింగిల్‌విండో చైర్మన్ తాడ్వాయి రాంగోపాల్‌రెడ్డి కోరారు. సరైన సమయంలో రైతులకు సలహాలు, సూచనలను ఇవ్వకపోవడంతో పంటలను రక్షించుకోలేకపోతున్నారని ఆయన పేర్కొన్నారు. మీజిల్స్, రుబెల్లా టీకాలను ప్రతి విద్యార్థికి వేయించేందుకు ప్రజాప్రతినిధులు సహకరించాలని వైద్యాధికారి వెంకటేష్ కోరారు. మండలంలో జ్వరాలు అదుపులో ఉన్నాయని, అన్ని గ్రామాల్లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి ఎంపీడీవో చంద్రప్రకాష్, తహసీల్దార్ ప్రసాద్, ఎంఈవో చాయదేవి, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.


సమావేశానికి హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు

సమస్యలు పరిష్కరించాలని సాక్షరభారత్ కోఆర్డినేటర్ల వినతి


కాల్వశ్రీరాంపూర్ ఎంపీపీకి వినతిపత్రం ఇస్తున్న కోఆర్డినేటర్లు

కాల్వశ్రీరాంపూర్ : తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్, తహసీల్దార్ రాంమోహన్‌కు సాక్షరభారత్ కోఆర్డినేటర్లు మంగళవారం వినతిపత్రం అందజేశారు. చాలీచాలని జీతం ఇస్తున్నారని, ప్రభుత్వం తమ జీతం పెంచి ఆదుకోవాలని పేర్కొన్నారు. మండల కోఆర్డినేటర్ శశికళ, గ్రామ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

ఎలిగేడులో..

ఎలిగేడు : వయోజనులకు చదువు నేర్పిస్తూ నిరక్షరాస్యత నిర్మూలనను, అక్షరాస్యత పెంపునకు కృషి చేస్తున్న సాక్షరభారత్ మండల, గ్రామ కోఆర్డినేటర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని జిల్లా సమన్వయ కర్తల అధ్యక్షుడు వంగ శ్రీధర్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వయోజన విద్యా కేంద్రాలను మినీ గ్రంథాలయాలుగా తీర్చిదిద్దుతూ అక్షరాస్యత పెంపునకు అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం తహసీల్దార్ సురేష్, ఇన్‌చార్జి ఎంపీడీఓ వేణుగోపాల్‌రావుకు వినతిపత్రం అందజేస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. గ్రామ సమన్వయకర్తలు శ్రీవాణి, పోచయ్య, రజిత, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

జూలపల్లిలో..

జూలపల్లి : రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంసీఓ, వీసీఓలు కలిసి కింద కూర్చుని తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలీచాలని వేతనాలు అందిస్తూ తమతో ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించుకోవడం సమంజసం కాదన్నారు. ఎంసీఓ వెంకటరమణ, వీసీఓలు ఇంజపూరి చంద్రయ్య, మధు, శంకరయ్య, సూర్య నందం, పద్మ, మంజుల, సంతోష్, శైలజ పాల్గొన్నారు.

సినిమా గ్రాఫిటీ

సంగీత -అర్జున్‌రెడ్డి

శ్రీనివాస- లై

ఎట్టకేలకు కుదిరిన ఒప్పందం

ధర్మారం : ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌లో భాగంగా కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి అనుబంధంగా నిర్మిస్తున్న ధర్మారం మండలం మేడారం రిజర్వాయర్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న నిర్వాసితుల పరిహారం సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. మంగళవారం ధర్మారం వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో మేడారం, చామనపల్లి గ్రామాల్లో ముంపునకు గురవుతున్న భూనిర్వాసితులతో ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ అరగంట పాటు చర్చించి అభిప్రాయాలను సేకరించారు. ఆనాడు ఎల్లంపల్లి పైపు లైన్‌లో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు ప్రతిపక్షంగా ఉండి ప్రభుత్వంతో పోరాడి అనుకున్నంత పరిహారం సాధించుకున్నామని కొప్పుల ఈశ్వర్ గుర్తు చేశారు. ప్రస్తుతం కూడా రైతుల పక్షాన నిలబడి పరిహారం విషయంలో అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్టు చెప్పారు. ఇన్నాళ్లు మా బాధలు చూశారని, పరిహారం చెల్లింపు విషయంలో మీరే నిర్ణయం తీసుకుని ప్రకటిస్తే ఒప్పుకుంటమని భూనిర్వాసితులు చెప్పారు. రైతులు రాజీకి రావడంతో కొప్పుల ఈశ్వర్ వెంటనే భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావుతో ఫోన్‌లో భూనిర్వాసితుల డిమాండ్లను వెల్లడించారు. ఎకరాకు రూ. 12లక్షలు ఇవ్వాలని రైతులు కోరుతున్నారని పేర్కొన్నారు.. దీంతో స్పందించిన మంత్రి హరీశ్‌రావు ప్రభుత్వం అనుకున్న విధంగా రూ.10లక్షల 50వేలకు గాను మరో రూ. 50వేలను పెంచుతూ మొత్తం రూ. 11లక్షలు చెల్లించేందుకు గాను అంగీకరించారు.

● భూనిర్వాసితుల హర్షం..

భూములు, బావులు కోల్పోతున్న మేడారం, చామనపల్లి నిర్వాసితులకు ఎకరాకు రూ. 11లక్షలు చెల్లించేందుకు మంత్రి హరీశ్‌రావు జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ తెలిపారు. అరగంటలోనే రైతులు రాజీ కావడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పరిహారం చెల్లింపు ప్రక్రియ ప్రారంభమవుతుందని చీఫ్‌విప్ పేర్కొన్నారు. ప్రభుత్వం రూ.11లక్షలు పరిహారం చెల్లిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించడంపై మేడారం, చామనపల్లి నిర్వాసితులు ధర్మారంలోని ప్రధాన చౌరస్తాలో ముఖ్యమంత్రి కేసీఆర్, భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు, చీప్‌విప్ కొప్పుల ఈశ్వర్ చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు.

వైద్య శిబిరానికి స్పందన

పెద్దపల్లి టౌన్ : పెద్దపల్లి జిల్లా నాయీబ్రహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక జిల్లా సంఘభవనంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కరీంనగర్ మ్యాక్స్‌క్యూర్ ఆస్పత్రికి చెందిన డాక్టర్ రాఘవ్ పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు మూడు వందల మందికి పైగా నాయీబ్రాహ్మణ కుటుంబాలు చికిత్స చేయించుకొని మందులు తీసుకున్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు సూత్రపు పరమేశ్వర్, సందీప్, వంశీ, గోపి సాగర్, సురేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

'ఉద్యోగుల సామూహిక సెలవుకు మద్దతు'

కలెక్టరేట్ : సెప్టెంబర్ 1న ఉద్యోగ, ఉపాధ్యాయులు సీపీఎస్ రద్దు కోసం నిర్వహిస్తున్న సామూహిక సెలవుకు సంపూర్ణ మద్దతు ఉంటుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు తెలిపారు. మంగళవారం సీఐటీయూ కార్యాలయంలో ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షుడు బుర్ర తిరుపతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముత్యం రావు మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలన్నారు. వెంటనే సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని, లేనిచో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. నాయకులు కొమురయ్య, వనజారాణి, జ్యోతి, రామాచారి, కుమారస్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ద హక్కుల ఉద్యమ ప్రస్థానంపై జాతీయ సదస్సు

పెద్దపల్లి కల్చరల్ : ప్రజాస్వామిక హక్కుల సమన్వయ సంస్థ(సీడీఆర్‌ఓ) ఆధ్వర్యంలో దశాబ్ద హక్కుల ఉద్యమ ప్రస్థానంలో ప్రజా ఉద్యమాలపై ప్రభుత్వ అణిచివేతకు వ్యతిరేంగా అఖిల భారత స్థాయి సదస్సు సెప్టెంబర్ 2, 3 తేదీల్లో హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్నట్లు పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల పౌరహక్కుల సంఘం సమన్వయంతో జరిగే ఈ సదస్సులో ఆదివాసీమహిళలపై జరిగే రాజ్యహింస, ప్రజా ఉద్యమాల అణిచివేత, న్యాయవ్యవస్థ ,జాతీయ ఉద్యమాలు హక్కుల ఉద్యమ కారులపై ప్రభుత్వ అణిచివేత అంశాలపై మొదటి రోజు సమావేశంలో పలువురు ప్రసంగిస్తారన్నారు. 3న పత్రికా స్వేచ్ఛ, రాజ్యనిర్బంధం, పౌరప్రజాస్వామిక హక్కుల ఉద్యమాలు కార్యచరణ తదితర అంశంపై ప్రసంగిస్తారన్నారు. సాయంత్రం 6 గంటలకు జరిగే బహిరంగ సభలో దేశవ్యాప్తంగా ఉన్న హక్కుల సంఘాల నాయకులు ప్రసంగిస్తారని పేర్కొన్నారు

గడువు పొడిగించరూ..

● ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ దరఖాస్తులకు నేడే చివరి తేదీ

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పొందేందుకు దరఖాస్తు చేసుకునేందుకు తక్కువ గడువు విధించడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఈ గడువు ఈ నెల 30వ తేదీతో ముగియనున్నది. ఇప్పటి వరకు 30 శాతం మంది కూడా దరఖాస్తు చేసుకోకపోవడంతో గడువు పెంచాలని విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ప్రతి ఏటా దరఖాస్తు చేసుకునే గడువును నాలు గైదుసార్లు పెంచుతూ పోతుండడంతో విద్యార్థులు ఇది సాధారణమేనని భావించారు. గడువు పెంచే విషయమై మంగళవారం నాటికి కూడా ప్రభుత్వం ఎలాంటి సంకేతాలు ఇవ్వక పోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. 2017-18 ఆర్థిక సంవత్సరానికి ఫీజు రీఇంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ మంజూరు కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు ఈ నెల 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని ఈ నెల మొదటి వారంలోనే ప్రభుత్వం గడువు విధించింది. ఆగస్టు 16వ తేదీ వరకు కూడా దరఖాస్తు చేసుకునేందుకు ఈ-పాస్ వెబ్‌సైట్ ఓపెన్ కాలేదు. ఆయా కళాశాలలు రిజిస్ట్రేషన్ కూడా ఇంకా పూర్తి చేసుకోలేదు. మరికొందరు విద్యార్థులకు ఇంటర్, తదితర కోర్సులకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు చేతికి అందలేదు. ఈ కారణంగా ఆయా కళాశాలలకు చెందిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోలేక పోయారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు స్కాలర్‌షిపులను మంజూరు చేస్తున్నది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ విద్యార్థులను ఉన్నత విద్యాభ్యాసానికి ప్రోత్సహించేందుకు గాను కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి 2007లో ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టారు. డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్, మెడిసిన్, బీఈడీ, ఫార్మసీ, తదితర వృత్తి విద్యా కోర్సులు చదివే బీసీ విద్యార్థులందరికీ ఫీజు రీ ఇంబర్స్‌మెంట్‌ను వర్తింపజేశారు. ఈ కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు చదువును మధ్యలో నిలిపి వేయకుండా ఉన్నత విద్యాభ్యాసాన్ని కొనసాగించారు. పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యకు తోడు ప్రైవేట్ కళాశాలలు వెలిశాయి. ఫీజు రీ యింబర్స్‌మెంట్ పథకం విద్యాభ్యాసం చేసిన అనేక మంది విద్యార్థులు ప్రయోజకులై వారి కుటుంబాలకు ఆర్థికంగా బాసటగా నిలుస్తున్నారు. మరెందరో ప్రైవేట్ కళాశాలల్లో అధ్యాపకులుగా రాణిస్తున్నారు. ఈ పథకాన్ని క్రమంగా ఈబీసీలకు కూడా వర్తింపజేశారు.

2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం సైతం ఈ పథకాన్ని కొనసాగిస్తూ వస్తున్నది. జిల్లాలో ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్, బీఈడీ, డీఈడీ, ఇతర వృత్తి విద్యా కళాశాలలు 95 వరకు ఉన్నాయి. ఈ కళాశాలల్లో బీసీ విద్యార్థులు 10,400 మంది చదువుతుండగా, ఈ విద్యా సంవత్సరం కొత్తగా 6900 మంది చేరారు. ఎస్సీ విద్యార్థులు 6500 మంది వరకు, ఎస్టీ విద్యార్థులు 550 మంది, ఈబీసీ విద్యార్థులు 1200 మంది వరకు, మైనార్టీ విద్యార్థులు 900కు పైగా చదువుకుంటున్నారు. ఫీజు రీ ఇంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల కోసం ప్రతి ఏటా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. పాత విద్యార్థులు రెన్యూవల్ చేసుకోవాలి, కొత్త విద్యార్థులు కొత్తగా ఈ-పాస్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఇందుకు ఈ నెల 30వ తేదీ నాటికి ప్రభుత్వం గడువు విధించింది. ఇప్పటి వరకు బీసీ విద్యార్థులు 3,600 మంది, ఎస్సీ విద్యార్థులు 1800 మంది వరకు దరఖాస్తు చేసుకున్నారు. ఇంకా 70 శాతం మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది. బుధవారం నాటితో గడువు ముగుస్తుండడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. గతంలో నాలుగైదుసార్లు గడువు పెంచుతూ వెళ్లిన ప్రభుత్వం ఈ ఏడాది ఆ అవకాశం ఇవ్వవద్దని భావిస్తున్నట్లు సమాచారం. చాలా మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోనందున మరొకసారి అవకాశం కల్పిస్తూ గడువు పెంచాలని విద్యార్థులు, వారి తల్లితండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

● విడుదల కాని ఫీజు రీయింబర్స్‌మెంట్..

గత విద్యా సంవత్సరానికి సంబంధించి దరఖాస్తు చేసుకున్న బీసీ విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు రీ యింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ సొమ్మును పూర్తి స్థాయిలో విడుదల చేయలేదు. ఆర్‌టీఎఫ్ కింద 17 కోట్లకు 4 కోట్ల 70 లక్షల రూపాయలు, ఎంటీఎఫ్ కింద 6 కోట్ల 79 లక్షలకు 2 కోట్ల 42 లక్షల రూపాయలు మాత్రమే విడుదలయ్యాయి. ఇంకా 17 కోట్ల వరకు నిధులు విడుదల కావాల్సి ఉన్నాయి. ఫీజులు చెల్లించాలంటూ ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఈ విషయమై ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని ఆయా విద్యార్థి సంఘాల నాయకులు కోరారు.

భూ రికార్డుల ప్రక్షాళనే లక్ష్యం



మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్

ధర్మారం : గ్రామ స్థాయిలో అస్తవ్యస్తంగా ఉన్న భూముల రికార్డులను ప్రక్షాళన చేయాలన్నదే ప్రభుత్వం లక్ష్యమని ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ అన్నారు. భూ రికార్డులను సరి చేయడానికి ప్రభుత్వం రైతు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేస్తుందన్నారు. మంగళవారం ధర్మారంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించిన ధర్మపురి నియోజకవర్గ స్థాయి టీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. గ్రామీణ రైతుల కోసం ప్రభుత్వం అందించే పరిహారాన్ని భూ రికార్డులు సక్రమంగా లేకపోవడంతో అర్హులకు అందడం లేదన్నారు. ఈ నేపథ్యంలో భూమిపై హక్కు ఉన్న రైతుకే అన్ని విధాల ఆర్థిక సహాయం అందాలన్న ఆలోచనతో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రణాళికబద్ధమైన నిర్ణయం తీసుకుని వచ్చే నెల 1నుంచి 9వరకు రెవిన్యూ గ్రామ యూనిట్‌గా తీసుకుని రైతు సమన్వయ కమిటీల నియామకం చేసేందుకు ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. ప్రభుత్వం విధించిన గడువులోగా నియోజకవర్గంలో 1నుంచి 5లోగా కమిటీల నియామకం కసరత్తు పూర్తి చేసి రాష్ట్రంలో ధర్మపురి నంబర్ 1, 2 స్థానంలో నిలిచేలా నాయకులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. భూ సమస్యలను పరిష్కరించేందుకు గాను గతంలోనే ధర్మపురి నియోజకవర్గంలో జమీన్‌బందీ కార్యక్రమంల నిర్వహించి 8వేల మంది రైతుల భూ రికార్డులను సరి చేసినట్లు తెలిపారు. జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కతారి చంద్రశేఖర్‌రావు, ధర్మారం, వెల్గటూర్, గొల్లపల్లి మార్కెట్ చైర్మన్‌లు కొత్త నర్సింహం, ముల్కాల గంగారాం, బాసునాయక్, ధర్మపురి దేవస్థానం చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్‌లు బాదినేని రాజేందర్, మల్లారెడ్డి, నరేందర్‌రెడ్డి, నర్సింగారావు, ఆరు మండలాల టీఆర్ఎస్ అధ్యక్షులు మోహన్‌రెడ్డి, మల్లారెడ్డి, రవీందర్‌రెడ్డి, ససెందర్, మల్లేశం, వెంకటేశం, రాష్ట్ర ఎస్టీసెల్ ఉపాధ్యక్షుడు భాస్కర్‌నాయక్, నాయకులు పూస్కూరు జితేందర్‌రావు, దొరిశెట్టి వెంకటయ్య, సింహాచలం రవి తదితరులు పాల్గొన్నారు.

'చేప పిల్లల పంపిణీలో కాంట్రాక్టర్ల మోసం'

పెద్దపపల్లి టౌన్ : చేప పిల్లల పంపిణీలో కాంట్రాక్టర్లు మోసం చేస్తున్నారని తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి పిల్లి చంద్రశేఖర్ పేర్కొన్నారు. స్థానిక ఐబి అతిధిగృహంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతంలో ఉమ్మడి జిల్లాలో 560 మత్స్య సహకార సంఘాలు ఉండేవని, అప్పటి కాంట్రాక్టర్లు చేప పిల్లల సైజ్ తక్కువగా ఉండేవన్నారు. దీంతో చేపలు ఎదుగక మత్స్య కారులు నష్టపోయారన్నారు. సొసైటీలో ఉన్న బోగస్ సభ్యులను ఏరి వేయాలన్నారు. చేపల వృత్తిపై ఆధారపడే వారికే సభ్యత్వాలు కల్పించాలన్నారు. జిల్లాకు కోల్డ్ స్టోరేజీ నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్, మత్స్యశాఖ అధికారికి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. స్పందించిన కలెక్టర్ ఆయా శాఖ అధికారుల పర్యవేక్షణలో చేప పిల్లల పంపిణీ చేయాలని సూచించినట్లు శేఖర్ తెలిపారు. కలవేన రమేష్, రేగుల రఘు, యాదగిరి ఓదెలు, నూనే రాజేశం, చొప్పరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చంద్రశేఖర్

పెద్దపల్లి తహసీల్దార్‌కు వారెంట్

పెద్దపల్లి టౌన్ : పెద్దపల్లి తహసీల్దార్‌కు లోకాయుక్తా నుంచి వారెంట్ జారీ అయినట్లు పెద్దపల్లి ఏసీపీ సింధూశర్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అయితే ఆగస్టు 11న ఒక కేసు నిమిత్తం తహసీల్దార్ లోకాయుక్తాలో హాజరు కావాల్సి ఉండగా గైర్హాజరు అయినందున డీసీపీ విజయేందర్‌రెడ్డిని ఆదేశించినట్లు తెలిపారు. అయితే నాన్ బెయిలేబుల్ వారెంట్ జారి కాలేదని సెప్టెంబర్ 12 లోగా వివరణ పంపించాల్సి ఉందన్నారు. కేసుకు సంబంధించిన వివరాలు మాకు తెలియవన్నారు. వారి ఆదేశాల మేరకు పని చేస్తామని పేర్కొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

పెద్దపల్లి టౌన్ : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాలను రెగ్యూలర్ చేసినందుకు మంగళవారం తెలంగాణ స్టేట్ ముస్లిం వెల్ఫేర్ సొసైటీ నాయకులు ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిని సన్మానించారు. అలాగే ప్రభుత్వ ఉర్దూ డిగ్రీ కళాశాల మంజూరుకు కృషి చేయాలని వారు ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ మొబిన్, జిల్లా అధ్యక్షుడు సయ్యద్ సలావుద్దిన్, నాయకులు అబ్దుల్ మన్నాన్, అక్బర్ ఖాజీ, వసీం రాజా, అశ్వాఖ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూ

ఓదెల : మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎస్సీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూ నిర్వహించారు. మండలంలోని ఐదు బ్యాంకుల పరిధిలోని వారు ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల కోసం మొత్తం 108 దరఖాస్తులు సమర్పించగా 95 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. పొత్కపల్లిలోని ఆంధ్రాబ్యాంకు, కేడీసీసీ, కొలనూర్ గ్రామీణబ్యాంకు పరిధిలోని దరఖాస్తు దారులకు ఇంటర్వ్యూలు నిర్వహించగా ఓదెల, కనుకుల బ్యాంకు పరిధిలోని వారిక ఇంటర్వ్యూలు వాయిదా వేశారు. ఎంపీడీఓ సత్తయ్య, ఆంధ్రాబ్యాంకు మేనేజర్ లోవా, ఇతర బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

కరీంనగర్‌లో 'టాస్క్‌ఫోర్స్' దాడులు..

● అక్రమ దందాలపై ఫుడ్ఇన్‌స్పెక్టర్‌తో కలిసి ముప్పేట దాడి ● పాచిపోయిన బిర్యానీ, బూజుపట్టిన పచ్చళ్లు పట్టివేత ● నిర్వాహకులపై కేసులు నమోదు



బిర్యానీ హౌజ్‌లో సీజ్ చేసిన ఆహార పదార్థాలు

కరీంనగర్ క్రైం : బిర్యాని హౌజ్‌కు వెళ్లి గుమ గుమలాడే బిర్యానీని లొట్టలు వేసుకుంటూ తింటున్న భోజన ప్రియులు పారా హుషార్... పైకి కనపడుతున్న ఘుమఘుమలు, వాసనలు కేవలం పైపై మెరుగులే.. లోపల పాచిపోయిన బిర్యాని రైస్, దుర్గంధం వెలువడుతున్న మాంసం ముక్కలు.. ఇదీ కరీంనగర్‌లోని కొన్ని రెస్టారెంట్లలో వెలుగు చూ స్తున్న అసలు నిజాలు. కరీంనగర్‌లో టాస్క్‌ఫోర్స్ అధికారులు మంగళవారం దాడులు చేసి నాణ్యత లేని పదార్థాలను వెలికితీశారు.

రెండు నెలలుగా కరీంనగర్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు నకిలీ, కల్తీ దందాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తున్నారు. కరీంనగర్‌లోని పలు ప్రాంతాల్లో మంగళవారం టాస్క్‌ఫోర్స్ సీఐ గౌస్‌బాబా ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు.

● శివాస్ బిర్యాని హౌజ్‌లో పాచిపోయిన..

కరీంనగర్‌లోని కోర్టు చౌరస్తాలో ఉన్న శివాస్ బిర్యానీ హౌజ్‌పై మంగళవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు తనిఖీలు నిర్వహించగా కుళ్లిపోయి దుర్గంధం వస్తున్న మాంసంతో తయారు చేస్తున్న బిర్యానీ, ఆహార పదార్థాలు బయటపడ్డాయి. వీటన్నింటిని సీజ్ చేసి షాపు యజమాని దూలం శివశంకర్‌పై కేసు నమోదు చేశారు. అధికారులకు అందిన సమాచారం మేరకు ఫుడ్ఇన్స్‌పెక్టర్‌తో కలిసి దాడులకు పాల్పడ్డారు. వాసన రాకుండా సుగంధ ద్రవ్యాలు ఉపయోగించి బిర్యానీలు తయారు చేస్తున్నట్లు గుర్తించారు. అంతే కాకుండా మూడు రోజుల కింద మిగిలిన బిర్యానీ నుంచి మాంసం ముక్కలు తీసి మళ్లీ ఉపయోగిస్తూ వేడి బిర్యానీ రైస్‌తో కలిపి వడ్డిస్తున్నట్లు గుర్తించారు. ఆహార పదార్థాల శాంపిళ్లు సేకరించి, హైదరాబాద్‌లోని నాచారం ఫుడ్ సేఫ్టీ ల్యాబ్‌కు పంపించారు. రిపోర్టు అనంతరం నిర్వాహకులపై చర్యలు తీకుంటామని టాస్క్‌ఫోర్స్ సీఐ గౌస్‌బాబా, ఫుడ్ ఇన్స్‌పెక్టర్ అమృత, తెలిపారు.

● క్వాలిటీ ఫన్ ఐస్‌క్రీం తయారీ కేంద్రంపై..

కరీంనగర్ రాంనగర్‌లో క్వాలిటీ ఫన్ కంపెనీ పేరుతో కల్తీ పదార్థాలు, నాసిరకపు ఐస్‌క్రీమ్ తయా రు చేస్తున్న కేంద్రంపై టాస్క్‌ఫోర్స్ పోలీసు అధికారులు దాడి చేసి నిర్వాహకుడిపై కేసు నమోదు చేశారు. రాంనగర్‌లో కల్తీ పదార్థాలు ఉపయోగించి, నాసిరకంగా ఐస్‌క్రీమ్ తయారు చేసి జిల్లా అంతటికి సరఫరా చేస్తున్నారన్న సమాచారం మేరకు అధికారులు దాడి చేసి నాసిరకపు ఐస్‌క్రీమ్ ఉత్పత్తులను సీజ్ చేశారు. నిర్వాహకుడు దారపునేని కృష్ణను అదుపులోకి తీసుకున్నారు. వెంటనే ఫుడ్ఇన్స్‌పెక్టర్ శాంపిల్స్ సేకరించి ఫుడ్ సేఫ్టీ ల్యాబ్‌కు పంపించారు. ఈ దాడుల్లో టాస్క్‌ఫోర్స్ సీఐ గౌస్‌బాబా, ఎస్ఐలు కిరణ్, సంతోష్, నాగరాజు, ఫుడ్ఇన్స్‌పెక్టర్ అమృతశ్రీ, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

● బూజుపట్టిన పచ్చళ్లు..

కరీంనగర్ కోతిరాంపూర్‌లోని ఒక ఇంటిలో టాస్క్‌ఫోర్స్ అధికారులు తనిఖీ చేసి నాలుగు పెద్ద టాంక్‌లలో నిలువగా ఉన్న బూజు పట్టిన పచ్చళ్లు పట్టుకున్నారు. నిర్వాహకుడు జడల సదానందంను అదుపులోకి తీసుకున్నారు. శాంపిళ్లను ఫుడ్ఇన్‌స్పెక్టర్ అమృతశ్రీ సేకరించారు. నిర్వాహకుడిపై కేసు నమోదు చేశామని టాస్క్‌ఫోర్స్ సీఐ గౌస్‌బాబా తెలిపారు. దాడుల్లో ఎస్ఐలు కిరణ్, నాగరాజు, సంతోష్, సిబ్బంది పాల్గొన్నారు.

యువతి ఆత్మహత్య..

గంభీరావుపేట : గంభీరావుపేట మండలం ముస్తాఫనగర్‌కు చెందిన కొండాపురం నవత(21) అనే యువతి ఆత్మహత్యకు పాల్పడింది. నవత కొన్ని నెలలుగా అనారోగ్య కారణాలతో బాధపడుతోంది. తరుచూ ఫిట్స్, కడుపు నొప్పితో బాధపడుతున్న నవతను పలు ఆసుపత్రుల్లో చూపించి వైద్యం చేయించినా ఆరోగ్యం మెరుగు పడలేదు. దీంతో నవత తీవ్ర మనస్థాపంతో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ లింగమూర్తి తెలిపారు.

నేతన్న ఆత్మహత్య

గంగాధర : క్యాన్సర్ భారిన పడిన ఓ నేతన్న జీవితంపై విరక్తి చెంది బలవన్మణానికి పాల్పడిన సంఘటన ఇది. స్థానిక ఎస్సై స్వరూప్ రాజ్ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన మిట్టపల్లి రాయమల్లు (75) అనే నేత కార్మికుడు సోమవారం రాత్రి ఇంట్లో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. మూత్రాశయంలో క్యాన్సర్ గడ్డ ఏర్పడినట్టు వైద్యులు తెలుపడంతో తీవ్రంగా కలత చెందిన రాయమల్లు అఘాయిత్యానికి పాల్పడినట్టు ఎస్సై తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ఆత్మహత్యకు పాల్పడ్డ రాయమల్లు

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

● న్యాయం చేయాలంటూ మృతుడి బంధువుల ధర్నా, రాస్తారోకో

● మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు



నారాయణ మృతదేహం

హుజూరాబాద్ టౌన్: హుజూరాబాద్-జమ్మికుంట రోడ్డు పనుల్లో భాగంగా చేపడుతున్న పనులలో అజక్స్ మిక్చర్ వాహనం ద్విచక్ర వాహనాన్ని నెట్టుకుంటూ వస్తున్న వ్యక్తిని ఢీ కొట్టడంతో చికిత్స పొందుతూ మంగళవారం ఆసుపత్రిలో మృతి చెందాడు. ప్రత్యక్ష సాక్షులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సైదాపూర్ మండలం ఎక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన ఆకుబత్తిని నారాయణ (70) హుజూరాబాద్‌కు మందులు కొనేందుకు తన టీవీఎస్ ఎక్స్‌ఎల్ ఏపీ 15బీజీ1668 నంబరుపై వచ్చాడు. ఈ క్రమంలో జమ్మికుంట రోడ్‌లో గల మహాత్మగాంధీ సూపర్ బజార్ ముందు తన ద్విచక్ర వాహనాన్ని నెట్టుకుంటూ వస్తుండగా రోడ్డు పనులు చేస్తున్న అజక్స్ మిక్చర్ టీఎస్ 02ఈహెచ్ 4824 అనే వాహనం ఢీ కొట్టడంతో నారాయణకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే హోంగార్డు కుమార్ ఆటోలో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. రోడ్డు పనులలో సరైన జాగ్రత్తలు తీసుకోకుండా పనులు చేయడంతో ప్రమాదం జరిగిందని, తమకు న్యాయం చేయాలని మృతుడి బంధువులు కరీంనగర్-వరంగల్ ప్రధాన రహదారిపై అంబేద్కర్ చౌరస్తా వద్ద అరగంట పాటు ధర్నా, రాస్తారోకో చేశారు. దీంతో భారీగా వాహనాలు నిలిచాయి. సంఘటన స్థలానికి సీఐ రమణామూర్తి, ఎస్ఐ లింగారెడ్డి చేరుకొని వారికి నచ్చజెప్పి ధర్నాను విరమింపజేశారు. మృతుడి కుమారుడు రాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

● నారాయణ కుటుంబ సభ్యులకు బీజేపీ జిల్లా అధ్యక్షుడి పరామర్శ

రోడ్డు ప్రమాదంలో మరణించిన నారాయణ కుటుంబ సభ్యులను బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి ప్రభుత్వాసుపత్రిలో పరామర్శించారు. పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఏసీపీ రవీందర్‌రెడ్డితో మాట్లాడి మృతుడి కుటుంబ సభ్యులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు.

బుగ్గల శ్రీను హత్య కేసులో...నిందితులను విచారిస్తున్న పోలీసులు

గోదావరిఖని: గోదావరిఖనిలో సంచలనం సృష్టించిన బుగ్గల శ్రీను హత్య కేసులో ఆరుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని సీఐ గజ్జి కృష్ణ ఆధ్వర్యంలో విచారిస్తున్నారు. హత్యకు గల కారణాల గురించి ఆరా తీస్తున్నట్టు సమాచారం.

రియల్ ఎస్టేట్ వివాదాల్లోనే హత్య చేసినట్టు నిందితులు పేర్కొంటున్నట్టు తెలుస్తున్నది. మంగళవారం రాత్రి హత్యకు వినియోగించిన ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం. మంచిర్యాల జిల్లాలోని ఒక ప్రాంతం లో పోలీసులు ఈ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్టు తెలుస్తున్నది. ఆటో డ్రైవర్‌తో పాటు నిందితులు ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నారు. ఒకటి రెండు రోజుల్లో ఈ హత్య విషయమై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

విద్యుదాఘాతంతో రైతు మృతి

మేడిపల్లి: రంగాపూర్ గ్రామంలో బోయినిపెల్లి జగన్ మోహన్‌రావు (53) అనే రైతు విద్యుదాఘాతంతో మంగళవారం మృతి చెందాడు. జగన్ మోహన్‌రావు తన వ్యవసాయ మోటర్‌కు విద్యుత్ సరఫరా కావడంలేదని ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆఫ్ చేసి వైర్‌ను బాగు చేయడానికి స్తంభం ఎక్కాడు. స్తంభానికి విద్యుత్ సరఫరా కావడంతో షాక్ తగిలి జగన్‌మోహన్‌రావు పోలంలో పడిపోయాడు. గమనించిన చుట్టుపక్కలవారు వచ్చే సరికే జగన్‌మోహన్‌రావు మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు.



మృతుడు జగన్‌మోహన్‌రావు

చికిత్స పొందుతూ కౌలురైతు మృతి

కమాన్‌పూర్ : అప్పుల బాధ తట్టుకోలేక వారం క్రితం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ మండల కేంద్రంలోని కిష్టంపల్లెకు చెందిన కారుపాకల కనకయ్య (50) అనే కౌలు చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం మరణించాడు. కనకయ్య ఐదేళ్లుగా ఐదెకరాల భూమిని కౌలుకు తీసుకోని సేద్యం చేస్తున్నాడు. మూడెళ్లుగా పంట దిగుబడి రాక మూడు లక్షలకు పైగా అప్పయ్యాడు. అప్పు తీర్చే దారి లేక ఈనెల 22వతేదీన తన ఇంటి వద్ద పురగుల మందుతాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు కరీంనగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం మృతి చెందాడు. మృతుడికి భార్య స్వరూపా కుమారుడు మధు, కూతురు రజిత ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కళాశాల బస్సు ఢీకొని విద్యార్థికి గాయాలు

కోల్‌సిటీ: గోదావరిఖని మార్కండేయకాలనీలో మంగళవారం సాయంత్రం పాఠశాల విద్యార్థి నీలి సాయిరాంకీ(7)ని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన బస్సు(ఏపీ 15 టీసీ 3304) ఢీకొట్టింది. రాంకీని తన అత్తమ్మ కృష్ణవేణి టాలెంట్‌స్కూల్ నుంచి ఇంటికి తీసుకెళుతుండగా వేగంగా వచ్చిన బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాంకీ ఎడమకాలుకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు బస్సును వెంబడించి పట్టుకున్నారు. బాలుడిని స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేయిస్తున్నారు. బస్సును వన్‌టౌన్ పోలీసులు స్వాధీనం చేసుకుని డ్రైవర్ శ్రావణ్ కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. డ్రైవర్ మద్యం మత్తులో బస్సు నడిపి ప్రమాదానికి కారణమయ్యాడని బాలుడి తల్లి సంధ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.



గాయపడిన సాయిరాంకీ

సిరిసిల్లలో పట్టపగలు చోరీ

వ్యాపారి ఇంటి తాళాలు పగులగొట్టి రూ 7లక్షల అపహరణ

సిరిసిల్ల రూరల్ : సిరిసిల్ల పట్టణంలో పట్టపగలు దొంగలు చలరేగిపోయి ఇంటి తాళాలు పగులగోట్టి రూ 7లక్షల నగదును అపహరించుకపోయారు. పట్టణంలోని వెంకంపేట ప్రాంతానికి చెందిన పర్శవార్ జయరాం అనే వ్యక్తి వ్యాపారం చేస్తున్నాడు. మంగళవారం కుటుంబ సభ్యులతో వినాయకుడి పూజ కోసం వెళ్లారు. గమనించిన దొంగలు జయరాం ఇంట్లోకి వెళ్లి తాళాలు పగులగొట్టి బీరువాలోని రూ 7 లక్షల నగదు అపహరించారు. కొద్దిసేపటికి ఇంటికి చేరుకున్న జయరాం కుటుంబ సభ్యులు ఇంటి తాళం పగులగొట్టి ఉండటం చూసి ఆందోళన చెందిన దంపతులు ఇంట్లోకి వెళ్లి చూశారు. బీరువా తెరచి ఉండటంతో పాటు సామగ్రి చిందరవందరగా ఉండటంతో దొంగతనం జరిగినట్లుగా గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. టౌన్ సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ శేఖర్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. నిందితులు బీరువాలో ఉన్న నగదు మాత్రమే చోరీ చేశారు. అందులో ఉన్న వెండి, బంగారు ఆభరణాలను ముట్టుకోలేదు. పరిశీలించిన సీఐ క్ల్యూస్ టీంను రప్పించారు. వేలిముద్రలు సేకరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



వేలిముద్రలు సేకరిస్తున్న క్లూస్‌టీం సభ్యులు

విద్యుత్ చౌర్యానికి పాల్పడ్డ నిందితుడి అరెస్టు

గణేశ్‌నగర్: విద్యుత్ చౌర్యానికి పాల్పడ్డ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలానికి చెందిన తిప్పర్తి రవీందర్‌ను మంగళవారం రిమాండ్‌కు తరలించారు. ట్రాన్స్‌కో విజిలెన్స్ సీఐ బి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్ఐలు పీవీచారి, పర్శరాములు, పీసీ రవిలు రవీందర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

స్వప్నం..సాకారం

● రూ.71 కోట్లతో ఐదు ఎత్తిపోతల పథకాలు పూర్తి
● ధర్మపురి నియోజకవర్గంలో 12 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు



పూర్తి కావస్తున్న జైనా ఎత్తిపోతల పథకం

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: రైతుల స్వప్నం సాకారమైంది. వృథాగా పోతున్న గోదావరి జలాలు ఉపయోగంలోకి వచ్చాయి. ప్రభుత్వం చేపట్టిన ఎత్తిపోతల పథకం పూర్తి కావడంతో ఇక బీడు భూములకు సాగునీరు అందనుంది. ధర్మపురి నియోజకవర్గంలో రూ.71 కోట్లతో ఐదు ఎత్తిపోతల పథకాలు పూర్తి కాగా దాదాపు 12 వేల ఎకరాల ఆయకట్టు సస్యశ్యామలం కానుంది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన మేరకు వృథాగా పోతున్న గోదావరి జలాలను వినియోగంలోకి తేవాలన్న సంకల్పంతో వీలున్న చోట ల్లా గోదావరిపై ఎత్తిపోతల పథకాలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ధర్మపురి నియోజకవర్గంలో ఐదేళ్ల క్రితమే ఎత్తిపోతల పథకాలకు శ్రీకారం చుట్టినా అనేక అవాంతరాల మధ్య పనులు ప్రారంభం కాలేదు. దీంతో ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ ప్రత్యేక చొరవ తీసుకుని భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీష్‌రావు సహకారంతో సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. నిధులు మంజూరు చేయడంతో ఎత్తిపోతల పథకాలను వేగవంతంగా పూర్తి చేశారు. దీంతో చాలా కాలంగా సాగునీరందక వృథాగా ఉంటున్న భూములు పచ్చని పంటలతో కళకళలాడనున్నాయి.



రాయపట్నంలోని ఎత్తిపోతల పథకం

జగిత్యాల జిల్లాలోని మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, రాయికల్, బీర్‌పూర్, ధర్మపురి, వెల్గటూర్ మండలాలను ఆనుకుని గోదావరి ప్రవహిస్తోంది. యేటా వేలాది టీఎంసీల నీరు వృథాగా పోతుండడంతో గోదావరి పరివాహక ప్రాంత రైతులు సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. గోదావరి నీరు రైతులకు ఉపయోగపడేలా చేయాలని 2012లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తిపోతల పథకాలను మంజూరు చేసింది. ధర్మపురి మండలంలోని రాయపట్నం, తిమ్మాపూర్, రాజారం, జైనా, దొంతాపూర్‌తో పాటు ఎడవెల్లి ప్రాంతాల్లో ఎత్తిపోతల పథకాలు చేపట్టాలని నిర్ణయించారు. అటు అధికారులు ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపారు. కానీ అప్పటి ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిధులు విడుదల చేయకపోవడంతో పనులు నత్తనడకన సాగాయి.

ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్ ఆరు ఎత్తిపోతల పథకాల కోసం రూ.81 కోట్లు మంజూరు చేయించారు. రాయపట్నం వద్ద ఎత్తిపోతల పథకానికి రూ. 13 కోట్లు మంజూరు కాగా 1300 ఎకరాల ఆయకట్టు, తిమ్మాపూర్ ఎత్తిపోతల పథకానికి రూ.19.20 కోట్లు మంజూరు కాగా, 2300 ఎకరాల ఆయకట్టు, రాజారం ఎత్తిపోతల పథకానికి రూ.10 కోట్లు మంజూరు కాగా, 1200 ఎకరాల ఆయకట్టు, జైనా ఎత్తిపోతల పథకానికి రూ.11 కోట్లు మంజూరు కాగా, 1100 ఎకరాల ఆయకట్టు, దొంతాపూర్ ఎత్తిపోతల పథకానికి రూ.18.30 కోట్లు మంజూరు కాగా, 2 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. ఎడపెల్లి ఎత్తిపోతల పథకానికి రూ.10 కోట్లు మంజూరు కాగా పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. 2012లోనే తిమ్మాపూర్, ఎడవెల్లి గ్రామాల్లో పనులు ప్రారంభమయ్యాయి. ఆ తర్వాత జైనా, రాజారం, దొంతాపూర్, రాయపట్నం గ్రామాల్లో కూడా పనులు ప్రారంభించారు. 2014-15 సంవత్సరంలో పనులు పూర్తి చేయాలని నిర్ణయించారు.

● మంత్రి ఆదేశాలతో పనులు వేగవంతం..

ధర్మపురి మండలంలో అసంపూర్తిగా ఉన్న రాయపట్నం, తిమ్మాపూర్, జైనా, రాజారం, దొంతాపూర్, ఎడవెల్లి ఎత్తిపోతల పథకాలను పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్ సూచనల మేరకు మంత్రి హరీష్‌రావు ఈ ప్రాజెక్ట్‌లపై దృష్టి కేంద్రీకరించారు. నెల రోజుల క్రితం జగిత్యాల జిల్లాలో పర్యటించి, రోళ్లవాగు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ధర్మపురి మండలంలో పర్యటించారు. గోదావరి ఒడ్డున ఉన్న రాయపట్నం వద్ద నిర్మిస్తున్న ఎత్తిపోతల పథకాల పనులను స్వయంగా పరిశీలించారు. నత్తనడకన సాగుతుండటంతో కాంట్రాక్టర్లను, అధికారులను మందలించారు. పనుల్లో వేగం పెంచాలని, నెల రోజుల్లో పనులు పూర్తి కాకపోతే అధికారులను ఇంటికి పంపుతామని హెచ్చరించారు. అధికారులు రేయింబవళ్లు కష్టపడి కాంట్రాక్టర్ల చేత పనులు పూర్తి చేయించారు. రాజారం, జైనా, దొంతాపూర్ ఎత్తిపోతల పథకాలకు ట్రయల్‌రన్ నిర్వహించారు. రాజారం వద్ద కొంత మైనర్ రిపేర్ చేయాల్సి వచ్చింది. జైనా, దొంతాపూర్‌లో డిస్ట్రిబ్యూషన్ పైపులు కొన్ని చోట్ల అమర్చాల్సి ఉంది. దీంతో రాజారం, జైనా ఎత్తిపోతల పథకాల ప్రారంభోత్సవాలను వాయిదా వేశారు. రాయపట్నం, తిమ్మాపూర్ ఎత్తిపోతల పథకాలు పూర్తి కావడంతో మంత్రి హరీష్ రావు చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్‌తో కలిసి సోమవారం ప్రారంభించారు. రాజారం, జైనా, దొంతాపూర్‌లో నిర్మించిన ఎత్తిపోతల పథకాలను నెల రోజుల్లో పూర్తి చేయాలని మంత్రి హరీష్‌రావు ఆదేశించారు. స్వయంగా తానే నెల రోజుల తర్వాత వస్తానని, ఈ మూడు పథకాలను ప్రారంభించడంతో పాటు దమ్మన్నపేట, స్తంభంపెల్లి, వెల్గటూర్‌లో నూతన ఎత్తిపోతల పథకాలకు శంకుస్థాపన చేస్తానని హామీ ఇవ్వడంతో గోదావరి పరివాహక ప్రాంత ప్రజల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

● నీళ్లొస్తే బతుకులు బాగుపడతాయి..

\- బూరగడ్డ రాజు, రైతు, తిమ్మాపూర్



ఎత్తిపోతల పథకంతో మా ఊరిలో పంటలకు నీళ్లు వస్తున్నాయి. ఎన్నో ఏళ్లుగా సాగునీరు లేక భూములన్నీ బీడుగా మారాయి. పంటలకు నీళ్లొస్తే మా బతుకులు బాగుపడతాయి. ఎత్తి పోతల పథకం ప్రారంభంకావడం ఆనందంగా ఉంది.

● ఎత్తిపోతల పథకాలతో బీడు భూములకు సాగునీరు..

\- కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే, ధర్మపురి



ఎత్తిపోతల పథకాలతో బీడు భూములకు సాగునీరు అందనుంది. ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన వాగ్దానం మేరకు గోదావరి జలాలను వినియోగంలోకి తెస్తున్నాం. ఎత్తిపోతల పథకాలకు ప్రతిపాదనలను సీఎం దృష్టికి తీసుకుపోగానే నిధులు మంజూరు చేయడంతో సకాలంలో పనులు పూర్తి చేయగలిగాం. ఇప్పటికే ఆరు ఎత్తిపోతల పథకాలు పూర్తయ్యాయి. మరో మూడు చోట్ల ఎత్తిపోతల పథకాలకు ప్రతిపాదనలు పంపుతున్నాం. వీటి వల్ల 20 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుండటంతో ఆ భూములన్నీ సస్యశ్యామలం కానున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు హరీష్‌రావు, ఈటల రాజేందర్‌కు రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నా.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 5

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది. వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితు ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. షాపింగ్, క్రయవిక్రయాలకు అనుకూలం. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జన సంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ


రానున్న ఐదు రోజుల్లో

తేలికపాటి వర్షాలు

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: జగిత్యాల జిల్లాలో రానున్న ఐదు రోజుల్లో మోస్తారు నుంచి తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పొలాస పరిశోధనా క్షేత్రం ఏడీఆర్ డాక్టర్ ఎస్.లక్ష్మణ్ తెలిపారు. హైదరాబాద్ నుంచి అందిన సమాచారం ప్రకారం ఆకాశం మేఘావృతమై ఉంటుందని, 2-10 మి.మీ.ల వర్షం కురిసే అవకాశం ఉందని ఆయన చెప్పారు. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 29-30 డిగ్రీల సెల్సియస్ వద్ద, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 24 డిగ్రీల సెల్సియస్ వద్ద నమోదవుతాయని వివరించారు. గాలిలో తేమ ఉదయం 88-91 శాతం మేరకు, మధ్యాహ్నం 78-80 శాతం మేరకు ఉంటుందని తెలిపారు.

శ్రీరాంసాగర్‌కు వరద నీరు

● ప్రాజెక్ట్ నీటిమట్టం 29.934 టీఎంసీలు



ప్రాజెక్ట్‌లో పెరిగిన నీటిమట్టం

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌లో మళ్లీ వరద నీరు వచ్చి చేరుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో సోమవారం రాత్రి నుంచే ప్రాజెక్ట్‌లోకి నీటి ఉధృతి పెరుగుతూ వచ్చింది. మంగళవారం రాత్రి వరకు ప్రాజెక్ట్ నీటిమట్టం 29.934 టీఎంసీ(1070.50 అడుగులు)లకు చేరుకుంది. మంగళవారం తెల్లవారుజామున ప్రాజెక్ట్‌లోకి 11,578 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా, ఉదయం 6 గంటల వరకు ప్రాజెక్ట్ నీటిమట్టం 29.26 టీఎంసీ(1070.20అడుగులు)లుగా ఉంది. ఉదయం 10 గంటలకు 22,353 క్యూసెక్కులకు పెరుగగా, మధ్యాహ్నం ఒంటి గంట వరకు 22,974 క్యూసెక్కుల నీరు వచ్చింది. సాయంత్రం నుంచి కాస్త తగ్గుముఖం పట్టింది. 4 గంటలకు 18,542 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రాగా, రాత్రి 6 గంటలకు 16,642 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 90.31 టీఎంసీ (1091 అడుగులు)లు కాగా, మంగళవారం రాత్రి వరకు నీటిమట్టం 29.934 టీఎంసీ(1070.50 అడుగులు) లుగా ఉంది. గత ఏడాది ఇదే రోజున ప్రాజెక్ట్ నీటిమట్టం 36.103 టీఎంసీ(1073.40 అడుగులు)లుగా ఉంది. మొత్తం జూన్ 1 నుంచి ఇప్పటివరకు ప్రాజెక్ట్‌లోకి 21.400 టీఎంసీల నీరు వచ్చి చేరింది.

'గుర్తింపు ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి'

శ్రీరాంపూర్: సింగరేణి గుర్తింపు ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని శ్రీరాంపూర్ ఇన్‌చార్జి జీఎం సత్యనారాయణ అన్నారు. మంగళవారం జీఎం కార్యాలయంలో అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణిలోనే అతి పెద్ద ఏరియా శ్రీరాంపూర్‌లో రాబోయే ఎన్నికల ప్రభావం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. గనుల వారీగా ఓటర్ లిస్టు తయారు చేసుకుని గనుల ఆవరణలో ప్రదర్శించాలన్నారు. ఈ సమావేశంలో డీజీఎం పర్సనల్ చిత్తరంజన్‌కుమార్, ఏజీఎం(ఐఈడీ)ఫణి, ఏజీఎం(ఈఅండ్‌ఎం)రాంబాబు పాల్గొన్నారు.

ఒంటరి పోరుకు టీఎన్‌టీయూసీ నిర్ణయం

● రేవంత్‌రెడ్డి నేతృత్వంలో అన్ని ఏరియాల్లో ఎన్నికల ప్రచార కమిటీలు ● 2019 సార్వత్రిక ఎన్నికలే టార్గెట్

(ఆంధ్రజ్యోతి- మంచిర్యాల)

అక్టోబర్ 5న జరగనున్న సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో టీడీపీ అనుబంధ యూనియన్ టీఎన్‌టీయూసీ ఒంటరిగానే పోటీ చేయాలని నిర్ణయించింది. టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి నేతృత్వంలో అన్ని ఏరియాల్లో ఎన్నికల ప్రచార కమిటీలు వేయనున్నారు. గుర్తింపు ఎన్నికల్లో ఎవరితోనూ పొత్తు పెట్టుకోవద్దని నిర్ణయించుకున్నట్లు మంగళవారం టీడీపీ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ శరత్‌బాబు ఆంధ్రజ్యోతికి తెలిపారు. ఈనెల 27న హైదరాబాద్‌లో టీటీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రమణ, వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డిల అధ్యక్షతన జరిగిన యూనియన్ నాయకుల సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. సింగరేణి సంస్థ బీఐఎఫ్‌ఆర్‌లోకి వెళ్లి నష్టాల సంస్థగా మారిన సందర్భంలో చంద్రబాబు కేంద్రంతో మాట్లాడి 660 కోట్ల మారిటోరియం ఇప్పించిన విషయాన్ని కార్మికుల్లో ప్రచారం చేయాలని నిర్ణయించారు. సంస్థ లాభాల బాటలో పయనించింది, కార్మికులకు వాటా పంచింది కూడా టీడీపీ హయాంలోనే కార్మికులకు వివరించాలన్నారు. గని ప్రమాదంలో చనిపోయిన కార్మికులకు ఎక్స్‌గ్రేషియా పెంచి ఇచ్చిన ఘనత కూడా టీడీపీ ప్రభుత్వానిదే అని కార్మికులకు వివరించాలని టీడీపీ అగ్రనేతలు నాయకులకు సూచించారు. త్వరలోనే సింగరేణి విస్తరించి ఉన్న ఆరు జిల్లాల్లో రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కమిటీలు వేయాలని సమావేశంలో నిర్ణయించారు.

రేవంత్‌రెడ్డి నేతృత్వంలో పోరుకు వ్యూహం

ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఆరు జిల్లాలలో జరగనున్న సింగరేణి యూనియన్ గుర్తింపు ఎన్నికల్లో టీడీపీ అనుబంధ టీఎన్‌టీయూసీ పోటీ చేయనున్నది. 11 ఏరియాల్లో రేవంత్‌రెడ్డి పర్యటిస్తారు. టీడీపీకి చెందిన తెలంగాణ నాయకత్వమంతా సింగరేణిలో పర్యటించనుంది. 2019 సార్వత్రిక ఎన్నికలే టార్గెట్‌గా ఈ ఎన్నికలలో టీడీపీ తమ యూనియన్‌ను రంగంలో దించుతోంది.

అవకాశవాద కార్మిక సంఘాలకు బుద్ధి చెప్పాలి

● సీఐటీయూ అధ్యక్షుడు రాజారెడ్డి



జీడీకే 11వ గని గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న రాజారెడ్డి

గోదావరిఖని: సింగరేణిలో అవకాశవాద కార్మిక సంఘాలకు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్షుడు టి.రాజారెడ్డి కార్మికులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆర్జీ-1జీడీకే 11వ గనిపై గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ కార్మికుల హక్కుల రక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని తెలిపారు. ఆరో వేతన ఒప్పందంలో మూడు ఇంక్రిమెంట్లు సాధించామన్నారు. కొన్ని కార్మిక సంఘాలు వేతన ఒప్పందం విషయంలో కార్మికులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. ఈ ఎన్నికల్లో సీఐటీయూకు ఓటు వేసి గెలిపించాలని రాజిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నాయకులు మెండె శ్రీనివాస్, మల్లయ్య, రామన్న, ఆనందం, రాజేష్, కొమురయ్య, మొగిలి, చంద్రయ్య పాల్గొన్నారు.

జాతీయ సంఘాల అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలి

● టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి

శ్రీరాంపూర్: జాతీయ సంఘాలు టీబీజీకేఎస్‌పై అసత్య ప్రచారాలు చేస్తున్నారని, దీన్ని కార్మికులు తిప్పికొట్టాలని ఆ సంఘం ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం శ్రీరాంపూర్‌లోని ఎస్సార్పీ-3గని గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. ఏఐటీయూసీ గెలిస్తే వారసత్వ ఉద్యోగాలు శాశ్వతంగా రావన్నారు. సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలు పోగొట్టింది, కాంట్రాక్టీకరణకు బీజం వేసింది ఏఐటీయూసీనే అని ఆరోపించారు. 35 వేల మంది కార్మికులను గోల్డెన్ షేక్‌హ్యాండ్ పేరిట తొలగించారన్నారు. జీబులు, లారీలు, బస్సులు, సివిల్, సివిక్, స్టోర్, వర్క్‌షాప్ పనులు, పార్కులు, ఓబీ పనులు, అండర్‌గ్రౌండ్‌లో రూఫ్‌బోల్టింగ్, టబ్బులు, మిషనరీలు తదితర పనులను అవుట్‌సోర్సింగ్ పేరున ప్రైవేట్ పరం చేసేందుకు ఏఐటీయూసీ కారణమని పేర్కొన్నారు. పదో వేజ్‌బోర్డులో 50 శాతం వేతన పెరుగుదల సాధిస్తామని 20 శాతానికి వచ్చి అలవెన్సులు విస్మరించారన్నారు.

పెన్షన్ మూలధనం పేరున కార్మికుల జీతాల్లో వేల రూపాయల కోత పెడుతున్నారన్నారు. కోలిండియా యాజమాన్యాలు, కేంద్ర ప్రభుత్వానికి కొమ్ము కాస్తూ ఏడు దినాల పని విధానానికి లింకు పెట్టి 4లక్షల బొగ్గు గని కార్మికుల జీవితాలతో చెలగాట మాడుతున్నారని విమర్శించారు. త్వరలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ ద్వారా వారసత్వ ఉద్యోగాలు, బదిలీ కార్మికుల పర్మినెంట్, క్యాడర్‌స్కీం, లాభాల్లో వాటా సంక్షేమ పథకాలు తదితర వాటిని సాధించి పెడుతామన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటి నాయకులు బంటు సారయ్య, వీరభద్రయ్య, మహిపాల్‌రెడ్డి, కాశీరావు, చంద్రయ్య, లింగారావు, గోపాల్, ఫిట్ కార్యదర్శి గోప్ప, రమేష్ పాల్గొన్నారు.

మెరుగైన వేతన ఒప్పందానికి కృషి

● హెచ్ఎంఎస్ కేంద్ర ఉపాధ్యక్షుడు సత్తయ్య

గోదావరిఖని: పదో వేజ్‌బోర్డు సమావేశంలో మెరుగైన వేతన ఒప్పందం సాధించేందుకు హెచ్ఎంఎస్ కృషి చేస్తోందని ఆ యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షుడు యాదగిరి సత్తయ్య పేర్కొన్నారు. మంగళవారం ఆర్జీ-1 జీడీకే 2వ గనిపై గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ ఈ నెల 31న మెరుగైన వేతన ఒప్పందం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అలాగే కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో చిత్తశుద్ధితో పని చేశామని సత్తయ్య తెలిపారు. భూగర్భ గనుల్లో తాగునీటిని అందించామని, వెంటిలేషన్, నూతన ఎస్‌డీఎల్, ఎల్‌హెచ్‌డీ యంత్రాలు, మ్యాన్ రైడింగ్ విధానాన్ని మెరుగు పరిచామని పేర్కొన్నారు. కార్పొరేట్ స్థాయి వైద్య అందేలా కృషి చేశామని ఆయన గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో హెచ్ఎంఎస్‌ను ఆదరించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నాయకులు సత్యనారాయణ, రామస్వామి, గంగారాం, నర్సయ్య, గౌరయ్య, కోటయ్య, శ్రీనివాస్, వెంకటస్వామి, జాబుపోషం, రాజయ్య, బాలయ్య పాల్గొన్నారు.

'వారసత్వ ఉద్యోగాలు టీబీజీకేఎస్‌తోనే సాధ్యం'



కార్మికులతో మాట్లాడుతున్న టీబీజీకేఎస్ నాయకులు

మందమర్రి: సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలు టీబీజీకేఎస్‌తోనే సాధ్యమని ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ పేర్కొన్నారు. మంగళవారం మందమర్రి ఏరియాలోని కేకే-1 గనిపై కార్మికులను కలిసి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కార్మికులకు అనేక హక్కులను సాధించి పెట్టిన ఘనత తమ యూనియన్‌దే అన్నారు. గతంలో వారసత్వపు ఉద్యోగ హక్కును శాశ్వత సమాధి చేసిన జాతీయ సంఘాలకు తమను విమర్శించే అర్హత లేదన్నారు. కార్మికులకు తమ యూనియన్ అధికారంలోకి వచ్చిన తరువాతనే అనేక ప్రయోజనాలు చేకూర్చామన్నారు. స్వరాష్ట్రం కోసం 34 రోజులు సమ్మె చేసిన కార్మికులకు సమ్మెకాలం వేతనాలు ఇచ్చిన ప్రభుత్వం తమదేనన్నారు. అంతేకాకుండా తెలంగాణ ఇంక్రిమెంట్ అనేక పదోన్నతులు, తమ హయాంలోనే సాధించామని తెలిపారు. తమ యూనియన్‌పై లేనిపోని విమర్శలు చేస్తున్న జాతీయ సంఘాలకు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఓటమి భయంతోనే జాతీయ సంఘాలు కూటమిగా పోటీ చేయడానికి సిద్ధమవుతున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏరియా నాయకులు జె రవీందర్, చర్చల కమిటీ ప్రతినిధి రాజశేఖర్, కే లక్ష్మణ్, ఫిట్ కార్యదర్శి కొండల్‌రావు పాల్గొన్నారు.

ఇరుగు.. పొరుగు..

భూనిర్వాసిత కమిటీ డివిజన్ అధ్యక్షుడిగా రవీందర్

కాకతీయఖని: సింగరేణి భూనిర్వాసిత ప్రభావిత గ్రామాల సంక్షేమ సంఘం భూపాలపల్లి డివిజన్ అధ్యక్షుడిగా గడ్డిగానిపల్లికి చెందిన జాడి రవీందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు జనగాం శంకర్ తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ సింగరేణి భూనిర్వాసితుల ప్రభావిత గ్రామాల ప్రజల సంక్షేమానికి రవీందర్ చేసిన కృషిని గుర్తించి ఆయనను ఎన్నుకున్నట్లు శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో తనకు బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర కమిటీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

'పర్యావరణ పరిరక్షణకు చర్యలు'

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ఏరియాలోని ప్రజలు మొక్కలు రక్షించి పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని శ్రీరాంపూర్ ఇన్‌చార్జి జీఎం సత్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం శ్రీరాంపూర్‌లోని తాళ్లపల్లిలో పునరావాస కాలనీలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ప్రజలకు ఉచితంగా పూలు, పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఓసీపీ అధికారి కవీంద్ర, ఎస్టేట్ అధికారి సుబ్రమణ్యం, వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

'మోసపూరిత వాగ్దానాలను కార్మికులు నమ్మొద్దు'

శ్రీరాంపూర్: టీబీజీకేఎస్ నాయకుల మోసపూరిత వాగ్దానాలను కార్మికులు నమ్మొద్దని ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి ముస్కె సమ్మయ్య పేర్కొన్నారు. మంగళవారం శ్రీరాంపూర్‌లోని ఆర్కె-7గని గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. టీబీజీకేఎస్ గత మెనిఫెస్టోలో పెట్టిన ఒక్క డిమాండ్‌ను కూడా సాధించలేకపోయిందన్నారు. తెలంగాణ వాదంతో గెలుపొందిన టీబీజీకేఎస్ కార్మికులకు ఒరగబెట్టింది ఏమిలేదన్నారు.

వారసత్వ ఉద్యోగాలు శాశ్వతంగా రాకుండా చేసిన ఘనత టీబీజీకేఎస్‌కే దక్కుతుందన్నారు. వారసత్వ ఉద్యోగాల సాధించేందుకు జాతీయ సంఘాల ఆధ్వర్యంలో సమ్మెకు పిలుపునిస్తే యాజమాన్యంతో కుమ్మక్కై విచ్ఛిన్నానికి పాల్పడి కార్మిక ద్రోహులుగా మిగిలారన్నారు. అనంతరం ఏఐటీయూసీలో చేరిన వారికి కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కొట్టె కిషన్‌రావు, ఫిట్ కార్యదర్శి నెరువెట్ల మల్లేష్, మైనింగ్ నాయకులు పారుపెల్లి రాజేందర్, లక్ష్మణ్‌రావు, రేగుల శంకర్, బొల్లవేని రాములు, సారయ్య, లింగయ్య, పెద్దన్న, వీరస్వామి, బేర రవీందర్, ప్రతాప్, మేకల దాసు, కలవేన శ్యాం పాల్గొన్నారు.

'ఏఐటీయూసీ హయాంలోనే ప్రైవేటీకరణకు పునాది'



శ్రీరాంపూర్‌లో మాట్లాడుతున్న హెచ్ఎంఎస్ ఉపాధ్యక్షుడు రమేశ్

శ్రీరాంపూర్: సింగరేణి సంస్థలో ఏఐటీయూసీ హయాంలోనే ప్రైవేటీకరణకు పునాది పడిందని హెచ్ఎంఎస్ ఉపాధ్యక్షుడు పేరం రమేష్ పేర్కొన్నారు. మంగళవారం శ్రీరాంపూర్‌లోని ఓసీపీ గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సింగరేణిలో ఏఐటీయూసీ మూడు దఫాలుగా గెలిచి ఉన్న హక్కులను కూడా పోగొట్టిందన్నారు. వర్క్‌షాపులు, అంబులెన్స్‌లు ప్రైవేట్ పరం చేసి డిస్పెన్సరీలను ఎత్తివేసేందుకు కారకులయ్యారని ఆరోపించారు. ట్రేడ్స్‌మెన్లకు హెల్పర్లు లేకుండా చేసిన ఘనత ఏఐటీయూసీకే దక్కిందని ఎద్దేవా చేశారు. గనుల్లో ప్రైవేట్ కార్మికులు దిగి సపోర్టు పనులు చేయడం, ప్రైవేట్ సర్వేస్ మైనర్ యంత్రాలు తేవడం, గోల్డెన్‌హ్యాండ్ షేక్‌తో కార్మికులను తగ్గించడం, వారసత్వ ఉద్యోగాలు పోగొట్టడం లాంటివి ఏఐటీయూసీ హయాంలోనే జరిగాయన్నారు. టీబీజీకేఎస్ తెలంగాణవాదంతో గెలిచి పదవుల కొట్లాట, పైసల పంచాయితీలతోనే కాలం గడిచిపోయిందన్నారు. ముఖ్యమంత్రి షరతులు లేని ఉద్యోగాలు ఇవ్వాలని చెప్పినా టీబీజీకేఎస్ నాయకులు రాజ్యాంగ విరుద్ధ సర్క్యులర్ తెచ్చి ఉద్యోగాలు రాకుండా చేశారని విమర్శించారు. మెడికల్ అన్‌ఫిట్ల కోసం కార్మికుల వద్ద లక్షలాది రూపాయలు వసూలు చేశారని, వారసత్వ ఉద్యోగాలు వస్తే తీసుకున్న డబ్బులు ఎక్కడ తిరిగి ఇవ్వాల్సి వస్తుందోనని వారి కార్యకర్తలతోనే కోర్టులో కేసు వేయించారని ఆరోపించారు. కార్మికుల పక్షాన నిలబడి పోరాడే సంఘం హెచ్ఎంఎస్ ఒక్కటేనన్నారు. ఈ కార్యక్రమంలో ముస్కె మల్లేష్, సుధాకర్, రాజేంద్రప్రసాద్, గండి సతీష్, సత్తయ్య, ఎన్‌వీరావు, హనీఫ్, సత్యనారాయణ, మీస కొమురయ్య, ఎర్ర లచ్చన్న, అశోక్‌కుమార్, చాంద్ పాషా, బాబురావులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మంత్రి ఈటల


జగిత్యాల ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి


కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల


మంథని ఎమ్మెల్యే పుట్ట మధు


ఎమ్మెల్సీ నారదాసు


పాతూరి సుధాకర్‌రెడ్డి


చొప్పదండి జడ్పీటీసీ సాంబయ్య

రైతుల అరెస్టుపై రచ్చ

● కాంగ్రెస్, టీఆర్ఎస్ ఎమ్మెల్యేల మధ్య వాగ్వాదం
● రైతు సమన్వయ కమిటీలో రాజకీయ జోక్యంపై చర్చ
● వాడివేడిగా జడ్పీ సర్వసభ్య సమావేశం


సమావేశానికి హాజరైన జడ్పీటీసీలు

కరీంనగర్ టౌన్: కాళేశ్వరం ప్రాజెక్టు, పర్యావరణంపై ఇటీవల నిర్వహించిన ప్రజాభిప్రాయసేకరణ సందర్భంగా పెద్దపల్లిలో మాజీ మంత్రి శ్రీధర్‌బాబుతో సహా 300 మంది రైతులపై పోలీసులు కేసులు పెట్టడం జిల్లా పరిషత్‌ను కుదిపివేసింది. మంగళవారం జిల్లా పరిషత్ సమావేశమందిరంలో జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వ్యవసాయంపై చర్చిస్తున్న సమయంలో కాంగ్రెస్ జడ్పీటీసీల ఫోరం అధ్యక్షుడు, కాటారం జడ్పీటీసీ చల్లా నారాయణరెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై పెద్దపల్లిలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా భూనిర్వాసితులకు నష్టపరిహారం ఇప్పించేందుకు వచ్చిన మాజీ మంత్రి శ్రీధర్‌బాబుతో సహా వారి అభిప్రాయాన్ని తెలిపేందుకు వచ్చిన 300 మంది రైతులపై కేసులు పెట్టడం సరికాదన్నారు. వెంటనే వాటిని ఎత్తివేయించాలని, సీబీఐతో విచారణ జరిపించి వివాదానికి బాధ్యులైన వారిపై చర్య తీసుకోవాలని కోరడంతో కాంగ్రెస్, టీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం ప్రారంభమైంది. మంథని ఎమ్మెల్యే పుట్ట మధు మాట్లాడుతూ రైతులపై కేసులు నమోదు చేయలేదని, కాంగ్రెస్ కండువాలు కప్పుకొని సీఎం డౌన్..డౌన్.. టీఆర్ఎస్ డౌన్‌డౌన్ అన్న ఆ పార్టీ కార్యకర్తలపైనే కేసులు పెట్టారని అన్నారు. భూ నిర్వాసితుడు కాదు, రైతు సంఘం నాయకుడు కాదు, రైతు సమస్యలపై ఏనాడు మాట్లాడిన దాఖలాలు లేని నాయకులు పార్టీ కండువాలను కప్పుకొని ప్రజాభిప్రాయసేకరణలో గొడవ సృష్టించేందుకు రాగా పోలీసులు కేసులు పెట్టారని చెప్పారు. టీఆర్ఎస్‌కు చెందిన ఇద్దరిపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారని, వీటిపై విచారణ జరుగుతుందని ఆ తర్వాత దోషులకు శిక్ష తప్పదని అన్నారు. భూనిర్వాసితులకు నష్టపరిహారం ఇప్పించే విషయంలో ఇప్పటికే తాము నాలుగుసార్లు వారితో చర్చించి వారి అంగీకారం మేరకే నష్టపరిహారం ఇస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్న భూసేకరణ చట్టం 2013 కంటే ఎక్కువ పరిహారం జీవో 123 ద్వారా అందుతుందని, ఈ విషయంపై చర్చించేందుకు రావాలంటూ మాజీ మంత్రి శ్రీధర్‌బాబును ఆహ్వానించినా రాలేదన్నారు. ఇప్పటికైనా వేదిక ఎక్కడ ఏర్పాటు చేసిన పరిహారం విషయంలో చర్చించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, చర్చకు రావాలని కాంగ్రెస్‌కు సవాల్ విసిరారు.

కాంగ్రెస్ నాయకులకు మాట్లాడే అర్హత లేదు..: గంగుల కమలాకర్, కరీంనగర్ ఎమ్మెల్యే



కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ నరహంతక కాంగ్రెస్ నాయకులకు కేసుల గూర్చి మాట్లాడే అర్హత లేదని, వీళ్లా కేసులు గూర్చి మాట్లాడేది అంటూ మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలో ఉండగా తాను టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్నానని, అప్పుడు ఎస్సారెస్పీకి నీరు రాకుండా బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణం చేస్తుంటే అడ్డుకునేందుకు చంద్రబాబునాయుడుతో సహా తామంతా అక్కడికి వెళ్లగా మహారాష్ట్ర ప్రభుత్వం తమను అరెస్టు చేసిందన్నారు. తమ అరెస్టును నిరసిస్తూ కరీంనగర్‌లో డీసీసీ కార్యాలయం ఎదుట ఆందోళన చేసిన ప్రస్తుత డిప్యూటీ మేయర్ రమేశ్, నాయకులు ఎడ్ల అశోక్, మరో దళిత నాయకుడు కొమ్ముల కృష్ణను అరెస్టు చే యించి నాలుగు పోలీసు స్టేషన్లలో తిప్పి థర్డ్ డిగ్రీ ప్రయోగించారని, దీంతో అనారోగ్యానికి గురైన కొమ్ముల కృష్ణ మృతి చెందాడని, ఇది నరహంతక చర్య కాదా అని నిలదీశారు. థర్డ్ డిగ్రీ ప్రయోగించడాన్ని అప్పటి సీఎం రోశయ్య కూడా ఖండించారని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎమ్మెల్యేగా ఉన్న తనపైనే 14 కేసులు పెట్టించారని, కాంగ్రెస్‌కు కేసుల గూర్చి మాట్లాడే నైతికత లేదని స్పష్టం చేశారు.

వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ నాయకుల డిమాండ్


మాట్లాడుతున్న కాంగ్రెస్ జడ్పీటీసీలు

దీంతో కాంగ్రెస్ జడ్పీటీసీలు చల్లా నారాయణరెడ్డి, సదయ్య ఇతర సభ్యులేచి ఎమ్మెల్యే వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టారు. అదే సమయంలో సీఎల్పీ ఉపనేత, జగిత్యాల ఎమ్మెల్యే టి. జీవన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులను నరహంతకులుగా పేర్కొనడం సరికాదని, వెంటనే ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. భూసేకరణ 2013 చట్టంలోని మార్కెట్ విలువకు మూడు రెట్లు నష్టపరిహారం ఇవ్వాలని రైతుల పక్షాన కాంగ్రెస్ కోరితే వారే విధంగా ఆపాదిస్తూ అక్రమ కేసులు పెట్టించారని, ఎవరు నరహంతకులో చెప్పాలని నిలదీశారు. తాము అధికారంలో ఉన్నప్పటికీ తెలంగాణ కోసం పార్టీని పక్కనబెట్టి ఉద్యమంలో పాల్గొని తెలంగాణ సాధించుకున్నామన్నారు. 'తెలంగాణ ఇస్తే పార్టీకి నష్టం కలుగుతుందని తెలిసినా తెలంగాణ ప్రజల ఆకాంక్షను గౌరవించిన మేడమ్ నరహంతకురాలా' అంటూ ఎదురుదాడికి దిగారు. నేరెళ్ల ఘటనను ఉదహరిస్తూ అక్రమ ఇసుక రవాణా జరుగుతోందని, జరిగిన ప్రమాదాల్లో 14 మందిని పొట్టనబెట్టుకున్నారని, అమాయకులైన దళితులపై కేసులు బనాయించి అమానుషంగా వారిని చిత్రహింసలకు గురిచేశారని, ఒకే నంబర్‌తో 10 లారీల ద్వారా ఇసుక దందా కొనసాగిస్తున్నారని, రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదని, రాచరిక పాలన కొనసాగుతోందని ధ్వజమెత్తారు. స్థానిక పోలీసులు చేసిన చర్యలను కాంగ్రెస్‌పై ఆపాదిస్తూ నరహంతకులని ఎలా వ్యాఖ్యానించారని, వెంటనే ఎమ్మెల్యే కమలాకర్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజాక్షేత్రంలో వెళ్లి తేల్చుకుంటామని సవాల్ విసిరారు. ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి బాసటగా ఆ పార్టీ జడ్పీటీసీలు, ఎంపీపీలు కూడా వాగ్వాదానికి దిగడంతో జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ ఇక ఈ అంశాన్ని ముగించాలని సూచించారు.

ఇరు వర్గాల మధ్య వాగ్వాదం


వాగ్వాదానికి దిగిన టీఆర్ఎస్ జడ్పీటీసీలు

ఎమ్మెల్యే కమలాకర్ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని పట్టుబట్టడంతో జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ కూడా తీవ్రస్థాయిలో స్పందించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తనతో పాటుగా ఎంతో మందిపై కేసులు పెట్టి అణచివేసే ప్రయత్నం చేసిందని, నరహంతక కాంగ్రెస్ అనడంలో తప్పేముందన్నారు. తెలంగాణ బాషలో అప్పటి సమైక్య పాలకుల అరాచకాలపై మాట్లాడారంటూ బలపరచడంతో కాంగ్రెస్, టీఆర్ఎస్ నేతల మధ్య మరోసారి తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది. మంథని ఎమ్మెల్యే పుట్ట మధు జోక్యం చేసుకొని పంచాయతీ అధ్యక్ష పదవి నుంచి ఈ స్థాయికి చేరిన సీనియర్ నాయకుడు జీవన్‌రెడ్డిని మనసు నొప్పించేందుకు తాము మాట్లాడలేదని, అర్థం చేసుకోవాలని కోరడంతో వివాదం సద్దుమణిగింది. దాదాపు గంటకుపైగా ఇదే అంశంపై తీవ్ర స్థాయిలో వాగ్వాదం జరగడంతో జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ సమయాభావం వల్ల మిషన్ భగీరథ తదితర సమావేశాలు ఎం స్పందన వ్యవసాయం, విద్య, వైద్యంపైనే చర్చించి సమావేశాన్ని ముగిస్తామని ప్రకటించారు.

నామమాత్రంగా...

● వ్యవసాయం, వైద్య అంశాలకే పరిమితం ● ఇతర అంశాలపై చర్చ లేకుండానే ముగింపు ● రెండున్నర గంటల్లోనే సమావేశం పూర్తి


జడ్పీ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ

కరీంనగర్ టౌన్: ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని జడ్పీటీసీలు, ఎంపీపీలు, రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి ఈటల రాజేందర్, చీఫ్ విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పుట్ట మధు, టి.జీవన్‌రెడ్డి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్‌తోపాటు ఏడు జిల్లాలకు చెందిన అధికారులు పాల్గొన్న జడ్పీ సర్వసభ్య సమావేశం నామమాత్రపు చర్చతో ముగిసింది. మంగళవారం జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ అధ్యక్షతన ఏర్పాటుచేసిన జడ్పీ సర్వసభ్య సమావేశంలో చర్చించేందుకు కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, జగిత్యాల, వరంగల్ అర్బన్, భూపాలపల్లి, సిద్దిపేట జిల్లాలకు సంబంధించిన వివిధ అంశాలతో కూడిన వేర్వేరు ఎజెండా ఏర్పాటు చేయగా, వ్యవసాయం, వైద్యంపైనే చర్చించి మమ అనిపించారు.

● **వ్యవసాయంపై చర్చ:**

ఉదయం 11.30 గంటలకు సమావేశం ప్రారంభం కాగానే ఎజెండా అంశాల కంటే ముందు సీఎం కేసీఆర్ కరీంనగర్‌కు మెడికల్ కళాశాల మంజూరీ చేస్తామని చేసిన వాగ్దానాన్ని నెరవేర్చాలని కోరుతూ తీర్మానం చేయాలని మల్యాల జడ్పీటీసీ శోభారాణి కోరారు. అయితే ఎజెండా అంశాలపైనే ముందుగా చర్చిద్దామని, ఆ తర్వాత వాటిపై కూడా చర్చిద్దామని జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ ఎజెండాలోని మొదటి అంశం వ్యవసాయంపై చర్చకు అనుమతించారు. ఈసందర్భంగా దేశంలోని అన్ని రంగాలకు కమిటీలుండగా అత్యధికంగా ఆధారపడి జీవించే వ్యవసాయ రంగంలో రైతులకు కమిటీలు లేవని, రాష్ట్ర ప్రభుత్వం రైతు సమన్వయ కమిటీలను సెప్టెంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయిలో ఏర్పాటు చేస్తుందని జేడీఏ శ్రీధర్ తెలిపారు. రెవెన్యూ గ్రామపరిధిలో 15 మంది సభ్యులను రైతు కమిటీకి ఎంపిక చేసి, వారితో మండల, జిల్లా, రాష్ట్ర కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. టీఆర్ఎస్ జడ్పీటీసీలు తన్నీరు శరత్‌రావు, సిద్దం వేణు, సంజీవరెడ్డిలు మాట్లాడుతూ రెవెన్యూ గ్రామాలకు బదులుగా జనాభా ప్రాతిపదికన కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. రైతు సమన్వయ కమిటీల విషయంలో రాజకీయ జోక్యం లేకుండా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో సమావేశాలను నిర్వహించి రైతులే కమిటీ సభ్యులను ఎన్నుకొని పారదర్శకత ఉండేలా చూడాలన్నారు. వీటిలో రాజకీయ జోక్యం ఉండకూడదని, నామినేటెడ్ చేస్తే రాజకీయ ప్రభావం పడుతుందని కాంగ్రెస్ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. దీంతో కాంగ్రెస్, టీఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. పారదర్శకత కోసమే కేసీఆర్ రైతు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేస్తున్నారని, గతంలో కాంగ్రెస్‌హయాంలో ఆదర్శ రైతుల ఎంపికలో జరిగిన అవకతవకలకు తావుండదని టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఎదురుదాడికి దిగారు.

ఆ తర్వాత దాదాపు గంటసేపు కాళేశ్వరం ప్రాజెక్టు, పర్యావరణంపై పెద్దపల్లిలో జరిగిన ప్రజాభిప్రాయసేకరణ సందర్భంగా 300 మంది రైతులు, మాజీ మంత్రి శ్రీధర్‌బాబుపై పెట్టిన కేసులు ఎత్తివేయాలంటూ కాంగ్రెస్ జడ్పీటీసీలు చల్లా నారాయణరెడ్డి, సదస్యులు కోరడంతో కాంగ్రెస్, టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, జడ్పీటీసీ, ఎంపీపీల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది. ఆ తర్వాత వైద్యం, విద్య రంగాలపై చర్చిస్తామని జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ ప్రకటించినప్పటికీ కేవలం వైద్య రంగంపైనే చర్చించారు.

● **వైద్యంపై..:**

ఈ సందర్భంగా వేములవాడ, మల్యాల, రాయికల్ జడ్పీటీసీలు మాట్లాడుతూ కేసీఆర్ కిట్‌తో ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగాయని, అయితే అందుకు తగ్గట్టు డాక్టర్లు, సిబ్బంది లేక ఇబ్బందులు పడుతున్నందున డాక్టర్లను నియమించాలని కోరారు. జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు జమీలొద్దీన్ మాట్లాడుతూ కరీంనగర్‌లో కొత్తగా నిర్మించిన మాతాశిశు సంరక్షణ కేంద్రం చాలా బాగుందని, అక్కడ ఏ సేవల కోసం ఎక్కడికి వెళ్లాలో తెలిపే వారు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇందుకోసం హెల్ప్‌డెస్క్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు. రామడుగులోని పీహెచ్‌సీ భవనాన్ని ప్రారంభించాలని, ఆసిఫ్‌నగర్‌లో మంజూరైన పీహెచ్‌సీ భవన నిర్మాణ పనులను ప్రారంభించాలని కోరారు. అనంతరం జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ సమయాభావం, ఇతర కార్యక్రమాలుండటంతో సమావేశాన్ని ముగిస్తున్నామని, ఆర్అండ్‌బీ రోడ్లను పీఆర్ రోడ్లుగా మార్చేందుకు తీర్మానం చేద్దామని కోరుతూ సమావేశాన్ని మధ్యాహ్నం 2.30 గంటలకు ముగించారు. దీంతో ఇతర ఎజెండాలోని ఏ అంశంపైనా, సమస్యలపైనా కనీసం చర్చించే అవకాశం కూడా లేకుండా పోయిందని పలువురు ప్రజాప్రతినిధులు అసంతృప్తితో వెళ్లిపోయారు.


కాటారం జడ్పీటీసీ చల్లా నారాయణరెడ్డి


మల్యాల జడ్పీటీసీ శోభారాణి


మహాముత్తారం జడ్పీటీసీ రామిరెడ్డి


మానకొండూర్ జడ్పీటీసీ సుగుణాకర్


జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు జమీలొద్దీన్

విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం

● నాలుగు నెలల్లో ప్రభుత్వ పాఠశాలలకు కార్పొరేట్ హంగులు
● రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాలశాఖ మంత్రి ఈటల రాజేందర్

కరీంనగర్ టౌన్: రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యమిస్తోందని రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాలశాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ సమావేశమందిరంలో జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ అధ్యక్షతన జరిగిన జడ్పీ సర్వసభ్య సమావేశానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి జిల్లా పర్యటన సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లపై సమీక్ష నిర్వహించగా ఉపాధ్యాయులున్న చోట విద్యార్థులు లేరని, విద్యార్థులు ఉన్న చోట ఉపాధ్యాయులు లేరని, సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, వాటి పరిష్కారానికి నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో తరగతి గదులు, ప్రహరీ, మరుగుదొడ్ల నిర్మాణాల వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ఎమ్మెల్యేలు ఒక కోటి రూపాయలను, మంత్రిగా తాను మూడు కోట్ల రూపాయలను కేటాయించి ప్రతిపాదనలను తయారు చేయించడమన్నారు. ఆ పనులను కొన్ని పూర్తి కాగా, మిగిలిన పనులను త్వరలో పూర్తిచేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయిలో ఫర్నీచర్లు సమకూర్చేందుకు కార్పొరేట్ సంస్థల నుండి విరాళాలను సేకరించామని, నాలుగు నెలల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని పాఠశాలలకు కార్పొరేట్ స్థాయి ఫర్నీచర్‌ను సమకూర్చుతామన్నారు.


ఆగ్రహం వ్యక్తం చేస్తున్న జగిత్యాల ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

● **రూ. 10 కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రుల ఆధునీకరణ**

కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ వైద్యశాలలన్నింటిని పరిశీలించి 10 కోట్ల రూపాయలతో ఆధునీకరణ పనులు చేపట్టామని అన్నారు. కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో కూడా ప్రభుత్వ వైద్యశాలలను 30 కోట్ల రూపాయలతో ఆధునీకరిస్తామని మంత్రి ఈటల తెలిపారు. కేసీఆర్ కిట్‌తో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య ప్రస్తుతం 60 శాతానికి పెరిగాయని, అవి 70 నుంచి 80 శాతానికి పెరుగుతాయన్నారు. మల్యాలలో త్వరలోనే కొత్త పీహెచ్‌సీ మంజూరు చేస్తామని ప్రకటించారు. నిధులు లేక జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు పడుతున్న బాధలను అర్థం చేసుకున్నానని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తామన్నారు.

● **పాత జిల్లా కేంద్రాల్లో ప్రభుత్వ వైద్య కళాశాలలు**

సీఎం కేసీఆర్ ప్రకటించిన విధంగా అంచెలంచెలుగా కరీంనగర్‌తోపాటు పాత పది జిల్లాల్లో ప్రభుత్వ వైద్య కళాశాలలను ఏర్పాటు చేస్తామన్నారు. సమైక్య పాలనలో ఉస్మానియా, నిజాం వైద్యకళాశాలలు, కాకతీయ మెడికల్ కళాశాల మాత్రమే ఉండేవని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో పార్టీలకతీతంగా భాగస్వాములు కావాలని మంత్రి ఈటల పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మేలు చేసేందుకు 6 వేల 500 కోట్లతో రైతు సమన్వయ కమిటీలను గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయిలో ఏర్పాటు చేస్తుందని, ఈ కమిటీకి విశిష్ట అధికారాలు కల్పిస్తామన్నారు. రైతులను సమన్వయ పరిచే సత్తా కలిగిన వారితో ఈ కమిటీలను ఏర్పాటు చేసే ప్రయోజనముంటుందని నామినేటెడ్ చేస్తున్నామని తెలిపారు. వర్షాలు సమృద్ధిగా పడితే వచ్చే జూన్ నాటికి ఎల్లంపల్లి, మిడ్‌మానేరు పూర్తయితే వాటర్‌హబ్‌గా కరీంనగర్ మారుతుందని, చివరి ఆయకట్టుకు కూడా నీరందిస్తామని మంత్రి ప్రకటించారు.

● **రైతు సమన్వయ కమిటీలో రాజకీయాలకు తావివ్వకూడదు...**
జీవన్‌రెడ్డి, సీఎల్పీ ఉపనేత, జగిత్యాల ఎమ్మెల్యే

రాష్ట్రంలో ప్రధాన రంగమైన వ్యవసాయాన్ని అభివృద్ధి చేసి రైతులకు లాభం చేకూర్చేందుకు ప్రభుత్వం రైతు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేయడం అభినందనీయం. ఈ కమిటీల ఏర్పాటులో సభ్యులను నామినేట్ చేయడం ద్వారా రాజకీయ జోక్యం కలుగుతుంది. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ గ్రామాల్లో రైతులతో సమావేశాలు నిర్వహించి కమిటీలు వేయాలి. రైతు రుణమాఫీ క్షేత్రస్థాయిలో సరిగా జరగలేదు. జగిత్యాల నియోజకవర్గంలో యూనియన్ బ్యాంకు, ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులు నాలుగో విడత రుణమాఫీ నిధులు మంజూరు చేయలేదు.

రైతు సమస్యల పరిష్కారానికే సమన్వయ కమిటీలు: ఎమ్మెల్సీ నారదాసు

రైతు సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం రైతు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేస్తుంది. గత ప్రభుత్వాలు వ్యవసాయరంగాన్ని నిర్లక్ష్యం చేయడంతో కొందరు వ్యవసాయం వదిలి పట్టణాలకు వలసలు వెళ్లారు. వ్యవసాయాన్ని పండుగ చేయాలనేదే టీఆర్ఎస్ లక్ష్యం. కుల, మతాలకతీతంగా భూమి ఉన్న రైతులతోనే ఈ కమిటీలు ఏర్పడతాయి. ఇందుకు పార్టీలకతీతంగా సహకరించాలి.

యాసంగిలో చివరి ఆయకట్టుకు నీరందించాము..: ఎమ్మెల్యే గంగుల

రాష్ట్ర మంత్రి ఈటల రాజేందర్ జిల్లాలో వాటర్ కమిటీలను ఏర్పాటు చేసి ఎమ్మెల్యేలతో సమన్వయం చేయడంతో యాసంగి పంటకు డి-83,డి-86 కెనాల్ల ద్వారా చివరి ఆయకట్టుకు కూడా నీరందించగలిగాం. సకాలంలో రైతులకు నీరు, కరెంటు ఇవ్వడంతో రైతులు సంతోషంగా ఉన్నారు. రైతు సమన్వయ కమిటీలను రెవెన్యూ గ్రామ పరిధిలో 15 మందితో ఏర్పాటు చేస్తామని జీవోలో పేర్కొన్నారు. కరీంనగర్ నియోజకవర్గ పరిధిలోని కొత్తపల్లి మండలంలో 12 రెవెన్యూ గ్రామాలున్నాయి. మిగిలిన ముగ్గురిని ఎలా ఎన్నుకోవాలో విషయంపై స్పష్టత ఇవ్వాలి. మల్కాపూర్, లక్ష్మీపూర్ రెండు రెవెన్యూ గ్రామాలైనా ఒకటే గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నాయి. ఇక్కడ కమిటీ సభ్యులెంతమంది ఎన్నుకోవాలి. ఈ కమిటీల్లో మూడో వంతు మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలి. కరీంనగర్ మండలంలో మహిళా రైతులు లేరు.


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఈటల రాజేందర్

రాజకీయ అవినీతి పూర్తిగా తగ్గింది: మంథని ఎమ్మెల్యే పుట్ట మధు

టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయ అవినీతి పూర్తిగా తగ్గింది. ఈ విషయాన్ని సర్వేలు కూడా వెల్లడిస్తున్నాయి. రైతు సమన్వయ కమిటీల ఏర్పాటు పూర్తిగా పారదర్శకంగా ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలతో గ్రామాల్లో రేషన్ డీలర్లు, ఇసుక స్మగ్లర్లు, బెల్లం విక్రయించి గుడుంబాకు సహకరించేవారు భయాందోళనలకు గురవుతున్నారు.

కేంద్ర నిధుల కోసం ఢిల్లీకి తీసుకెళ్లండి: జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ



కేంద్ర, రాష్ట్రాల నుంచి నిధులు రాకపోవడంతో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక జడ్పీటీసీలు, ఎంపీపీలు ఆవేదన చెందుతున్నారు. జిల్లా పరిషత్ నిధులు లేక కాగితపు పులిగా మారింది. మంత్రి చొరవ చూపి కేంద్రం నుంచి నిధులు ఇప్పించేందుకు మమ్మల్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి. జడ్పీకి గతంలో సంవత్సరానికి సీఆర్జీ, స్పాంటెచ్యుటీ, ఇతరత్రా నిధుల ద్వారా 135 నుంచి 140 కోట్లు వచ్చేవి. వాటితో జడ్పీటీసీలు, ఎంపీపీలు అభివృద్ధి పనులు చేసేవారు. ఇప్పుడు అవి రావడం లేదు.

చిట్టీల్స్

తాతయ్య కోసం.. ఓ యాప్



ఓ పదహారేళ్ల అమ్మాయి.. తన తాతయ్య కంటి సమస్యను చూడలేక .. దాని గురించి తెలుసుకోవడం మొదలుపెట్టింది. ఆ సమస్యను పరిష్కరించే పనిలో భాగంగా పరిశోధన మొదలుపెట్టింది. ఎంతోమంది పేదవాళ్లు, వృద్ధులు 'డయాబెటిక్ రెటినోపతి'తో బాధపడుతున్నారని తెలుసుకుని బాధపడింది.ఆ వ్యాధిని నిర్ధారించేందుకు 'ఐ అగ్నోసిస్' (eyeagnosis) అనే ఓ యాప్‌ను కనిపెట్టింది. మీట్ అవర్ తెలుగమ్మాయి కావ్య కొప్పరపు.

క్లిక్ అండ్ ఫైండ్



కావ్య కొప్పరపు తన ఇంటర్ మొదటి సంవత్సరం(2016) పూర్తి చేసుకుని, వేసవి సెలవుల్లో తాతయ్య ఇంటికి వచ్చింది. వాళ్ల తాతయ్యకు 2013లో 'డయాబెటిక్ రెటినోపతి' ఉన్నట్లు తెలిసింది. 'ఈ వ్యాధి కారణంగా రెటినాలోని రక్తనాళాలు దెబ్బతింటాయి. అంతేకాదు ఆ వ్యాధి ముదిరితే పూర్తిగా చూపు కోల్పోయే ప్రమాదం కూడా ఉంది. తన తాతయ్యకు వచ్చిన జబ్బు గురించి కావ్య తెలుసుకోవడం మొదలుపెట్టింది. ప్రపంచవ్యాప్తంగా 415 మిలియన్ ప్రజలు డయాబెటిస్‌తో బాధపడుతున్నారని, అందులో 25 శాతం మందికి 'రెటినోపతి' వచ్చే అవకాశం ఉందని తెలుసుకుంది. ఎక్కువమంది పేదలు, వృద్ధులే ఈ వ్యాధి బారినపడుతున్నారు. రెటినోపతి వచ్చిందో, రాలేదో తెలుసుకోవడానికి ఎంతో ఖర్చవుతుంది. ఆర్థిక సమస్యల కారణంగా చాలామంది ఈ వ్యాధి నిర్ధారించుకోలేక అంధులుగా మారుతున్నారనే విషయం కావ్యకు బోధపడింది. అందుకే 'ఐ అగ్నోసిస్' అనే యాప్‌ను రూపొందించింది. రెండు గంటల్లో నిర్ధారించే 'రెటినోపతి' వ్యాధిని ఈ యాప్ ఆధారంగా కేవలం కొన్ని నిమిషాల్లోనే చెప్పొచ్చు. త్రీడీ లెన్స్ కలిగిన 'ఐ అగ్నోసిస్' యాప్ కంటిని ఫొటో తీయడం ద్వారా 'రెటినోపతి' ఉందో, లేదో ఈజీగా తెలుసుకోవచ్చు. ఈ యాప్ తయారు చేయడంలో కావ్య తమ్ముడు నియంత్, క్లాస్‌మేట్ జాంగ్ సహకారం అందించారు. అమెరికాలోని న్యూయార్క్‌లో గత నెలలో జరిగిన 'ఓ రియాలిటీ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కాన్ఫరెన్స్'లో ఈ ప్రాజెక్టు గురించి కావ్య వివరించింది.

పదహారేళ్ల కావ్య చక్కగా చదువుకుంటోంది. ప్రశాంతత కోసం పాటలు వింటుంది, తన ఆనందం కోసం పియానో ప్లే చేస్తుంది. ఇతరులకు సాయం చేయాలనే తపనతో ఓ స్వచ్ఛంద సంస్థను నడిపిస్తోంది. బాలికలు, స్త్రీలకు కంప్యూటర్ స్కిల్స్ పెంపొందించాలనే ఉద్దేశంతో 'గర్ల్స్ కంప్యూటింగ్ లీగ్' పేరుతో ఓ ఇన్‌స్టిట్యూట్‌ను ప్రారంభించింది. పేదపిల్లలకు 'కోడింగ్ వర్క్‌షాప్స్' కూడా నిర్వహిస్తోంది.



'నేను ఎంతో మంది కంటి డాక్టర్లు, నిపుణులతో పాటు పాథాలజిస్ట్స్, బయోకెమిస్ట్స్, ఎపిడెమియోలజిస్ట్స్, న్యూరో సైంటిస్ట్‌లను సంప్రదించాను. వారి సలహాలు, సూచనలు తీసుకున్నాను. గూగుల్‌లో కూడా ఎంతో శోధించాను. చివరగా అనుకున్నది సాధించాను. నాకెంతో సంతోషంగా ఉంది.'


- కావ్య

'కావ్య అద్భుతం చేసింది. తాను రూపొందించిన ఈ యాప్ ఎంతోమందికి ఉపయోగపడుతుంది. ఇప్పుడున్న నిర్ధారణ చికిత్సలన్నింటి కన్నా దీంతో వ్యయం చాలా తక్కువ అవుతుంది. ప్రాసెస్ కూడా చాలా తేలిక. ఎంతోమంది నిపుణులు చేయలేని పని ఈమె చేసి చూపించింది. కావ్యకు నా అభినందనలు.'


- హెజ్ మాన్సిక్ (అమెరికాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌లో విజువల్ డిసీజ్ ఎక్స్‌పర్ట్)

ఔనా!

నెమళ్లలో మగవాటిని 'పీకాక్', ఆడవాటిని 'పీహెన్', పిల్లను 'పీచిక్', గుంపును 'పార్టీ' అంటారు.



దారి కనుక్కోండి



చెప్పగలరా?


జారులో ఉన్నా కానీ
పోరులో లేను
తీపిలో ఉన్నా కానీ
తాపిలో లేను
ప్రాయంలో ఉన్నా కానీ
ప్రాణంలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?



అరటిపండ్లు సూర్యుని దిశగా పెరగటం వల్ల వంకరగా ఉంటాయట!

చుక్కలు కలపండి



జవాబులు

చెప్పగలరా? : జాతీయం
జంతర్‌మంతర్ : 1. రాజకీయం 2. అత్యున్నతం 3. అవినీతి 4. వర్తమానం
జంబ్లింగ్ వర్డ్స్ : 1. BLOW/ BOWL 2. LORD 3. LAMP/PALM 4. TALL

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off, it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

నవ్వుల్ నవ్వుల్

డిశ్చార్జ్ అయి వెళ్లిపోతున్న పేషెంట్‌తో
డాక్టర్: ఇప్పుడు తేలిగ్గానే అనిపిస్తోందా?
రోగి: (పర్సు తడుముకుంటూ): హా... చాలా తేలిగ్గా అనిపిస్తోంది.

సూక్తి

పని చేసేటప్పుడు.. ఆలోచన పని మీదే ఉండాలి. ఫలితం మీద కాదు.

రంగులు వేయండి



పదాలు గుర్తించండి

shoe	
duck	
doll	
globe	
block	
green	

x	k	c	o	l	b
l	n	e	e	r	g
l	g	l	o	b	e
o	q	n	c	w	c
d	n	s	h	o	e
u	w	k	c	u	d

జంబ్లింగ్ వర్డ్స్


1. BWLO ► ....
2. LDOR ► ....
3. ALPM ► ....
4. TLAL ► ....

జంతర్ మంతర్

1. రాయంజకీ ► ....
2. అన్నతంత్యు ► ....
3. నీఅతివి ► ....
4. నంవమార్త ► ....

"పెళ్ళిచూపులు" ఫేమ్ "విజయ్ దేవరకొండ" నటించిన **YOUTHFUL ENTERTAINER**

SUPER HIT... నేడే చూడండి



శ్రీమయూరి 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15

తారకరామ - కాచిగూడ 10.45,2.15,5.45,9.15
సత్యం - అమీర్‌పేట్ 11.30,2.30,6.30,9.30
వైజయంతి - నాచారం 10.45,2.00,5.45,9.00
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45
ALANKAR **అలంకార్** - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

గణేష్ ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00 Fully Renovated with 2K Projectionతో గొప్ప ప్రారంభ చిత్రం

PRASADS ఎ/సి - 9.15,10.30,12.45,4.00, 6.45,10.15 బిగ్‌స్క్రీన్: 7.30PM
PVR INORBIT MALL 10.00,10.55,1.25,4.45,7.05,11.00
PVR RK COMPLEX బంజారాహిల్స్ 10.15,4.00,7.10,11.10
PVR CENTRAL MALL పంజాగుట్ట 10.00,1.10,4.40,7.55,11.00
PVR FORUM MALL 10.00,11.00,12.45,3.45,4.15,6.45,7.15,10.20,11.00
INOX GVK 10.25,12.50,3.55,6.10,7.15,10.00
INOX 10.05,1.45,3.35,6.10,9.50

Cinemax AMEERPET అమీర్‌పేట్ 10.00,1.50,7.20,10.55
Cinemax SHAMEERPET శామీర్‌పేట్ 10.05,1.40,4.25,10.50
Cinépolis KUKATPALLY 10.30,1.30,4.30,7.20,10.30
Cinépolis CCPL MALKAJGIRI 10.10,12.20,1.35,4.10,7.00,10.10
Cinépolis ATTAPUR 10.10,12.20,1.35,4.10,7.00,10.10
TIVOLI SECUNDERABAD 10.00,1.25,4.10,7.20,10.45
Cine Planet 9.50,1.25,4.05,7.15,10.35
దిల్‌సుఖ్‌నగర్ 10.00,4.00,7.30,11.00

ఇ.సి.ఐ.ఎల్ రోడ్ 10.45,2.00,5.45,9.00
ASIAN 9.50,1.15,4.00,7.05,10.15,10.30
ASIAN CINEPRIDE మూసాపేట్ - 11.30,2.30,6.30,9.30
ASIAN MULTIPLEX 9.50,1.15,4.05,7.15,10.45
ASIAN 10.00,1.25,4.10,7.00,10.30
ASIAN RADHIKA 9.50,1.25,4.00,7.00,10.35
ASIAN దిల్‌సుఖ్‌నగర్-10.45,2.15,5.45,9.15

Cinetown మియాపూర్ - 10.45,2.15,5.45,9.15
BVK MULTIPLEX ఎల్.బి.నగర్ - 10.30,1.15,4.30,7.15,10.45
ASIAN SHAH SHAHENSHAH చింతల్ - 10.45,5.45,9.30
ASIAN హన్మకొండ 9.50,1.00,4.10,7.00,10.30
GEETHA ASIAN నిజామాబాద్ 9.50,1.15,4.00,7.25,10.45
ప్రతీమ మల్టీప్లెక్స్ - కరీంనగర్
ఎస్2 సినిమాస్ ఎ/సి - వరంగల్

శ్రీలక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్ 11.45,3.00,6.45,10.00
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.15,2.30,6.15,10.00
సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి/శ్రీలత కాంప్లెక్స్ - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
శ్రీరామా - బహదూర్‌పుర 11.15,2.30,5.45,9.00
స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 10.45,2.15,5.45,9.15
BRహైటెక్ - మాదాపూర్ 11.00,2.45,6.00,9.45
విమల్ ఎ/సి - బాలానగర్ 10.45,2.15,5.45,9.15

ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 10.45,2.00,5.45,9.00
గెలాక్సీ 70 ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.006.00,9.00
ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30
శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,9.00
INIARA CINEMAS **రామకృష్ణ** 70 ఎ/సి - అబిడ్స్ 11.00,2.30

శ్రీసాయిపూజ - సూరారం 11.00,2.00,6.00,9.00
MUKTA A2 **రామకృష్ణ** 35 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 6.00,9.15
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.15,6.00,9.15
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి ఎ/సి - ఐడిఎంబొల్లారం 11.00,2.00,6.00,9.00
రంగా ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
సుష్మ ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
కళ్యాణి ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

దేవి 70 ఎ/సి - వరంగల్
నర్తకి 70 ఎ/సి - ఖమ్మం
నటరాజ్ - ఆదిలాబాద్
రాజా ఎ/సి - కరీంనగర్
గంగినేని ఎ/సి - మెదక్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల - సిసిసి క్రాస్ రోడ్స్

శ్రీనివాస ఎ/సి - జగిత్యాల
రాజేష్ ఎ/సి - గోదావరిఖని
లక్ష్మి 70 ఎ/సి - సిరిసిల్లా
హరిహర ఎ/సి - జమ్మికుంట
సాయికృష్ణ ఎ/సి - మెట్‌పల్లి
కిన్నెర 70 ఎ/సి - కోరుట్ల
నటరాజ్ - హుజూరాబాద్
మహేశ్వరి - కొత్తగూడెం

శాంతి ఎ/సి - పాల్వంచ
విజయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామ ఎ/సి - ఇల్లందు
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్
సత్యభాస్కర్ - మణుగూరు
వాసవి ఎ/సి - మధిర
సితార ఎ/సి - సంగారెడ్డి

శ్రీనివాస ఎ/సి - నర్సాపూర్
మహేశ్వరి - సదాశివపేట్
యాదగిరి ఎ/సి - గజ్వేల్
బృందావన్ ఎ/సి - వనపర్తి
సాయిబాబా - షాద్‌నగర్
సత్యలక్ష్మి ఎ/సి - అచ్చంపేట్
నవరంగ్ ఎ/సి - గద్వాల్
శ్రీరామ - నాగర్‌కర్నూల్

మనోహర్ - నారాయణ్‌పేట్
శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
వెంకటేశ్వర - కొల్లాపూర్
పార్థసారథి - కల్వకుర్తి
భువనేశ్వరి ఎ/సి - ఐజా
రఘునాథ - దేవరకద్ర
రాఘవేంద్ర - మక్తాల్

వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్
ముకుంద్ ఎ/సి - మేడ్చల్
శ్రీనివాస ఎ/సి - కోదాడ
నవ్య ఎ/సి - సూర్యాపేట
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
శ్రీనివాస - చౌటుప్పల్
దేవి ఎ/సి - నిజామాబాద్

ప్రియా ఎ/సి - కామారెడ్డి
బృందావన్ - ఆర్మూర్
శైలజా ఎ/సి - వికారాబాద్
శాంతమహల్ - తాండూర్
లక్ష్మి ఎ/సి -శంకర్‌పల్లి
మణికంఠ ఎ/సి - చేవెళ్ళ
స్వర్ణ కళామందిర్ - జనగాం
Fully Renovated with 2K Projection with Luxury seats
భవాని ఎ/సి - ఖాజీపేట్

రాంరాజ్ - నర్సంపేట్
ఆనంద్ - భూపాల్‌పల్లి
వెంకటరామ - మహబూబాబాద్
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
లక్ష్మి 70 ఎ/సి - మర్రిపెడ
కాకతీయ - పరకాల
సందీప్ ఎ/సి - గంగావతి
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి

యాదగిరి ఎ/సి - గజ్వేల్
సంగీత 70 ఎ/సి - పెద్దపల్లి
మహేశ్వరి ఎ/సి - ఆర్మూర్
శ్రీనివాస ఎ/సి - భీంగల్
రాజశ్రీ 70 ఎ/సి - రాయకల్
శ్రీదేవి 70 ఎ/సి - చర్ల
వెంకటేశ్వర - తిరుమలగిరి

ప్రేమికుడే సైనికుడయితే జయ జానకి నాయకుడవుతాడు **విజయవంతమైన 3వ వారం**



సంధ్య 35 -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 2.15PM

SVC **సంగీత** - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

PVR FROUM MALL - 2.00PM
INOX ఎ/సి - 1.35, 4.25,10.15PM
ASIAN MULTIPLEX - 4.40PM
ASIAN - 1.40,7.30
ASIAN RADHIKA - 7.40PM
ASIAN CINE - 10.40, 1.40,7.25PM
Cine Planet - 1.20
MULTIPLEX SVK - 10.15PM
GEETHA ASIAN ఎ/సి - 1.40, 4.30,7.40PM
T 11.15,6.15
ASIAN - 10.40, 4.30,10.25PM
SVC - 4.30,10.25
- 12.10, 3.15,6.25,9.40

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

శ్రీకృష్ణ - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

లక్ష్మి - శంషాబాద్ 11.30,2.15,6.30,9.15

వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
S2 సినిమా - వరంగల్
అశోక - హన్మకొండ
ముకుంద్ - మహబూబాబాద్
SVC కృష్ణ K.M - జనగాం
ఆరవింద్ - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
అశ్విని కళామందిర్ - తొర్రూర్

ఖమ్మం
శ్రీ తిరుమల - ఖమ్మం
పూర్ణ ఎ/సి - కొత్తగూడెం
గోపాలకృష్ణ - భద్రచలం
శ్రీనివాస ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
లలిత ఎ/సి - ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
వెంకటదుర్గా - అశ్వరావుపేట

కరీంనగర్
శివ ఎ/సి - కరీంనగర్
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ - జగిత్యాల
నటరాజ్ - సిరిసిల్లా
అన్నపూర్ణ - హుజూరాబాద్
అన్నపూర్ణ - జమ్మికుంట
శ్రీరాజరాజేశ్వరి - వేములవాడ

నిజామాబాద్
లలిత మహల్ - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర - బాన్సువాడ
రాజారమేష్ - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
పరమేశ్వరా - షాద్‌నగర్
శ్రీరామా ఎ/సి - వనపర్తి
శ్రీనివాస ఎ/సి - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరామ్ - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
భవాని ఎ/సి - కొత్తకోట
నేషనల్ ఎ/సి - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
శివసాయి ఎ/సి - ఐజా

నల్గొండ
నటరాజ్ ఎ/సి- నల్గొండ
రాఘవ - మిర్యాలగూడ
శకుంతల ఎ/సి - కోదాడ
ఓంకార్ - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
వెంకటేశ్వర - దేవరకొండ

ఆదిలాబాద్
నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
వెంకటేశ్వర - కాగజ్‌నగర్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి

మెదక్
శ్రీనివాస ఎ/సి - సిద్దిపేట
నటరాజ్ - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట
అనురాగ్ - జహీరాబాద్
సంతోష్ ఎ/సి - గజ్వేల్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్

రంగారెడ్డి
చంద్ర ఎ/సి - తాండూర్
శారద ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ల
సినీమ్యాక్స్ - వికారాబాద్

రాయచూర్
చంద్రహాస్ - గంగావతి

సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



వరంగల్
లక్ష్మణ్ 70 ఎ/సి - వరంగల్
అశోక 70 ఎ/సి - హన్మకొండ
భవాని 70 ఎ/సి - కాజీపేట
రామ్‌రాజ్ 70 ఎ/సి - నర్సంపేట్
శ్రీనివాస - మహబూబాబాద్
ఆనంద్ 70 ఎ/సి - భూపాలపల్లి
కాకతీయ 70 ఎ/సి - పరకాల
దేవి 70 ఎంఎం ఎ/సి - జనగాం
వెంకటేశ్వర 70 ఎ/సి - తొర్రూర్
శాంతి 70 ఎ/సి - మర్రిపెడ
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
తిరుమల 70 ఎ/సి - ములుగు
శ్రీలక్ష్మి 70 ఎ/సి - డొర్నకల్
మెహర్‌రంగ ఎ/సి - పసర
సూర్య కళామందిర్ ఎ/సి- నెక్కొండ
బాలాజీ 70 ఎ/సి - చేర్యాల
తిరుమల 70 ఎ/సి - పాలకుర్తి
నారాయణ 70 ఎ/సి - హసన్‌పర్తి
మోహన్ 70 ఎ/సి - కేసముద్రం

ఖమ్మం
శ్రీనివాస 70 ఎ/సి - ఖమ్మం
ఆదిత్య 70 ఎ/సి - ఖమ్మం
విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం
పరమేశ్వరి ఎ/సి- కొత్తగూడెం
వేణుగోపాల్ ఎ/సి- పాల్వంచ
ఉదయ్‌భాస్కర్ ఎ/సి- భద్రాచలం
సాయిబాలాజీ ఎ/సి - సత్తుపల్లి
శ్రీనివాస 70 ఎ/సి - సత్తుపల్లి
సీతారామ ఎ/సి - ఇల్లందు
వెంకటదుర్గా ఎ/సి- అశ్వారావుపేట్
లక్ష్మి శ్రీనివాస ఎ/సి- మధిర
వాసవి 70 ఎ/సి - మధిర
సత్యభాస్కర్ ఎ/సి - మణుగూర్
వాసవి 70 ఎ/సి - వైరా
నరసింహా ఎ/సి - ఎన్కూర్
రఘు పిక్చర్ ప్యాలెస్ - చెర్ల
బాలాజీ 70 ఎ/సి - దమ్మపేట్
జగదాంబ ఎ/సి- వెంకటాపురం
శివం 70 ఎ/సి - సారపాక
దుర్గా 70 ఎ/సి - బోనకల్

కరీంనగర్
తిరుమల ఎ/సి - కరీంనగర్
మమత 70 ఎ/సి - కరీంనగర్
శ్రీరామ 70 ఎ/సి - జగిత్యాల
శ్రీనివాస ఎ/సి - గోదావరిఖని
నటరాజ్ 70 ఎ/సి - సిరిసిల్లా
అన్నపూర్ణ ఎ/సి - జమ్మికుంట
శ్రీనివాస 70 ఎ/సి - పెద్దపల్లి
శివరమకృష్ణ ఎ/సి - వేములవాడ
కిన్నెర 70 ఎ/సి - కోరుట్ల
నటరాజ్ ఎ/సి - హుజురాబాద్
రాజశ్రీ 70 ఎ/సి - రాయకల్
వెంకటేశ్వర కళామందిర్ - హుస్నాబాద్
అన్నపూర్ణ 70 ఎ/సి - ముల్కనూర్
శ్రీనివాస ఎ/సి - చొప్పదండి
సారథి కళామందిర్ - కమలాపూర్

నిజామాబాద్
నటరాజ్ ఎ/సి - నిజామాబాద్
దర్శన్ డీలక్స్ ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర ఎ/సి - బోధన్
వెంకటేశ్వర ఎ/సి - ఆర్మూర్
మహేశ్వరి ఎ/సి - బాన్సువాడ
సుదర్శన్ 70 ఎ/సి - భీంగల్
లక్ష్మి 70 ఎ/సి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర 70 ఎ/సి - పిట్లం
వెంకటేశ్వర 70 ఎ/సి - దర్పల్లి
కృష్ణ 70 ఎ/సి - నందిపేట్
పరమేశ్వరి ఎ/సి - బిచ్‌కుంద
రామ్‌ప్రతాప్ ఎ/సి - నాగిరెడ్డిపేట

మహబూబ్‌నగర్
వెంకటేశ్వర ఎ/సి - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - మహబూబ్‌నగర్
సాయిరాజా ఎ/సి - షాద్‌నగర్
వెంకటేశ్వర 70 ఎ/సి - వనపర్తి
శ్రీనివాస 70 ఎ/సి - గద్వాల్
శ్రీరమణ 70 - నాగర్‌కర్నూల్
సాయిరామ్ ఎ/సి - అచ్చంపేట్
మనోహర్ ఎ/సి - నారాయణపేట్
శ్రీదేవి 70 ఎ/సి - కొత్తకోట
వెంకటరమణ ఎ/సి - జడ్చర్ల
వెంకటేశ్వర ఎ/సి - ఆమన్‌గల్
వెంకటరమణ ఎ/సి - మక్తల్
వెంకటేశ్వర ఎ/సి - కొల్లాపూర్
అశోక ఎ/సి - కల్వకుర్తి
శివసాయి 70 ఎ/సి - ఐజా
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - కోస్గి
వెంకటేశ్వర 70 ఎ/సి - పెబ్బేరు
హైటెక్ 70 ఎ/సి - ఆత్మకూరు
సత్యనారాయణ ఎ/సి- మద్దూరు
రాఘవేంద్ర ఎ/సి- దేవరకద్ర
శ్రీనివాస 70 ఎ/సి - కడ్తాల్

నల్గొండ
పివిఎన్ సినీమ్యాక్స్ - నల్గొండ
వెంకటేశ్వర 70 ఎ/సి - మిర్యాలగూడ
సాయికృష్ణ 70 ఎ/సి - కోదాడ
వసుంధర ఎ/సి - భువనగిరి
కిషోర్ 70 ఎ/సి - సూర్యపేట
మనోజ్ 70 ఎ/సి - దేవరకొండ
శ్రీనివాస 70 ఎ/సి - హుజూర్‌నగర్
అంజిరెడ్డి 70 ఎ/సి - చౌటుప్పల్
అచ్చిరెడ్డి 70 ఎ/సి - హాలియా
సుజన విమ్యాక్స్ ఎ/సి - చిట్యాల
మల్లీశ్వరి ఎ/సి - తిరుమలగిరి
లక్ష్మి ఎ/సి - యాదగిరిగుట్ట
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - మాల్
వెంకట్రామ ఎ/సి - నేరేడుచర్ల
వెంకటేశ్వర ఎ/సి - వలిగొండ
సత్యనారాయణ ఎ/సి - చండూరు
సాయిరామ్ ఎ/సి - పోచంపల్లి
తార 70 ఎ/సి - మోత్కూర్
ఆనంద్ రాయల్ ఎ/సి - దిండి

ఆదిలాబాద్
నటరాజ్ డీలక్స్ ఎ/సి - ఆదిలాబాద్
వెంకటేశ్వర ఎ/సి - మంచిర్యాల
మయూరి ఎ/సి - మంచిర్యాల
రామకృష్ణ ఎ/సి - బెల్లంపల్లి
తిరుమల 70 ఎ/సి - నిర్మల్
కమల 70 ఎంఎం ఎ/సి - భైంసా
వెంకటరమణ - సిరిపూర్‌ఖాగజ్‌నగర్
లక్ష్మి 70 ఎ/సి - ఖానాపూర్
తిరుమల - సి.సి.సి శ్రీరాంపూర్
వెంకటేశ్వర - కమాన్‌పూర్

మెదక్
సాగర్ డీలక్స్ ఎ/సి - మెదక్
అనురాగ్ ఎ/సి- జహీరాబాద్
వెంకటేశ్వర ఎ/సి - సిద్దిపేట
నటరాజ్/రుక్మిణి - సంగారెడ్డి
సాయి డీలక్స్ - నర్సాపూర్
వెంకటేశ్వర ఎ/సి - నారాయణఖేడ్
వెంకటేశ్వర ఎ/సి - జోగిపేట
సంతోష్ - రామాయంపేట్
శ్రీనివాస 70 ఎ/సి - దుబ్బాక
వెంకటేశ్వర ఎ/సి - తూప్రాన్

రంగారెడ్డి
లక్ష్మి 70 ఎ/సి - తాండూర్
సినీమ్యాక్స్ ఎ/సి - వికారాబాద్
సాయికృష్ణ 70 ఎ/సి - పరిగి
సాయిబాబా ఎ/సి - శంకర్‌పల్లి
మణికంఠ ఎ/సి - చేవెళ్ల

సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
అడ్వాన్స్ బుకింగ్ ఇవ్వబడును

భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL మల్టీప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ ఎ/సి - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
తాళ్లూరి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN రాధిక మల్టీప్లెక్స్ ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
ASIAN షా షహెన్‌షా ఎ/సి - చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రతీమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

సత్యం ఎ/సి - అమీర్‌పేట్
వైజయంతి ఎ/సి - నాచారం
మంజు ఎ/సి - సికింద్రాబాద్
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
విమల్ ఎ/సి - బాలానగర్
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
అంబ ఎ/సి - మెహిదీపట్నం
విజేత 70 ఎ/సి - బోరబండ
సంపూర్ణ ఎ/సి - వనస్థలిపురం
సాయిరంగ ఎ/సి - మియాపూర్
ముక్తా ఎ2 రామకృష్ణ 35 - అబిడ్స్
BRహైటెక్ - మాదాపూర్
శ్రీదేవి ఎ/సి - ఆర్.సి పురం
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ

మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట్
శివశక్తి 70 ఎ/సి - కాప్రా
ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్
కుమార్ ఎ/సి - కాచిగూడ
సెలెక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం
గెలాక్సి ఎ/సి - టోలిచౌకి
సంగీత్ ఎ/సి - ఆర్.సి.పురం
గోకుల్ ఎ/సి - ఎర్రగడ్డ
నాగేంద్ర ఇంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
శ్రీరామా ఎ/సి - బహదూర్‌పుర
ముకుంద్ 70 ఎ/సి - మేడ్చల్
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
సంతోష్ ఎ/సి - ఇబ్రహింపట్నం

కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి
నర్తకి 70 ఎ/సి - అల్వాల్
శివరంజని ఎ/సి - ఇస్నాపూర్
జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు
శ్రీకృష్ణ ఎ/సి - అలియాబాద్
సాయిపూజ ఎ/సి - సూరారం
శ్రీప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం
లక్ష్మి 70 ఎ/సి - శంషాబాద్
రంగ భుజంగ కాంప్లెక్స్ - జీడిమెట్ల
కృష్ణ సినిమా ఎ/సి - నాగారం

మరియు మీ అభిమాన థియేటర్లలో

GLOBAL CINEMAS LLP.,

'భిన్న పరీక్ష' నుంచి కచ్చితంగా ప్రశ్నలు

భిన్న పరీక్ష

ప్రస్తుత పోటీ పరీక్షల్లో భిన్న పరీక్ష విభాగానికి సంబంధించిన ప్రశ్నలు రెండు లేదా మూడు తప్పనిసరిగా ఉంటున్నాయి. ఎస్ఐ తదితర పరీక్షల్లో ఈ విభాగం నుంచి 8 లేదా 10 ప్రశ్నలు కచ్చితంగా వస్తున్నాయి. కాబట్టి రీజనింగ్‌లో ఈ టాపిక్ చాలా ముఖ్యమైంది.

ఈ టాపిక్‌కు సంబంధించిన ప్రశ్నల్లో నాలుగు లేదా ఐదు పదాలు/ పదాల జతలు / సంఖ్యలు/ వర్ణమాల అక్షరాల సమూహాలను ఇస్తారు. ప్రశ్న & సమాధానాలుగా ఇచ్చే ఎ, బి, సి, డిల్లో ఒకటి మినహా మిగిలినవన్నీ ఒకే లక్షణంతో ఉంటాయి. ఆ విధంగా భిన్నంగా ఉండే పదం/ పదాల జత/ సంఖ్య/ వర్ణమాల అక్షరాల సమూహాన్ని సమాధానంగా గుర్తించాలి. అంటే ఇచ్చిన ఎ, బి, సి, డిల్లో భిన్నంగా ఉన్న దానిని తొలగించాలి.

ఈ విభాగంలో మూడు మోడల్స్ ఉన్నాయి. అవి..

1. పదాలతో భిన్న పరీక్ష
2. భిన్నమైన సంఖ్యను కనుక్కోవడం
3. భిన్నమైన వర్ణమాల అక్షరాల సమూహాన్ని గుర్తించడం

మోడల్ - 1
పదాలతో భిన్న పరీక్ష

ఇందులో రెండు రకాలు ఉన్నాయి. అవి..

టైప్ 1: నాలుగు పదాలు ఇచ్చి భిన్నమైన దానిని సమాధానంగా గుర్తించమని అడుగుతారు.

టైప్ 2: నాలుగు పదాల జతలను ఇచ్చి భిన్నమైన జతను సమాధానంగా గుర్తించమని అడుగుతారు.

టైప్ 1

1. ఎ) భరతనాట్యం బి) కూచిపూడి సి) భాంగ్రా డి) యక్షగానం
సమాధానం: **సి**
వివరణ: భాంగ్రా మినహా మిగిలినవన్నీ శాస్త్రీయ నృత్యాలు. భాంగ్రా జానపద నృత్యం.

2. ఎ) అక్టోబరు బి) నవంబరు సి) డిసెంబరు డి) జనవరి
సమాధానం: **బి**
వివరణ: నవంబరు మినహా మిగిలిన నెలలకు నెలకు రోజులు 31. కానీ, నవంబరు నెలలో 30 రోజులు మాత్రమే ఉంటాయి.

3. ఎ) ముఖ్యమంత్రి బి) లోక్‌సభ సభ్యుడు సి) రాజ్యసభ సభ్యుడు డి) ప్రధానమంత్రి
సమాధానం: **ఎ**
వివరణ: ముఖ్యమంత్రి మినహా మిగిలిన వ్యక్తులు కేంద్ర ప్రభుత్వానికి చెందిన వారు.

4. ఎ) కోహిమా బి) ఇంఫాల్ సి) అగర్తల డి) పట్నా
సమాధానం: **డి**
వివరణ: పట్నా మినహా మిగిలినవన్నీ వివిధ ఈశాన్య రాష్ట్రాల రాజధానులు

5. ఎ) పెల్లాగ్రా బి) బెరిబెరి సి) ఎనీమియా డి) గాయిటర్
సమాధానం: **డి**
వివరణ: గాయిటర్ మినహా మిగిలనవన్నీ విటమిన్ లోపంతో వస్తాయి. కానీ, గాయిటర్ వ్యాధి మాత్రం అయోడిన్ లోపంతో వస్తుంది.

6. ఎ) బ్యాడ్మింటన్ బి) చెస్ సి) క్యారమ్స్ డి) బిలియర్డ్స్
సమాధానం: **ఎ**
వివరణ: బ్యాడ్మింటన్ తప్ప మిగిలినవి ఇండోర్ గేమ్స్

7. ఎ) మే బి) జూన్ సి) జూలై డి) ఆగస్టు
సమాధానం: **బి**
వివరణ: జూన్ మినహా మిగిలిన అన్ని నెలలకు నెలకు 31 రోజులు ఉంటాయి.

8. ఎ) నైల్ బి) ఓల్గా సి) నయాగరా డి) అమెజాన్
సమాధానం: **సి**
వివరణ: నయాగరా మినహా మిగిలినవన్నీ నదుల పేర్లు. నయాగరా అనేది జలపాతం.

9. ఎ) గుండె బి) నేత్రం సి) చెవి డి) కాలు
సమాధానం: **ఎ**
వివరణ: గుండె తప్ప మిగిలినవి జతగా ఉంటాయి.

10. ఎ) నియాసిన్ బి) ట్రిప్సిన్ సి) థయామిన్ డి) రైబోఫ్లేవిన్
సమాధానం: **ఎ**



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

వివరణ: ట్రిప్సిన్ మినహా మిగిలినవన్నీ విటమిన్ పేర్లు. ట్రిప్సిన్ అనేది ఎంజైమ్.

11. ఎ) బంతి బి) చేమంతి సి) తామర డి) గులాబి
సమాధానం: **సి**
వివరణ: తామర మినహా మిగిలిన పువ్వులన్నీ భూమి మీద పెరుగుతాయి. తామర నీటిలో పెరుగుతుంది.

12. ఎ) పోలెండ్ బి) గ్రీస్ సి) స్పెయిన్ డి) కొరియా
సమాధానం: **డి**
వివరణ: కొరియా మినహా మిగిలిన దేశాలు యూరప్ ఖండంలోనివి. కానీ, కొరియా ఆసియా ఖండానికి సంబంధించిన దేశం.

13. ఎ) చెన్నై బి) హైదరాబాద్ సి) బెంగళూరు డి) లక్నో
సమాధానం: **డి**
వివరణ: లక్నో మినహా మిగిలినవన్నీ వివిధ దక్షిణ భారత రాష్ట్రాల రాజధానులు. లక్నో మాత్రం ఉత్తర భారతంలోని రాష్ట్రానికి సంబంధించిన రాజధాని.

14. ఎ) కివి బి) గద్ద సి) పెంగ్విన్ డి) ఆస్ట్రిచ్
సమాధానం: **బి**
వివరణ: గద్ద మినహా మిగిలిన పక్షులు ఎగరలేనివి. గద్ద ఎగిరే పక్షి.

15. ఎ) గోధుమ బి) ఆవాలు సి) వేరుశనగ డి) వరి
సమాధానం: **డి**
వివరణ: వరి మినహా మిగిలినవన్నీ రబీ పంటలు. వరి ఖరీఫ్ పంట

16. ఎ) బైకాల్ బి) ఛాల్ సి) చిలక డి) థార్
సమాధానం: **డి**
వివరణ: థార్ మినహా మిగిలినవన్నీ వివిధ సరస్సుల పేర్లు. థార్ అనేది ఎడారి.

17. ఎ) కోణార్క్ బి) మధురై సి) ఎల్లోరా డి) దిల్వారా
సమాధానం: **సి**
వివరణ: ఎల్లోరా మినహా మిగిలివన్నీ ప్రసిద్ధ దేవాలయాలు ఉన్న ప్రదేశాలు. ఎల్లోరా ప్రసిద్ధ గుహలు ఉన్న ప్రదేశం

18. ఎ) రుగ్వేదం బి) ఆయుర్వేదం సి) సామవేదం డి) యజుర్వేదం
సమాధానం: **బి**
వివరణ: ఆయుర్వేదం మినహా మిగిలినవి వేదాలు. అయుర్వేదం అనేది వైద్య శాస్త్రం.

19. ఎ) గ్రానైట్ బి) లిగ్నైట్ సి) ఆంత్రసైట్ డి) బిటూమినస్
సమాధానం: **ఎ**
వివరణ: గ్రానైట్ మినహా మిగిలినవి బొగ్గు రూపాంతరాలు. గ్రానైట్ అనేది విలువైన రాయి.

20. ఎ) సంతాల్స్ బి) ఖోండ్స్ సి) అబోర్స్ డి) డోగ్రి
సమాధానం: **డి**
వివరణ: డోగ్రి మినహా మిగిలినవన్నీ వివిధ గిరిజన జాతులు. డోగ్రి అనేది ఒక భాష.

21. ఎ) కాలువ బి) వంతెన సి) ప్రవాహం డి) సెలయేరు
సమాధానం: **బి**
వివరణ: వంతెన మినహా మిగిలినవి నీటితో ఉంటాయి.

22. ఎ) నేపాల్ బి) టోక్యో సి) కాబూల్ డి) బీజింగ్
సమాధానం: **ఎ**
వివరణ: నేపాల్ మినహా మిగిలినవి వివిధ దేశాల రాజధానులు. నేపాల్ అనేది ఒక దేశం.

23. ఎ) మహావీరుడు బి) గౌతమబుద్ధుడు సి) మహాత్మాగాంధీ డి) గురునానక్
సమాధానం: **సి**
వివరణ: మహాత్మాగాంధీ మినహా మిగిలిన వారు ప్రసిద్ధ మతాల స్థాపకులు.

24. ఎ) రాజీవ్‌గాంధీ బి) జవహర్‌లాల్ నెహ్రూ సి) చరణ్ సింగ్ డి) బాబూ రాజేంద్రప్రసాద్
సమాధానం: **డి**
వివరణ: బాబూ రాజేంద్రప్రసాద్ మినహా మిగిలినవారు ప్రధానమంత్రులు. బాబూ రాజేంద్ర ప్రసాద్ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహించారు.

25. ఎ) పాదరసం బి) ఆక్సిజన్ సి) మెగ్నీషియం డి) సోడియం
సమాధానం: **ఎ**
వివరణ: నాలుగూ మూలకాలే. కానీ, పాదరసం ద్రవరూప మూలకం.

26. ఎ) కలం బి) నల్లబల్ల సి) కాగితం డి) పలక
సమాధానం: **ఎ**
వివరణ: కలం మినహా మిగిలిన వాటిపై వివిధ వస్తువులతో రాయవచ్చు. కలం మాత్రం రాయడానికి ఉపయోగించేది.

27. ఎ) గారో బి) ఖాశీ సి) కాంగ్రా డి) జెంతియా
సమాధానం: **సి**
వివరణ: కాంగ్రా మినహా మిగిలినవి కొండలు. కాని, కాంగ్రా లోయ.

28. ఎ) జూన్ బి) సెప్టెంబరు సి) నవంబరు డి) ఆగస్టు
సమాధానం: **డి**
వివరణ: ఆగస్టు మినహా మిగిలిన నెలలకు నెలకు 30 రోజులు ఉంటాయి. ఆగస్టు నెలకు మాత్రం 31 రోజులు ఉంటాయి.

29. ఎ) మార్చి బి) జూలై సి) ఆగస్టు డి) మే
సమాధానం: **సి**
వివరణ: అన్ని నెలలకు 31 రోజులు ఉన్నాయి. మార్చి 3వ నెల, జూలై 7వ నెల, మే 5వ నెల అంటే మార్చి, మే, జూలై బేసి నెలలు. ఆగస్టు అనేది 8వ నెల అంటే సరి సంఖ్యకు సంబంధించిన నెల.

30. ఎ) నారింజ బి) పసుపు సి) ఆకుపచ్చ డి) గులాబి
సమాధానం: **డి**
వివరణ: గులాబీ మినహా మిగిలినవి ఇంద్రధనస్సు రంగుల్లో ఉంటాయి.

31. ఎ) న్యూటన్ బి) మార్కోని సి) బీతావన్ డి) ఫారడే
సమాధానం: **సి**
వివరణ: బీతావన్ మినహా మిగిలిన వ్యక్తులు శాస్త్రవేత్తలు.

32. ఎ) క్యారట్ బి) అల్లం సి) బీట్‌రూట్ డి) ఆనపకాయ
సమాధానం: **డి**
వివరణ: ఆనపకాయ మినహా మిగిలిన కూరగాయలు భూమి నుంచి వస్తాయి.

33. ఎ) గుండె బి) చెవి సి) ముక్కు డి) నేత్రాలు
సమాధానం: **ఎ**
వివరణ: గుండె మినహా మిగిలినవి జ్ఞానేంద్రియాలు.

34. ఎ) బిందుసారుడు బి) బింబిసారుడు సి) అశోకుడు డి) సంప్రాప్తి
సమాధానం: **బి**
వివరణ: బింబిసారుడు మినహా మిగిలిన వ్యక్తులు మౌర్య వంశానికి చెందిన వారు. బింబిసారుడు హర్యంక వంశానికి వ్యక్తి.

35. ఎ) దాద్రానగర్ హవేలి బి) అండమాన్ నికోబార్ దీవులు సి) పాండిచ్చేరి డి) జార్ఖండ్
సమాధానం: **డి**
వివరణ: జార్ఖండ్ మినహా మిగిలినవి కేంద్ర పాలిత ప్రాంతాలు. జార్ఖండ్ అనేది రాష్ట్రం పేరు.

36. ఎ) బుల్లి బి) కార్నర్ సి) బంకర్ డి) డ్రిబుల్
సమాధానం: **సి**
వివరణ: బంకర్ మినహా మిగిలిన పదాలు హాకీ క్రీడకు సంబంధించినవి.

37. ఎ) బీర్బల్ బి) ఫైజ్ అహ్మద్ సి) అబుల్ ఫజల్ డి) తాన్‌సేన్
సమాధానం: **బి**
వివరణ: ఫైజ్ అహ్మద్ మినహా మిగిలిన వ్యక్తులు అక్బరు ఆస్థానానికి చెందిన వారు.

38. ఎ) ఆసియా బి) అర్జెంటీనా సి) ఆఫ్రికా డి) ఆస్ట్రేలియా
సమాధానం: **బి**
వివరణ: అర్జెంటీనా మినహా మిగిలినవి ఖండాల పేర్లు

39. ఎ) మెరీనా బి) జెర్సోప్పా సి) విక్టోరియా డి) ఏంజెల్
సమాధానం: **ఎ**
వివరణ: మెరీనా మినహా మిగిలినవి జలపాతాలు. మెరీనా అనేది ఒక బీచ్.

JOBS ఉద్యోగాలు

సిడాక్

నొయిడాలోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సిడాక్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

మొత్తం ఖాళీలు: 67

ప్రాజెక్ట్ మేనేజర్ **ఖాళీలు**: 2
అర్హత: బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్)/ ఎంసిఏ ఉత్తీర్ణులై ఉండాలి. డిగ్రీతో పదకొండేళ్లు/ పీజీతో ఏడేళ్ల అనుభవం ఉండాలి
వయసు: 50 ఏళ్లు మించరాదు

ప్రాజెక్ట్ ఇంజనీర్ **ఖాళీలు:** 65
అర్హత: బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్)/ ఎంసిఏ ఉత్తీర్ణులై ఉండాలి. కనీసం మూడు నుంచి ఏడేళ్ల అనుభవం ఉండాలి
వయసు: 37 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొన్న తరవా త హార్డు కాపీని నిర్దేశిత చిరునామాకు పంపాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:సెప్టెంబరు 18
చిరునామా: Section in Charge(HR - II), Ce ntre for Development of Advanced Comp uting(CDAC), Academic Block, B - 30, Institutional Area, Sector - 62, Noida - 201307
వెబ్‌సైట్: http://cdac.in/

ఎస్ఎస్‌సి ఎస్ఆర్

స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ సదరన్ రీజియన్ (ఎస్ఎస్‌సి ఎస్ఆర్) - కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 66

టెక్నికల్ సూపరింటెండెంట్ **ఖాళీలు:** 3
అర్హత: డిప్లొమా (హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ టెక్నాలజీ) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 30 ఏళ్లు మించరాదు.

వర్క్‌షాప్ సూపరింటెండెంట్ **ఖాళీలు:** 1
అర్హత: బిఇ/ బిటెక్ (మెకానికల్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 30 ఏళ్లు మించరాదు.

సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ (వీవింగ్) **ఖాళీలు:** 1
అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ (టెక్స్‌టైల్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ ఇంజ నీరింగ్)/ డిప్లొమా(హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్ టైల్ టెక్నాలజీ/ హ్యాండ్లూమ్ & టెక్స్‌టైల్ టెక్నాలజీ) ఉత్తీర్ణతతోపాటు అనుభవం కూడా ఉండాలి
వయసు: 30 ఏళ్లు మించరాదు.

మెడికల్ అటెండెంట్ **ఖాళీలు:** 34
అర్హత: 10వ తరగతి
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

లేడీ మెడికల్ అటెండెంట్ **ఖాళీలు:** 15
అర్హత: 10వ తరగతితోపాటు ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్ ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

కన్జర్వేషన్ అసిస్టెంట్ **ఖాళీలు:** 2
అర్హత: 10వ తరగతితోపాటు డిప్లొమా(సివిల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

జూనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ ఖాళీలు: 9
అర్హత: 10వ తరగతితోపాటు ఐటిఐ సర్టిఫికెట్ (సివిల్ ఇంజనీరింగ్) ఉండాలి
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

ఎవల్యూషన్ అసిస్టెంట్ **ఖాళీలు:** 1
అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ (స్టాటిస్టిక్స్/ మేథమెటిక్స్/ ఎకనామిక్స్/ సోషియాలజీ/ సోషల్ వర్క్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:సెప్టెంబరు 24
దరఖాస్తు హార్డు కాపీ పంపేందుకు చివరి తేదీ: అక్టోబరు 4
వెబ్‌సైట్: www.sscsr.gov.in

రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?

భారత రాష్ట్రపతి

1. భారతదేశ రాజ్యాంగ అధినేత అయిన రాష్ట్రపతి గురించి రాజ్యాంగంలోని ఏ భాగంలో పొందుపరిచారు?
ఎ) మూడో భాగం 12 - 35 ఆర్టికల్
బి) నాలుగో భాగం 36 - 51 ఆర్టికల్
సి) ఐదో భాగం 52 - 62 ఆర్టికల్
డి) ఆరో భాగం 152 - 161 ఆర్టికల్

2. భారతదేశ ప్రథమ పౌరుడు అని ఎవర్ని అంటారు?
ఎ) రాష్ట్రపతి బి) అటార్నీ జనరల్ సి) గవర్నర్
డి) సుప్రీంకోర్టు ప్రధాన నాయ్యమూర్తి

3. భారతదేశానికి ఒక రాష్ట్రపతి ఉంటాడు అని తెలిపే ఆర్టికల్?
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ

4. భారత రాజ్యాంగాన్ని, చట్టాలను సంరక్షించే బాధ్యత ఎవరికి కల్పించారు?
ఎ) పార్లమెంట్ బి) సుప్రీం కోర్టు
సి) ప్రధానమంత్రి డి) రాష్ట్రపతి

5. భారతదేశ సర్వసైన్యాధ్యక్షుడు ఎవరు?
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) సైనిక దళాధిపతి డి) పైవారందరూ

6. కేంద్ర ప్రభుత్వంలో అన్ని కార్యనిర్వాహక సంబంధ, ఒప్పందాలు ఎవరి పేరు మీద జరుగుతాయి?
ఎ) ప్రధానమంత్రి బి) కేంద్ర కేబినెట్
సి) రాష్ట్రపతి డి) కేంద్ర శాసనసభ

7. భారత రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ అధినేత ఎవరు?
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) కేంద్ర మంత్రిమండలి డి) పైవారందరూ

8. రాష్ట్రపతిని ఎవరు ఎన్నుకొంటారు?
ఎ) పార్లమెంట్‌కు ఎన్నికైన ఉభయసభ సభ్యులు
బి) ఎలక్ట్రోరల్ కాలేజ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనసభ సభ్యులు మాత్రమే
డి) పైవారందరూ

9. రాష్ట్రపతి ఎన్నిక, ఎన్నిక విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) బ్రిటన్ బి) అమెరికా
సి) ఐర్లాండ్ డి) రష్యా

10. రాష్ట్రపతి ఎన్నిక విధానాలను రాజ్యాంగ పరిషత్తులో ప్రతిపాదించిన వారు?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
బి) గోపాలస్వామి అయ్యంగార్
సి) బి.ఎన్.రావు డి) కె.ఎం.మున్షీ

11. భారత రాష్ట్రపతిని ఏ దేశ రాజు లేదా రాణితో పోలుస్తారు?
ఎ) బ్రిటన్ బి) నేపాల్ సి) భూటాన్ డి) ఫ్రాన్స్

12. రాష్ట్రపతి ఎన్నిక విధానం గురించి రాజ్యాంగంలోని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ

13. రాష్ట్రపతి ఎవరి ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేస్తారు?
ఎ) ఉపరాష్ట్రపతి బి) లోక్‌సభ స్పీకర్
సి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
డి) ఎవరూ కాదు

14. రాష్ట్రపతి పదవికి పోటీ చేసే వ్యక్తి కనీస వయసు?
ఎ) 30 ఏళ్లు నిండి ఉండాలి
బి) 31 ఏళ్లు నిండి ఉండాలి
సి) 33 ఏళ్లు నిండి ఉండాలి
డి) 35 ఏళ్లు నిండి ఉండాలి

15. రాజ్యాంగంలో ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఢిల్లీ, పాండిచ్చేరి (కేంద్ర పాలిత ప్రాంతాలు) రాష్ట్రపతి ఎన్నికల్లో పాలుపంచుకొంటున్నాయి?
ఎ) 1992, 70వ రాజ్యాంగ సవరణ
బి) 1992, 73వ రాజ్యాంగ సవరణ
సి) 1992, 74వ రాజ్యాంగ సవరణ
డి) 1976, 42వ రాజ్యాంగ సవరణ

16. షెడ్యూల్డ్ కులాలను నిర్ణయించే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) జాతీయ ఎస్సీ కమిషన్
డి) కేంద్రమంత్రి మండలి


కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

17. పార్లమెంట్ సభ్యుల సభ్యత్వాన్ని రద్దు చేసే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) కేంద్ర ఎన్నికల సంఘం
బి) సభాధ్యక్షుడు
సి) రాష్ట్రపతి డి) సుప్రీం కోర్టు

18. రాష్ట్రపతి పదవీకాలం?
ఎ) నాలుగు సంవత్సరాలు
బి) ఐదు సంవత్సరాలు
సి) ఆరు సంవత్సరాలు డి) ఏదీకాదు

19. రాష్ట్రపతి ఎన్నికకు రిటర్నింగ్ అధికారిగా ఎవరు వ్యవహరిస్తారు?
ఎ) ఎన్నికల అధికారి బి) కలెక్టర్
సి) లోక్‌సభ సెక్రటరీ జనరల్ డి) లోక్‌సభ స్పీకర్

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనని సభ్యులు?
ఎ) లోక్‌సభకు నామినేట్ అయ్యే ఇద్దరు ఆంగ్లో ఇండియన్లు
బి) రాజ్యసభలోని 12 మంది నామినేటెడ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనమండలి (విధానపరిషత్తు) సభ్యులందరూ డి) పైవారందరూ

21. లోక్‌సభలో ఏ పార్టీకి, ఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ లేనప్పుడు ప్రధాని నియామకంలో రాష్ట్రపతి ఏ అధికారాలు కలిగి ఉంటాడు?
ఎ) విచక్షణాధికారాలు బి) కార్యనిర్వహణాధికారాలు
సి) న్యాయాధికారాలు డి) అత్యవసరాధికారాలు

22. రాష్ట్రపతికి తన అధికార-విధుల నిర్వహణలో సహాయ, సలహాలు అందించడానికి ప్రధాని నేతృత్వంలో ఒక మంత్రి మండలి ఉంటుంది అని తెలిపే అధికరణం?
ఎ) 72వ బి) 73వ సి) 74వ డి) 75వ

23. 1979లో ప్రధాని మొరార్జీదేశాయ్ (జనతా పార్టీ) రాజీనామా చేశారు. అప్పటి లోక్‌సభలో ఏ పార్టీకి మెజారిటీ లేదు. అయితే నాటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి తన విచక్షణాధికారంతో ఎవర్ని ప్రధానిగా నియమించారు?
ఎ) చరణ్‌సింగ్ బి) వి.పి.సింగ్
సి) చంద్రశేఖర్ డి) పి.వి.నరసింహారావు

24. రాష్ట్రపతి నివాసమైన రాష్ట్రపతి భవన్ రూపశిల్పులు?
ఎ) హెర్బర్ట్ బెకర్, ఎడ్విన్ లుటియన్స్
బి) కర్జన్, వెవేల్ సి) క్రిప్స్, లుటియన్స్
డి) పైవారందరూ

25. రాష్ట్రపతి పదవి ఖాళీ ఏర్పడితే ఎన్ని నెలల్లో ఎన్నికలు నిర్వహించాలి?
ఎ) నెలలోపు బి) 15 రోజుల్లోపు
సి) ఆరు నెలల్లోపు డి) ఆరు నెలల తరవాత

26. రాష్ట్రపతి ఎన్నికల ఫిర్యాదులు విచారించే అధికారాన్ని పార్లమెంట్ నుంచి సుప్రీం కోర్టుకు ఏ రాజ్యాంగ సవరణ ద్వారా కల్పించారు?
ఎ) 1975, 39వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?
ఎ) మహాభియోగ తీర్మానం బి) అభిశంసన తీర్మానం
సి) విశ్వాస తీర్మానం డి) అవిశ్వాస తీర్మానం

28. మహాభియోగ తీర్మానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) ఐర్లాండ్ బి) బ్రిటన్
సి) ఆస్ట్రేలియా డి) అమెరికా

29. రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను తెలిపే అధికరణం?
ఎ) 58వ బి) 59వ సి) 60వ డి) 61వ

30. ఉపరాష్ట్రపతులుగా పనిచేసి రాష్ట్రపతులుగా ఎన్నికైన వారిని వరుస క్రమంలో గుర్తించండి?
1. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 2. జాకీర్ హుస్సేన్ 3. వి.వి.గిరి 4. ఆర్.వెంకట్రామన్ 5. శంకర్ దయాళ్‌శర్మ 6. కె.ఆర్.నారాయణన్
ఎ) 1, 2, 3, 4, 5, 6 బి) 1, 2, 3, 5, 4, 6
సి) 1, 2, 3, 4, 6, 5 డి) 1, 2, 5, 6, 3, 4

31. ఏ అధికరణం ప్రకారం రాష్ట్రపతి లోక్‌సభకు ఇద్దరు ఆంగ్లో ఇండియన్స్‌ను నామినేట్ చేస్తాడు?
ఎ) 155వ బి) 124వ సి) 331వ డి) 333వ

32. 80(3) అధికరణం ప్రకారం రాజ్యసభకు ఎంత మంది విశిష్ఠ సభ్యులను రాష్ట్రపతి నామినేట్ చేస్తాడు?
ఎ) ఇద్దరు బి) 12 మంది సి) ఒకరు డి) 15 మంది

33. ఉపరాష్ట్రపతిగా పని చేసి రాష్ట్రపతి ఎన్నికల్లో ఓడిపోయిన తొలి వ్యక్తి?
ఎ) నీలం సంజీవరెడ్డి బి) వి.వి.గిరి
సి) భైరాన్‌సింగ్ షెకావత్ డి) ఎవరూకాదు

34. భారతదేశంలో యుద్ధం, దురాక్రమణలు సంభవించినప్పుడు రాష్ట్రపతి జాతీయ అత్యవసర పరిస్థితిని ఏ అధికరణం ద్వారా అమలు చేస్తాడు?
ఎ) 352వ బి) 356వ సి) 366వ డి) 360వ

35. తొలిసారిగా ఏ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించారు?
ఎ) కర్ణాటక బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) పంజాబ్

36. భారత పార్లమెంట్‌లో రాష్ట్రపతి అంతర్భాగం అని తెలిపే అధికరణం?
ఎ) 59వ బి) 69వ సి) 79వ డి) 89వ

37. భారతదేశంలో అతి ఎక్కువకాలం పనిచేసిన రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) బీహార్
సి) పశ్చిమ బెంగాల్ డి) ఆంధ్రప్రదేశ్

38. భారతదేశంలో మొదటి ముస్లిం రాష్ట్రపతి?
ఎ) జాకీర్ హుస్సేన్ బి) ఫక్రుద్దీన్ అలీ అహ్మద్
సి) ఎ.పి.జె.అబ్దుల్ కలాం డి) హమీద్ అన్సారీ

39. ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్రపతి ఎవరు?
ఎ) ఎ.పి.జె.అబ్దుల్ కలాం బి) జాకీర్ హుస్సేన్
సి) నీలం సంజీవరెడ్డి డి) వి.వి.గిరి

40. భారతదేశ తొలి దళిత ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి ఎవరు?
ఎ) ఆర్.వెంకట్రామన్ బి) శంకర్ దయాళ్‌శర్మ
సి) రామ్‌నాథ్ కోవింద్ డి) కె.ఆర్.నారాయణన్

41. సుప్రీం కోర్టుకు స్వయంగా హాజరై తన వాదనలు వినిపించిన రాష్ట్రపతి ఎవరు?
ఎ) బాబూ రాజేంద్రప్రసాద్ బి) సర్వేపల్లి రాధాకృష్ణన్
సి) వి.వి.గిరి డి) నీలం సంజీవరెడ్డి

42. ప్రస్తుతం 14వ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన వారు?
ఎ) బీహార్ బి) ఉత్తరప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) మధ్యప్రదేశ్

43. రాష్ట్రపతిగా ఎన్నిక కాకముందు రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహించారు?
ఎ) కర్ణాటక బి) ఉత్తరప్రదేశ్
సి) బీహార్ డి) మధ్యప్రదేశ్

44. ప్రస్తుత రాష్ట్రపతి బీహార్ 36వ గవర్నర్‌గా పని చేసిన కాలం?
ఎ) 2012-17 బి) 2015-17 సి) 2016-17 డి) 2014-17

45. రామ్‌నాథ్ కోవింద్ మొదటిసారిగా 1994లో ఏ రాష్ట్రం నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు?
ఎ) బీహార్ బి) గుజరాత్
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

46. ప్రస్తుత రాష్ట్రపతితో ప్రమాణ స్వీకారం చేయించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి?
ఎ) జస్టిస్ జగదీష్‌సింగ్ ఖేహర్
బి) జస్టిస్ కె.జి.బాలకృష్ణన్ సి) జస్టిస్ దీపక్ మిశ్రా
డి) జస్టిస్ దీపక్ గుప్తా

47. జాకీర్ హుస్సేన్ మరణాంతరం తాత్కాలిక రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తొలి ఉపరాష్ట్రపతి?
ఎ) సర్వేపల్లి రాధాకృష్ణన్ బి) వి.వి.గిరి
సి) బి.డి.జెట్టి డి) మహ్మద్ హిదయతుల్లా

48. రాష్ట్రపతి జీతాన్ని ఎక్కడ నుంచి చెల్లిస్తారు?
ఎ) ఆర్‌బిఐ నుంచి
బి) భారత ఆగంతుక నిధి నుంచి
సి) భారత సంఘటిత నిధి నుంచి డి) ఏదీకాదు

49. ఏ రాష్ట్రం నుంచి ఎక్కువ మంది రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు?
ఎ) తమిళనాడు బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర

50. భారత మొదటి మహిళా రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
ఎ) తమిళనాడు బి) ఉత్తరప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) కర్ణాటక

సమాధానాలు

		15) ఎ	24) ఎ	33) సి	42) బి
		16) బి	25) సి	34) ఎ	43) సి
1) సి	8) బి	17) సి	26) బి	35) డి	44) బి
2) ఎ	9) సి	18) బి	27) ఎ	36) సి	45) డి
3) ఎ	10) బి	19) సి	28) డి	37) బి	46) ఎ
4) డి	11) ఎ	20) డి	29) డి	38) ఎ	47) బి
5) ఎ	12) సి	21) ఎ	30) ఎ	39) సి	48) సి
6) సి	13) సి	22) సి	31) సి	40) డి	49) ఎ
7) బి	14) డి	23) ఎ	32) బి	41) సి	50) సి


అడ్మిషన్స్

జామ్ 2018

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పీజీ కోర్సుల ప్రవేశానికి ఉద్దేశించిన **జాయింట్ అడ్మిషన్ టెస్ట్ ఫర్ ఎమ్మెస్సీ(జామ్) 2018**కి ప్రకటన వెలువడింది.
పీజీ కోర్సులు: ఎమ్మెస్సీ/ జాయింట్ ఎమ్మెస్సీ పిహెచ్‌డి/ ఎమ్మెస్సీ - పిహెచ్‌డి డ్యూయెల్ డిగ్రీ
టెస్ట్ పేపర్స్ - కోడ్స్: బయో టెక్నాలజీ(బిటి)/ కెమిస్ట్రీ(సివై)/ జియాలజీ(జిజి)/ మేథమెటికల్ స్టాటిస్టిక్స్(ఎంఎస్)/ బయోలాజికల్ సైన్స్(బిఎల్)/ మేథమెటిక్స్(ఎంఏ)/ ఫిజిక్స్(పిహెచ్)
అర్హత: గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి
జామ్ 2018 జరిగే తేదీ: 2018 ఫిబ్రవరి 11
ఫలితాల విడుదల: 2018 మార్చి 20
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: సెప్టెంబరు 5
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: అక్టోబరు 10
వెబ్‌సైట్: www.jam.iitb.ac.in

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్‌ఆర్‌సిడిఇ)- **పీజీ డిప్లొమా (బయో ఇన్ఫర్మాటిక్స్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: ఏడాది
అర్హత: 50 శాతం మార్కులతో బిఎస్సీ/ బిఫార్మసీ/ బిఎస్సీ - అగ్రి/ ఎంబిబిఎస్/ బివిఎస్సీ/బిడిఎస్/ బిహెచ్‌ఎంఎస్/ బిఎఎంఎస్/ బియుఎంఎస్/ బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంటెక్/ ఎంసిఏ/ పిహెచ్‌డి పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 16
వెబ్‌సైట్: www.oucde.ac.in
www.osmania.ac.in, www.oucde.net



క్రీడలతో మానసికోల్లాసం

● జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి



ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్



విద్యార్థికి కేక్ తినిపిస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్

కలెక్టరేట్: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. కలెక్టరేట్ సమావేశమందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పద్మభూషణ్ గ్రహీత ధ్యాన్ చంద్ గొప్ప క్రీడాకారుడని, తన ఆటతీరుతో దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చాడని, అతని పుట్టిన రోజును జాతి యావత్తు క్రీడా దినోత్సవ వేడుకలను జరుపుకుంటుందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై దృష్టి సారించాలని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, శారీరకంగా, మానసిక ఎదుగుదలకు తోడ్పడతాయన్నారు. ప్రతి రోజు కొంత సమయం క్రీడలు ఆడటం వల్ల విద్యార్థులకు ఏకాగ్రత పెరిగి చదువుకు దోహదపడుతుందన్నారు. క్రీడలతో పిల్లలకు పర్సనాలిటీ దెవలప్‌మెంట్, టీం స్పిరిట్ లాంటి లక్షణాలు పెరుగుతాయని, క్రీడలలో అనేక మంది క్రీడాకారులు రాణించి దేశానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. క్రికెట్‌లో సచిన్, టెన్నిస్‌లో సానియామీర్జా, బ్యాడ్మింటన్‌లో పివి సింధు, సైనానెహ్వాల్ లాంటి అనేక మంది ఉన్నారని, వీరిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు వారికి నచ్చిన క్రీడలో రాణించి మన జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడాధికారి రాజవీరు, కలెక్టరేట్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న

జానపద జాతర

పెద్దపల్లి కల్చరల్: జిల్లా కేంద్రం జానపద కళాజాతరతో ఆకట్టుకొంది. వివిధ వేషధారణలు, డప్పు చప్పుళ్లు, ఒగ్గు డోలు రూపాలు, బతుకమ్మ, కోలాట ప్రదర్శనలు, ఒగ్గుకథలతో మంగళవారం మారుమోగింది. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, తెలుగు సాంస్కృతిక సారథి సారథ్యంలో సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ జాతర 2017 ప్రదర్శన ఆద్యంతం ఆకట్టుకుంది. జిల్లా నలు మూలల నుంచి వందకుపైగా బృందాలు రెండు వేల మంది కళాకారులు ఉదయం 11 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రదర్శనలు జరిగాయి. వివిధ మండలాల నుంచి వాహనాల ద్వారా తరలి వచ్చిన కళాకారులకు సరైన సౌకర్యాలు అందించకపోవడంతో నిరాశకు గురయ్యారు. నగరపంచాయతీ చైర్మన్ ఎల్ రాజయ్య, కాల్వశ్రీరాంపూర్ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్ కళాజాతరకు హాజరై జ్యోతిప్రజ్వలన చేసి ప్రదర్శనలు తిలకించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎల్ రాజయ్య మాట్లాడుతూ తెలంగాణ మొత్తం కళలమయమని కొనియాడారు. తెలంగాణ ప్రజల కష్టసుఖాలను కన్నీళ్లను జీవ న వైవిధ్యాన్ని శ్రమ సౌందర్యాన్ని జానపద కళారూపాలు వ్యక్తికరించినంతగా ప్రపంచంలో ఏ కళ కూడా దీనికి సాటిరాదని ప్రశంసించారు. ఈ సందర్భంగా వేలాది మంది కళాకారులు, కళాభిమానులు తరలిరావడం ఆనందించదగ్గ విషయమన్నారు. పె ద్దపల్లి జిల్లా జానపద కళలకు పుట్టినిల్లుగా అభి వర్ణించారు. సారయ్యగౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో కళాకారులకు, కళా ప్రదర్శనలకు జీవం పోసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఏ కళాకారుడు మరిచిపోలేడని అన్నారు. తెలంగాణ ఏర్పాటు అనంతరం కళాకారుల పాత్రకు ముగ్ధుడై వారికి సముచిత స్థానం కల్పించాడన్నారు. కార్యక్రమంలో డీపీఆర్‌వో శ్రీధర్, తెలంగాణ సాంస్కృతిక జిల్లా కళాకారిణి ఈదునూరి పద్మ, గర్జన, రవికుమార్, ఇల్లెందుల మల్లేష్, మల్లయ్య, అంజి, గోదావరిఖని, కాల్వశ్రీరాంపూర్, ధర్మారం, సుల్తానాబాద్, పెద్దపల్లి, మంథని ప్రాంతాలకు చెందిన జానపద కళాకారులు పాల్గొన్నారు.



బతుకమ్మలతో ప్రదర్శన



కోయ దొర వేషంలో



బోనాలతో కళాకారుల ప్రదర్శన



ఒగ్గుడోలు కళాకారుల ప్రదర్శన



కార్యక్రమంలో మాట్లాడుతున్న చైర్మన్ రాజయ్య



బతుకమ్మ నృత్యం